అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

శుక్రవారం 08-3-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 17 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50

దురుద్దేశపూరితం

- పారదర్శకతకు విఘాతం
- ఎస్‌బీఐపై సుప్రీంలో కోర్టు ధిక్కరణ పిటిషన్
- దాఖలు చేసిన ఏడీఆర్, కామన్‌కాజ్

11లో..



కేంద్రం సహకరించకపోతే
కొట్లాడుతం..

ప్రజల కోసమే ఒక మెట్టు దిగా..


అల్వాల్ బహిరంగసభలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

- ప్రజావసరాలను మరిచిన గత ప్రభుత్వం
- నగరాభివృద్ధికి కేటీఆర్ ఆమరణ దీక్ష చేస్తే తాము సహకరిస్తాం : సీఎం రేవంత్‌రెడ్డి
- బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో గంజాయి, డ్రగ్స్ పెరిగాయని వ్యాఖ్య
- జాతీయ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన
- పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

"హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తాం.. నగరానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది కాంగ్రెస్సే.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతాం.. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగా తప్పితే.. రాజకీయాల కోసం కాదు.. ప్రజావసరాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం మరిచింది.. రానున్న రోజుల్లో కంటోన్మెంట్‌ను అభివృద్ధి చేస్తాం.." అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో గురువారం పర్యటించిన సీఎం, జవహర్‌నగర్ ఆర్మీ డెంటల్ కాలేజీ స్నాతకోత్సవంలో పాల్గొన్న అనంతరం సికింద్రాబాద్ అల్వాల్ టిమ్స్ సమీపంలోని జాతీయ రహదారి (ఎస్‌హెచ్01) ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజల అవసరాన్ని మరిచిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. రాజీవ్ రహదారి (ఎస్‌హెచ్01) ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును పక్కన పెట్టిందన్నారు. తాము అధికారంలోకి రాగానే ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి, ఈ ప్రాజెక్టు అవసరాన్ని వివరించి సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఈ కారిడార్ పూర్తయితే మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు ప్రయాణం సులభతరం అవుతుందన్నారు. అలాగే మేడ్చల్ ప్రాంతంతోపాటు ఉత్తర తెలంగాణ ...11లో

తాడిచెర్ల సింగరేణికే...
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

10లో..


కేంద్రమంత్రితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైకోర్టులో సర్కారుకు షాక్

- ఎమ్మెల్సీల నియామకం గెజిట్ కొట్టివేత
- క్యాబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ తిరస్కరించిందంటూ వ్యాఖ్య
- ఎమ్మెల్సీల నియామకంపై సర్కార్ పున:సమిక్షించాలంటూ సూచన
- దాసోజు, కుర్రా కేసులో హైకోర్టు ఉత్తర్వులు

నవతెలంగాణ - హైదరాబాద్

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్ నియామకం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ ఇద్దరినీ ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్‌ను కొట్టేసింది. దాసోజు శ్రవణ్, కూర సత్యనారాయణల ఎన్నికను గవర్నర్ పున:పరిశీలించాలని ఆదేశించింది. అప్పటి మంత్రి మండలి నిర్ణయానికి గవర్నర్ కట్టుబడి ఉండాల్సిందేనని సూచించింది. మళ్లీ కొత్తగా ఎమ్మెల్సీల నియామకాలు చేపట్టాలని ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళితే... గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ పార్టీ నేతలు దాసోజు శ్రవణ్ కుమార్, కుర్రా సత్యనారాయణను ఎమ్మెల్సీగా నామినెట్ చేస్తూ మంత్రి మండలి తీర్మానం చేసింది. ఆ నిర్ణయాన్ని గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ గత ఏడాది సెప్టెంబర్ 19న తిరస్కరించారు. గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వారిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా తమ పరిధి దాటి వ్యవహరించారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీలను నియమించే హక్కు మంత్రి మండలికి ఉందనీ, దాని ప్రకారమే వారిని సిఫారసు చేశారని పిటిషనర్లు వాదించారు. ఈ కేసు హైకోర్టులో కొనసాగుతుండగానే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ స్థానంలో కాంగ్రెస్ అధికారాన్ని ...10లో



లడక్‌లో భారీ నిరసన ప్రదర్శన

మోడీకి సెగ

ప్రధాని కాశ్మీర్ తొలి పర్యటనలో గళమెత్తిన జనం

- లధక్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనంటూ భారీ నిరసన
- నిరాహార దీక్ష ప్రారంభించిన మెగసెసే అవార్డు గ్రహీత వాంగ్‌చుక్

లధక్ : జమ్మూకాశ్మీర్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీకి నిరసన సెగ తగిలింది. 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోడీ గురువారం జమ్మూకాశ్మీర్‌లో పర్యటించారు. అయితే లధక్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. లధక్ ప్రాంతంలోని లెహ్‌లో దుకాణాలు, వ్యాపార సంస్థలన్నింటినీ మూసివేశారు. ప్రజా జీవనం పూర్తిగా స్తంభించింది. మరోవైపు ఈ నెల 4న కేంద్ర హోం మంత్రిత్వ శాఖతో జరిపిన చర్చలు విఫలమవడంతో 21 రోజుల పాటు నిరాహార దీక్ష చేస్తానని పర్యావరణ కార్యకర్త, మెగసెసే అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చుక్ ప్రకటించారు.

నేను సోనమ్ వాంగ్‌చుక్‌ని. హిమాలయాల నుండి ప్రపంచ ప్రజలకు ఓ సందేశాన్ని అందజేస్తున్నాను. ఈ రోజు నుండి ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటున్నాను. ఇది దశల వారీగా జరుగుతుంది. ఒక్కో దశలో 21 రోజుల పాటు నిరాహార దీక్ష చేస్తాను. అవసరమైతే పొడిగిస్తాను. మహాత్మా గాంధీ కూడా స్వాతంత్రోద్యమంలో 21 రోజుల పాటు నిరాహార దీక్ష చేశారు. ఆయన చేసిన సుదీర్ఘ దీక్ష అదే. ఆయన నడిచిన ...2లో

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్ : మోడీ



'వికసిత్ భారత్ వికసిత్ జమ్మూకాశ్మీర్' కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీనగర్‌లో పర్యటించారు. రూ.6,400 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, వాటిని జాతికి అంకితం చేశారు. ఆర్టికల్ 370 రద్దుపై కాంగ్రెస్, దాని భాగస్వామ్య పక్షాలు జమ్మూకాశ్మీర్ ...2లో

కాలం కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు

సీఎం పక్కనే మానవ బాంబులు



- మేడిగడ్డ బ్యారేజీకి సత్వరమే మరమ్మతులు చేయాలి
- లోవోల్టేజీతో కాలుతున్న మోటార్లు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

నవతెలంగాణ - కరీంనగర్

తెలంగాణలో కరువు ప్రస్తుతం కాలంతో వచ్చింది కాదు.. అధికార కాంగ్రెస్ పార్టీ తెచ్చిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఈనెల 12న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ మైదానంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ సన్నాహక సమావేశం నగరంలోని ప్రతిమ మల్టీప్లెక్స్‌లో గురువారం నిర్వహించారు. అనంతరం ఆయన కరీంనగర్ రూరల్ మండలంలోని ఇరుకుల్లా గ్రామంలో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రైతాంగ అభివృద్ధి కోసం పదేండ్లపాటు అవిశ్రాంతంగా పనిచేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కృషిని నీరుగార్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఏడేండ్ల కాలంలో ఏనాడూ తెలంగాణలో కరువు రాలేదని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో బీఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చిన మైలేజీని ...2లో

మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడి
అక్రమ నిర్మాణాలు కూల్చివేత

కోర్టు పరిధిలో ఉండగా కూల్చివేతలా..? : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

- ఇది ముమ్మాటికీ కక్ష సాధింపే..:బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-దుండిగల్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మాజీ మంత్రి మల్లారెడ్డి ప్రభుత్వ స్థలంలో వేసిన రోడ్డును తొలగించిన అధికారులు.. తాజాగా ఆయన అల్లుని కాలేజీకి సంబంధించిన అక్రమ నిర్మాణాలనూ కూల్చేశారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, మర్రి లక్ష్మణ్‌రెడ్డికి సంబంధించిన ఎంఎల్ఆర్ఐటీ ఇంజినీరింగ్, ఏరోనాటికల్ కళాశాలల్లో అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. కొద్ది రోజుల కిందటే కలెక్టర్ కలెక్టర్ నేతృత్వంలో అధికారులతో కలిసి పర్యటించి 405, 482, 484, 488, 592 సర్వే నెంబర్‌లలో పూర్తిగా 8 ఎకరాలలో కబ్జా చేసి కాలేజీ నిర్మాణాలు జరిగినట్టు గుర్తించారు. దాంతో గురువారం ఉదయం జేసీబీతో అధికారులు కూల్చివేతలు చేపట్టారు. అయితే అధికారులు కూల్చి వేస్తుండగా విద్యార్థులు అడ్డుగా రాగా.. పోలీసులు వారిని అక్కడి నుంచి ...2లో



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు శాతం డీఏ పెంపు

- పెట్టుబడిదారుల ప్రోత్సాహకాల పథకానికి ఆమోదం
- లోక్‌సభ ఎన్నికల ముందు మోడీ సర్కార్ తాయిలాలు



ఉజ్వల పథకం కింద గ్యాస్ సిలిండర్ రాయితీ గడువు పొడిగింపు : కేంద్ర క్యాబినెట్ నిర్ణయం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం (డీఏ) 4 శాతం పెరిగింది. దీంతో ఇప్పటివరకు ఉన్న 46 శాతం డీఏ 50శాతానికి ...11లో

ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా విడుదల

- సజీవంగా బయటకు రావడం ఆశ్చర్యమే : సాయిబాబా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మావోయిస్టులతో సంబంధమున్న కేసులో నిర్దోషిగా ఢిల్లీ యూనివర్శిటీ మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా గురువారం నాగ్‌పూర్ జైలు నుంచి విడుదలయ్యారు. ముంబాయి హైకోర్టు తీర్పు ఇచ్చిన రెండు రోజుల అనంతరం విడుదలైన ఆయన విలేకరులతో మాట్లాడారు. "నా ఆరోగ్యం ఎంతో క్షీణించింది. ప్రస్తుతం మీతో మాట్లాడలేను. నాకు చికిత్స అవసరం. ఆరోగ్యం కుదుటపడిన అనంతరం మీతో మాట్లాడతా" అని అన్నారు. తన ...11లో

పీఎస్‌యూల్లో ఆగని డిజిన్వెస్ట్‌మెంట్

ఎన్నికల వేళ ఎన్ఎల్‌సీలో వాటాల విక్రయం

- రూ.2,100 కోట్ల సమీకరణ

ముంబయి : సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతోన్న సమయంలోనూ మోడీ సర్కార్ పీఎస్‌యూల్లో వాటాల విక్రయాన్ని దర్జాగా ...11లో

కాలం కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు

(మొదటిపేజీ తరువాయి)

చెరిపేసేందుకే మేడిగడ్డ బ్యారేజీని మరమ్మతు చేయడం లేదని ఆరోపించారు. తమ పార్టీ మీద ఉన్న కోపాన్ని రైతులపై రుద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదన్నారు. వెంటనే ప్రభుత్వం మేడిగడ్డ బ్యారేజీలో కాపర్ డ్యాం నిర్మించి.. ఒక పంపుతోని అయినా, నీళ్లు తోడి పొలాలకు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఎండిపోయిన పంటలకు పరిహారం చెల్లించాలని, ఈ సీజన్లో కొనుగోలు చేసే వడ్లకు 500 చొప్పున బోనస్ ఇచ్చేందుకు వెంటనే జీవో విడుదల చేయాలన్నారు. చాలామంది రైతులకు నేటి వరకు రైతుబంధు రాలేదని, పంట సాగు కోసం రైతులు తిరిగి వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని వాపోయారు. లోవోల్టేజి కరెంట్ ఇవ్వడం వల్ల మోటార్లు కాలిపోతుండటంతో చిన్న సన్నకారు రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ఎస్సారెస్పీ నుంచి నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్నా.. కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని విమర్శించారు. 24 గంటల ఉచిత విద్యుత్ ఎక్కడా రావడం లేదని, రైతు సమస్యలు పట్టించుకోకుంటే ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. అలాగే మహబూబ్‌నగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. 'గొంతుకోస్తా.. మానవబాంబై పేలుతా అంటున్నారు.. ఆయన పక్కనే మానవబాంబులు ఉన్నాయి.. అవే ఆయన్ని కూల్చుతాయి' అని అన్నారు. రేవంత్‌ను ఖమ్మం, నల్లగొండ బాంబులే ఏమైనా చేయొచ్చని, బీఆర్ఎస్ నుంచి ఆయనకు ఎలాంటి ప్రమాదం ఉండదని చెప్పారు. ఐదేండ్ల పాలన చూసాకే.. ఎవరు గొప్పవాళ్లో ప్రజలకు తెలుస్తుందన్నారు. కరీంనగర్ అభివృద్ధిపై మాజీ ఎంపీ వినోద్‌కుమార్, ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ ఎవరు ఏం చేశారో చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణరావు, మెండి చంద్రశేఖర్, నాయకులు చల్లా హరిశంకర్, ఏనుగు రవీందర్‌రెడ్డి, సంపత్‌రావు పాల్గొన్నారు.

మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడి అక్రమ నిర్మాణాల కూల్చివేత



(మొదటిపేజీ తరువాయి)

పంపించారు. ఒకానొక సమయంలో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేలు కె.పి వివేకానంద, మాధవరం కృష్ణారావు, శంబీపూర్ రాజు, బండారి లక్ష్మారెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం పాలనను విస్మరించి ప్రతిపక్షాల ఆస్తులను కూల్చివేయడం పనిగా పెట్టుకోవడం అమానుషమన్నారు. ఇది ముమ్మాటికీ కక్ష సాధింపేనని.. కూల్చివేతలను ఖండిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ ప్రజలు గమనించాలని, హామీలను నెరవేర్చలేక ప్రజల దృష్టి మరల్చడానికే ఈ కూల్చివేతలు జరుపుతున్నారన్నారు.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము 25 సంవత్సరాలుగా కళాశాలలను నడుపుతున్నామని, మొత్తం 55 ఎకరాల స్థలంలో 40 ఎకరాలు పట్టా భూమి ఉందని తెలిపారు. 15 ఎకరాల భూమికి సంబంధించి ఆనాటి గ్రామపంచాయతీ హయాం నుంచి ఉందన్నారు. ఆ స్థలానికి ప్రతి సంవత్సరం లక్షల్లో పన్ను కడుతున్నామని, ఆ స్థలంపై ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసి ఉన్నాయని తెలిపారు. కోర్టు పరిధిలో ఉన్న ఈ వివాదానికి సంబంధించి జడ్జి సైతం సోమవారం వరకు వేచి ఉండాలని అధికారులను ఆదేశించినప్పటికీ, కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కూల్చివేతలు చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్‌ను కలిసే లోపల మరింత సిబ్బంది, బలగాన్ని పెంచి భవనం కూల్చివేతలు చేపట్టారన్నారు. కూల్చివేతల్లో మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణ, డీఈ శ్రీనివాస్, అధికారి సాయిబాబా, దుండిగల్ సీఐ శంకరయ్య ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడీకి సెగ

(మొదటిపేజీ తరువాయి)

శాంతియుత మార్గంలో నేనూ నడవాలని అనుకుంటున్నాను. నాకు నేనే బాధ పడతాను. ఎవరినీ బాధ పెట్టను' అని బుధవారం లేహ్‌లో జరిగిన భారీ ర్యాలీని ఉద్దేశించి ప్రసంగిస్తూ వాంగ్‌చుక్ చెప్పారు. ఈ దీక్షలో మరి కొంతమంది భాగస్వాములవుతారని కాంగ్రెస్ నేత నామ్‌గియాల్ తెలిపారు. లడక్‌లో రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలును అమలు చేసి, రాష్ట్ర హోదా కల్పించాలన్న తమ డిమాండ్‌ను కేంద్రం తిరస్కరించిందని ఆయన చెప్పారు. లడక్‌లో ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన ప్రారంభించాలని వారు నిర్ణయించారని అన్నారు.

తమ డిమాండ్‌ను రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని దృష్టికి తెచ్చేందుకు ప్రజలు భారీ ప్రదర్శన చేపట్టారు. మరోవైపు లెహ్ అపెక్స్ బాడీ (ల్యాబ్), కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ (కేడీఏ)తో చర్చలు కొనసాగుతున్నాయని కేంద్రం తెలిపింది. అయితే చర్చల్లో ప్రతిష్టంభన కొనసాగుతోందని ల్యాబ్ కో-చైర్మెన్ లక్రుక్ చెప్పారు.

ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీకి మంచి రోజులు

- కర్మాగారం పునరుద్ధణకు అడుగులు వేసిన రాష్ట్ర సర్కారు
- ఇప్పటికే అధ్యయన కమిటీ నివేదిక అందజేత
- ఫ్యాక్టరీ యాజమాన్యంతో ముఖ్యమంత్రి సమీక్ష



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీకు మంచి రోజులు రానున్నాయా? పరిశ్రమను పునరుద్ధరించేందుకు కాంగ్రెస్ ముందడుగు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన రోజుల వ్యవధిలోనే ఫ్యాక్టరీ పునరుద్ధరణకు అధ్యయన కమిటీ వేసిన రాష్ట్ర సర్కారు ఆ నివేదికను పరిశీలిస్తోంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్యాక్టరీ యాజమాన్యంతో సమీక్షించారు. ఈ క్రమంలో బుధవారం ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు సహా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం ఫ్యాక్టరీని సందర్శించింది. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఫ్యాక్టరీని మళ్లీ ప్రారంభించి విలువ ఆధారిత పరిశ్రమగా తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడం పట్ల జగిత్యాల జిల్లా చెరుకు రైతుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

జగిత్యాల జిల్లా చెరుకు రైతులకు రాష్ట్ర సర్కారు నెల కిందటే తీపికబురు అందించింది. ముత్యంపేటలో మూతపడిన చక్కెర పరిశ్రమను తెరిపించాలని ఏడేండ్లుగా పోరాటం చేస్తున్న రైతులకు భరోసా కల్పించింది. 2014కు ముందు బీఆర్ఎస్ సర్కార్ హామీ ఇచ్చినా. పదేండ్ల పాలనలో పున:ప్రారంభించకపోవడంతో కర్మాగారం తుక్కుగా మారిపోయింది. ఫలితంగా వేలాది మంది రైతులు తమ పంటను కామారెడ్డి జిల్లాకు తరలించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

బోధన్ పరిశ్రమకు అనుబంధంగా ముత్యంపేట ఫ్యాక్టరీ

నిజామాబాద్ జిల్లా బోధన్‌లోని నిజాం చక్కెర పరిశ్రమకు అనుబంధంగా 1982లో ముత్యంపేటలో చక్కెర పరిశ్రమ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత.. ముత్యంపేట చక్కెర పరిశ్రమ మూతబడింది. ఫలితంగా స్థానిక చెరుకు రైతులకు పంట అమ్మేందుకు అనేక ఇబ్బందులు తలెత్తగా.. స్థానికంగా 40 వేల మందికిపైగా ఉపాధి కోల్పోయారు. అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లో ముత్యంపేట చక్కెర పరిశ్రమను తెరిపిస్తామన్న అప్పటి సీఎం కేసీఆర్.. 8ఏండ్లయినా దాని ఊసే ఎత్తలేదు. అయితే, రాష్ట్రం ఏర్పడిన తొలి నాళ్లలో మాజీ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌శర్మ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేసింది. 2015 జులైలోపు విధివిధానాలు ఖరారు చేస్తూ నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

ఆ కమిటీ సకాలంలో నివేదిక ఇవ్వడంలో విఫలమైంది. ముత్యంపేట ఫ్యాక్టరీ కింద జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల రైతులు ప్రధాన పంటగా చెరుకు సాగు చేస్తున్నారు. వీరంతా ఏడేండ్లుగా ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం పోరాటం చేస్తూనే ఉన్నా.. గత సర్కారు పట్టించుకోలేదన్న విమర్శలున్నాయి. దీంతో ఆ రైతులంతా తమ పంటను కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌కు తరలిస్తున్నారు. ఇక్కడి పరిశ్రమ మూతపడటంతో అదనంగా రవాణా ఖర్చులు పెరిగి పెట్టుబడి భారం మోస్తూ వసున్నారని రైతులు వాపోయారు.

చక్కెర ఫ్యాక్టరీ కోసం 9 నెలలుగా రైతు నిరసన

» దీక్షవిరమింపజేయించిన మంత్రి

ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని తెరిపించాలని వేడుకుంటూ ఓ రైతు వినూత్నంగా తొమ్మిది నెలలుగా నిరసన చేపట్టారు. మెట్‌పల్లి మండలం వేంపేట గ్రామానికి చెందిన రైతు మామిడి నారాయణరెడ్డి చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. కర్మాగారాన్ని తెరిపించాలని ఎంతోమంది మంత్రులను, అధికారులను కలిసినా ఫలితం లేకపోవడంతో నారాయణరెడ్డి కొండగట్టు ఆంజనేయస్వామి వద్దకు వెళ్లి మొక్కుకున్నట్టు తెలిపారు. కర్మాగారం తెరిచే వరకు చెప్పులు వేసుకోకుండా, గడ్డం తీయకుండా దీక్ష చేపట్టారు. తొమ్మిది నెలల నుంచి కాళ్లకు చెప్పులు లేకుండానే వెళ్తున్నాడు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు ఫ్యాక్టరీని సందర్శించిన సందర్భంగా నారాయణరెడ్డికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేయించారు.

ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వర్తించాలి

- ఓటు వినియోగానికి ప్రశాంతమైన వాతావరణం సృష్టించాలి
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేయాలని వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా కోరారు. గురువారం వరంగల్ కమిషనరేట్ పరిధిలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై నిర్వహించిన శిక్షణా తరగతుల్లో సీపీ మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఎన్నికల నోటిఫికేషన్ నుంచి ఎన్నికలకు ముందు, ఎన్నికల రోజు, ఎన్నికల తర్వాత పోలీసు అధికారులు నిర్వహించాల్సిన విధులు, పాటించాల్సిన నియమ, నిబంధనలను వివరించారు. శాసనసభ ఎన్నికల నిర్వహణ తరహాలో పార్లమెంట్ ఎన్నికలను సైతం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఎవరైనా ఎన్నికల నిబంధనలకు, ఉల్లంఘనలకు పాల్పడితే సాక్ష్యాలు సేకరించాలని తెలిపారు. ఎన్నికల్లో నేరాలకు పాల్పడే వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని ప్రతి పోలీసు స్టేషన్ అధికారికి అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. శాంతి, భద్రతల సమస్యలు తలెత్తే ప్రాంతాలపై ముందస్తు నజర్ పెట్టాలన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడంలో పోలీసులు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. అనంతరం జనగామ జిల్లా రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కేంద్ర 58వ సీపీఆర్ఎఫ్ కేంద్ర సాయుధ బలగాలతోనూ ఆయన సమావేశమై ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సమిష్టిగా కృషిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు రవీందర్, అబ్దుల్ బారి, ట్రైనీ ఐపీఎస్ శుభంనాగ్, అదనపు డీసీపీలు రవి, సంజీవ్, రఘునాథ్‌పల్లి ఎస్ఐ నరేష్, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్ : మోడీ

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన విమర్శించారు. నగరంలో జరిగిన ర్యాలీని ఉద్దేశించి మోడీ ప్రసంగిస్తూ జమ్మూకాశ్మీర్ విజయ గాథ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందని, ఇక్కడి సరస్సుల్లో ఎక్కడ చూసినా 'కమలం' కన్పిస్తోందని చెప్పుకొచ్చారు. 'యాభై సంవత్సరాల క్రితం ఏర్పడిన జమ్మూకాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ లోగో కమలం. బీజేపీ గుర్తు కూడా అదే. కమలంతో రాష్ట్రానికి గాఢమైన అనుబంధం లేదా?' అని ప్రశ్నించారు. వివాహాలు చేసుకునేందుకు ప్రజలు జమ్మూకాశ్మీర్ వస్తున్నారని, ఇక్కడ జీ-20ని నిర్వహించడాన్ని ప్రపంచం చూసిందని అన్నారు. ఒకప్పుడు జమ్మూకాశ్మీర్‌కు ఎవరు వెళతారని జనం అనుకునే వారని, ఇప్పుడు రాష్ట్రంలో పర్యాటకం అన్ని రికార్డులను అధిగమించిందని చెప్పారు.

గత సంవత్సరం రెండు కోట్ల మందికి పైగా ప్రజలు రాష్ట్రాన్ని సందర్శించారని తెలిపారు. అభివృద్ధి చెందిన భారత్ ప్రాధాన్యత రాష్ట్ర అభివృద్ధేనని అన్నారు. కొత్తగా ఎంపికైన ప్రభుత్వోద్యోగులకు మోడీ ఈ సందర్భంగా నియామక పత్రాలు అందజేశారు.

18 నుంచి టెన్త్ పరీక్షలు

- వెబ్‌సైట్‌లో విద్యార్థుల హాల్‌టికెట్లు
- 5,08,385 మంది హాజరు
- 2,676 పరీక్షా కేంద్రాల ఏర్పాటు


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈనెల 18 నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతాయి. వచ్చేనెల రెండో తేదీ వరకు జరుగుతాయి. 5,08,385 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారు. ఇందులో 2,57,952 మంది అబ్బాయిలు, 2,50,433 మంది అమ్మాయిలున్నారు. వారి కోసం 2,676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు సబ్జెక్టుకు మాత్రం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. సైన్స్ సబ్జెక్టును రెండు విడతల్లో నిర్వహిస్తున్నామనీ, ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్‌ను వేర్వేరు రోజుల్లో ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులు, సిబ్బంది మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను తేవడాన్ని నిషేధించామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుల కార్యాలయంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామనీ, విద్యార్థులు 040-23230942 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. హాల్‌టికెట్లు, ముద్రించిన నామినల్ రోల్స్‌ను డీఈవోల ద్వారా సంబంధిత పాఠశాలలకు పంపించామని తెలిపారు. హెడ్మాస్టర్ల ద్వారా వాటిని తీసుకోవాలని కోరారు. www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచామనీ, వాటిని విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. మాధ్యమం, సబ్జెక్టులకు సంబంధించి ఏమైనా తప్పులుంటే సంబంధిత పాఠశాలల హెడ్మాస్టర్ల దృష్టికి తేవాలని కోరారు.

ఎస్‌బీఐటీలో ఘనంగా పరిచయ వేదిక



నవతెలంగాణ-ఖమ్మం

నూతన వధూవరులైన ఎస్‌బీఐటీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జీ. ధాత్రి, శ్రీ చైతన్యలను పరిచయం చేస్తు గురువారం ఎస్‌బీఐటీ కళాశాలలో పరిచయ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మెన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ...గతవారం జైపూర్లో వివాహము జరుగగా తన పరిచయస్తులకు, బంధు మిత్రులకు, తమ సంస్థ ఉద్యోగస్తులకు నూతన దంపతుల పరిచయ వేడుకను ఏర్పాటు చేసామని తెలిపారు. తమని ఆశీర్వదించడానికి విచ్చేసిన అతిథులకు గౌరవ సూచకంగా దంపతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకకు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీ తాతా మధు, కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పూనుకొల్లు నీరజ, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వై విక్రమ్, పలువురు కార్పొరేటర్లు, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కాగా ఈ వేడుకను విజయవంతం చేయడంలో సహకరించిన అందరికి కృష్ణ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

స్వతహాగా ఎదిగితేనే మహిళలకు విలువ

శ్రీ కృష్ణ సాయి జూట్ అధినేత మన్యం సైదా



నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని.. స్వతహాగా ఎదిగితేనే మహిళలకు విలువ అని శ్రీ కృష్ణ సాయి జూట్ అధినేత మన్యం సైదా అన్నారు. పురుషులతో పాటు స్త్రీకి ఆదరణ లభించాలని ఆకాంక్షించారు. మహిళా దినోత్సవం సందర్భంగా 'నవ తెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా వ్యాపార రంగంలోకి అడుగుపెడితే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి తాను శ్రీకృష్ణసాయి జ్యూట్ బ్యాగ్ అనే చిన్న సంస్థను స్థాపించానని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా కాలుష్య రహిత జనపనారతో జ్యూట్ బ్యాగులను తయారు చేస్తున్నామని చెప్పారు. ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి జరిగే హానిని దృష్టిలో పెట్టుకొని... కాలుష్య నియంత్రణ కోసం పేపర్ ప్లేట్స్ తయారీని చేపట్టినట్లు చెప్పారు. సరసమైన ధరకు కాగితపు ప్లేట్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫంక్షన్స్ లో గిఫ్ట్ ఇవ్వడానికి కూడా క్యారీ బ్యాగులను మంచి ఆకర్షణీయమైన డిజైన్లలో అందుబాటులో ఉంచామని అన్నారు. తన భర్త మన్యం కృష్ణ తోడ్పాటుతోనే తాను వ్యాపార రంగంలో ముందుకెళ్ల గలుగుతున్నానని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో మహిళలకు ప్రోత్సాహం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మహిళలు ఎదిగితేనే ఆర్థికంగా దేశం పురోభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.

ఆరు రోజుల్లో 76వేల ధరణి సమస్యలు పరిష్కారం

- మంత్రి పొంగులేటి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత పదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ధరణి స్పెషల్ డ్రైవ్ సత్ఫలితాలనిస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల ఒకటో తేది నుంచి ఏడో తేది వరకు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో పెండింగ్‌లో ఉన్న 2,46,536 లక్షల దరఖాస్తులకు గాను 76,382 పరిష్కరించామని తెలిపారు.

13 మందిపై మాల్‌ప్రాక్టీస్ కేసులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మ్యాథమెటిక్స్-2బి, జువాలజీ, హిస్టరీ పేపర్-2 పరీక్షను నిర్వహించామని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు 3,75,157 మంది దరఖాస్తు చేయగా, 3,66,389 (97.7 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని వివరించారు.

30 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని అమలు చేయాలి : డీటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులకు 30 శాతం ఫిట్‌మెంట్‌తో రెండో వేతన సవరణ సంఘం (పీఆర్సీ)ని అమలు చేయాలని డీటీఎఫ్ కోరింది. ఈ మేరకు పీఆర్సీ కమిటీ చైర్మెన్ శివశంకర్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం సోమయ్య, టి లింగారెడ్డి గురువారం కలిసి ప్రతిపాదనలను సమర్పించారు. ఉద్యోగుల కనీస వేతనం రూ.32 వేలు, గరిష్ట వేతనం రూ.2,68,950గా ఉండాలని కోరారు. గతేడాది జులై ఒకటి నుంచి పీఆర్సీని అమలు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న 33.67 డీఏకు 30 శాతం ఫిట్‌మెంట్ కలిపి వేతన సవరణ చేయాలని కోరారు. పెరిగిన ద్రవ్యోల్బణం, పెరుగాల్సిన జీవన ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని వేతన సవరణ కమిషన్ సిఫారసులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి రాజిరెడ్డి, రాష్ట్ర అకడమిక్ సెల్ కన్వీనర్ బి రామకృష్ణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీకి రథచక్రాలు, పునాదులు సిబ్బందే

బాండ్స్ పేమెంట్స్ క్లియర్ చేస్తాం

- ఎన్నికల కోడ్ రాకముందే ప్రక్రియ ప్రారంభిస్తాం
- పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి : రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆర్టీసీ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం: ఎండీ వీసీ సజ్జనార్
- ఘనంగా గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ అవార్డుల ప్రదానోత్సవం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆర్టీసీకి రథచక్రాలు, పునాదులు సిబ్బందేననీ, వారిని నిరంతరం ప్రోత్సహించడంలోనూ, సంక్షేమం విషయంలోనూ తమ ప్రభుత్వం ముందు వరుసలో ఉంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసానిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని టీఎస్ఆర్టీసీ కళాభవన్‌లో గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్‌తో పాటు మేడారం జాతరలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఉద్యోగులకు, దసరా లక్కీ డ్రా విజేతలకు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పొన్నం ప్రభాకర్, టీఎస్ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్‌తో కలిసి 157 మంది ఉత్తమ ఉద్యోగులకు అవార్డులను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ..ప్రతి ఏటా అత్యుత్తమ విధులు నిర్వహించే మహిళా ఉద్యోగులకు కూడా మహాలక్ష్మి స్కీమ్ పేరుతో అవార్డులు ఇవ్వాలని ఆర్టీసీ ఎమ్‌డీ సజ్జనార్‌కు సూచించారు. 2013 బాండ్స్ పూర్తిచేస్తామని సీఎం ప్రకటించారని తెలిపారు. రేపటి నుంచే బాండ్స్ పేమెంట్లను ఉద్యోగులకు ఇస్తామన్నారు. ఎన్నికల కోడ్ వచ్చేలోపే పేమెంట్ చెల్లింపు ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. పీఆర్సీపై సీఎంతో చర్చించి న్యాయం చేస్తానని హామీనిచ్చారు. పెండింగ్ బకాయిల చెల్లింపు ప్రభుత్వం దృష్టిలో ఉందనీ, వాటన్నింటినీ పరిష్కరిస్తామని భరోసానిచ్చారు. పీఎఫ్, సీసీఎస్ తదితరాలు కార్మికులకు అందేలా చూస్తామన్నారు. అవార్డులు పొందిన వారిని ఆదర్శంగా తీసుకుని మిగతా ఉద్యోగులు పనిచేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు ఇస్తున్న జీరో టికెట్‌కు సంబంధించిన రీయింబర్స్‌మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని 24 కోట్ల మహిళలు ఇప్పటివరకు వినియోగించుకున్నారన్నారు. ఆర్టీసీలో త్వరలోనే నియామకాలు చేపట్టబోతున్నామనీ, కొత్త బస్సులు కూడా రాబోతున్నాయని ప్రకటించారు. సంస్థ బాగుకోసం ఉద్యోగుల నుంచి సలహాలు, సూచనలను స్వీకరిస్తామన్నారు. వీసీ సజ్జనార్ మాట్లాడుతూ..ఆర్టీసీ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని కొనియాడారు. మేడారం మహాజాతరలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది అద్భుతంగా పనిచేశారని ప్రశంసించారు.

మహాలక్ష్మి స్కీం అమలు తర్వాత సిబ్బందిపై పని ఒత్తిడి పెరిగిందనీ, అయినా, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని చెప్పారు. సిబ్బంది నిజాయతీతో ఉత్తమ సేవలందించడం వల్లే జాతీయస్థాయిలో సంస్థకు గుర్తింపు లభిస్తోందన్నారు. ఇటీవల ఏఎస్ఆర్‌టీయూ ప్రతి ఏటా ప్రకటించే ప్రతిష్టాత్మక ఐదు నేషనల్ పబ్లిక్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్సలెన్స్ అవార్డులను టీఎస్ఆర్టీసీ గెలుచుకుందని గుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరించేలా కృషిచేస్తానని హామీనిచ్చారు. రెండు వేల కొత్త బస్సుల కొనుగోలుకు ప్లాన్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ వి.రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, పురుషోత్తం, కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ అడ్వయిజర్ విజయ పుష్ప, సీఎంఈ రఘునాథరావు, తదితరులు పాల్గొన్నారు.

అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన రీజియన్లు ఇవే..

మహాలక్ష్మి పథకం అమలుకు ముందు : ఫస్ట్ బెస్ట్ రీజియన్ కరీంనగర్, సెకండ్ బెస్ట్ రీజియన్ మహబూబ్‌నగర్, థర్డ్ బెస్ట్ రీజియన్ నిజామాబాద్ నిలిచాయి.

మహాలక్ష్మి పథకం అమలు తర్వాత: ఫస్ట్ బెస్ట్ రీజియన్ హైదరాబాద్, సెకండ్ బెస్ట్ రీజియన్ సికింద్రాబాద్, థర్డ్ బెస్ట్ రీజియన్ వరంగల్ నిలిచాయి.



సాగునీరు విడుదల చేయాలని మంథని ప్రధాన రహదారిపై రైతుల రాస్తారోకో

సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతన్నలు

కాలువలకు నీరు విడుదల చేయాలని డిమాండ్

నవతెలంగాణ-మంథని

సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని రైతులు అధికారులు వేడుకున్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మండల కేంద్రంలోని పాత పెట్రోల్ బంకు ప్రధాన రహదారిపై గురువారం రాస్తారోకో చేశారు. ఎస్సారెస్పీ డి-83 కాలువ పరిధిలోని కాకర్లపల్లి, రామకృష్ణాపూర్, మైదుపల్లి, సూరయ్యపల్లి, గాజులపల్లి ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లో యాసంగి వరి సాగు చేసామని, కీలక దశలో పంటలకు నీరు లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలా పొలాలు ఎండిపోయాయని, వెంటనే కాలువ నీరు విడుదల చేస్తే సగం మేరకైనా పంటలైనా చేతికందుతాయని అన్నారు. కాలువ నీళ్లు రావని ముందే చెప్తే యాసంగిలో వరి పంట వేసే వాళ్లం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. మంథని సీఐ, ఎస్ఐ సిబ్బందితో ఘటనా స్థలానికి వచ్చి రైతులతో మాట్లాడారు. కానీ, తమకు నీటి విడుదలపై సంబంధిత అధికారులు స్పష్టతిచ్చేవరకు కదిలేది లేదని భీష్మించుకూర్చున్నారు.

సాగునీరు అందించి పంటలు కాపాడకపోతే ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. దాంతో మంథని ఆర్డీవో హనుమ నాయక్ వచ్చి రైతులతో మాట్లాడారు. ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కాలువ నీరు అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

హక్కుల కోసం పోరాడుతున్న

మహిళలకు శుభాకాంక్షలు

మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మరో ప్రాణికి జన్మనివ్వడం ద్వారా ఇంకో మనిషిని సృష్టించే శక్తి మహిళలకే ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో 'డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ వుమెన్స్ అసోసియేషన్' ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని (మార్చి8) నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. 'సృష్టికి మూలం మహిళ. మహిళ లేనిదే సృష్టి లేదు. ప్రకృతికి మహిళ వరం లాంటిది. మహిళను భూదేవితో పోలుస్తారు. కూతురుగా, తల్లిగా, చెల్లిగా, భార్యగా ఈ సమాజాన్ని మంచి మార్గంలో నడిపించే శక్తి మహిళలకున్నది.

నాటి కాలంలో లాగా నేడు మహిళలపై అంతటి వివక్ష లేదు. ఇప్పటి పిల్లలకు ఇష్టానుసారంగా వారి జీవితాలను తీర్చిదిద్దుకునే స్వేచ్ఛను ఆ కుటుంబాలు కల్పిస్తున్నాయి' అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి హోదాలో ఈ కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

తెలంగాణ డైరీ -2024 ను

ఆవిష్కరించిన స్పీకర్ గడ్డం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఉద్యోగుల సంఘం రూపొందించిన 'తెలంగాణ డైరీ-2024'ను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తన చాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం, ఉద్యోగుల సంఘం చైర్మెన్ పద్మాచారి, అధ్యక్షులు మఠం రవీందర్ కుమార్‌తోపాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలి : టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి

నవతెలంగాణ-సంగారెడ్డి

మహిళ రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని, మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్) సంగారెడ్డి జిల్లా మహిళా సబ్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం 'దేశాభివృద్ధిలో మహిళల పాత్ర' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చావ రవి మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టం చేసినా 2029 వరకు ఇంప్లిమెంటేషన్ కోసం ఆపడం ఎంతవరకు సమంజసమన్నారు. పని ప్రదేశంలో, ప్రయాణంలో మహిళా ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు రక్షణ కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరారు. మహిళా ఉద్యోగులకు రెండేండ్ల చైల్డ్ కేర్ లీవ్ ఇవ్వాలని, క్లాస్ కో టీచర్, క్లాస్‌కు ఒక తరగతి గది ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలను



బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన మండలానికి ఒక పబ్లిక్ స్కూల్ ఏర్పాటులో ప్రభుత్వ పాఠశాలలను ఎంచుకోవాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 30శాతం పీఆర్సీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సంగారెడ్డి జిల్లా విద్యాధికారి ఎస్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జిల్లాలోని మహిళా ఉపాధ్యాయులు విరామమెరగక కృషి చేస్తూ పిల్లలకి మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తూ మంచి ఫలితాల కోసం ప్రయత్నిస్తున్నారని అభినందించారు. మహిళలు తమ ఇంటిని చక్కబెట్టుకోవడమే కాకుండా ఈ సమాజాన్ని చక్కబెట్టే ప్రయత్నంలో ముందున్నారని కొనియాడారు. అనంతరం జిల్లా ట్రెజరీస్ డిప్యూటీ డైరెక్టర్ కవిత కుమారి, యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టీ.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు వై.జ్ఞానమంజరి మాట్లాడుతూ.. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి ఉచిత వైద్యం అందించాలన్నారు. కస్తూర్బా బాలిక విద్యాలయాల్లో పనిచేస్తున్న టీచర్లు, సిబ్బంది అందరికీ సమాన పనికి సమాన వేతనం ఇస్తూ బేసిక్ పే వర్తింపజేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన మూడు డీఏలు వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సదస్సులో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. సువర్ణ, అమరేశ్వరి, ఎం.శామయ్య సంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే.అశోక్, బి. సాయిలు, కార్యదర్శులు బి. అరుణశ్రీ, జీ.విశాలి, వి.అనురాధ, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహిళా విభాగం కన్వీనర్ లీల కుమారి, నాయకులు జ్యోతి, జోత్స్న, నాగమణి, విజేత, కౌసల్య, స్వప్న, సుచరిత, సౌభాగ్య, సంగారెడ్డి జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, మోడల్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్స్, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హ్యాండీక్రాఫ్ట్స్ (గోల్కొండ)

జీతాలు తగ్గించడం సరిగాదు

- తగ్గించిన జీతాలివ్వాలి... ఉద్యోగ భద్రత కల్పించాలి : మంత్రి శ్రీధర్‌బాబుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ స్టేట్ హ్యాండీక్రాఫ్ట్స్ కార్పొరేషన్(గోల్కొండ)లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలను తగ్గించడం సరిగాదనీ, వెంటనే పూర్తిస్థాయి వేతనాలను చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె.వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి జె.కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు పద్మశ్రీ, కార్యదర్శి జె.కుమారస్వామి మెమోరండాన్ని అందజేశారు. గోల్కొండలో 20 ఏండ్లుగా పనిచేస్తున్న 120 మంది సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హ్యాండీక్రాఫ్ట్స్ కార్పొరేషన్ కింద లేపాక్షి ప్రతిష్టాత్మక సంస్థగా అభివృద్ధి చెందిందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డాక గోల్కొండగా పేరు మార్చిన తర్వాత కూడా సంస్థ పురోభివృద్ధి చెందుతున్నదన్నారు. ఆ సంస్థలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సుదీర్ఘ సర్వీసు, అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని జీతాలను ఉన్నతాధికారులు ఏటా నిర్ణయించి అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది జనవరి నుంచి జీవో పేరుతో ఒక్కో ఉద్యోగి జీతంలో గరిష్ఠంగా 50 శాతం తగ్గించారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సంస్థ ఏర్పడినప్పటి నుంచి లేని కొత్త విధానం వల్ల ఈ సిబ్బంది జీతాలు భారీగా తగ్గాయని చెప్పారు. వేతనాలు పూర్తిస్థాయిలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కాంట్రాక్ట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ చేయాలి

ఇకపై కాంట్రాక్టు వ్యవస్థ వద్దు : ప్రొఫెసర్ హరగోపాల్

ఓయూలో తెలంగాణ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ అధ్యాపకుల మహా సదస్సు

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. గురువారం ఓయూలో డాక్టర్ ఏ.పరశురామ్ అధ్యక్షతన తెలంగాణ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్(యూటీఏసీ-టీఎస్) ఆధ్వర్యంలో మహా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి హరగోపాల్ మాట్లాడుతూ.. అన్ని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక మీదట యూనివర్సిటీల్లో కాంట్రాక్ట్ వ్యవస్థనే ఉంచకూడదన్నారు. కాంట్రాక్టు అధ్యాపకుల ఉద్యోగ భద్రత ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఉందని.. ఇది సామాజిక న్యాయంలో భాగం అన్నారు. విశ్వవిద్యాలయాలు సమాజానికి వెన్నెముక లాంటివని చెప్పారు.

ప్రొ.కోదండరామ్ మాట్లాడుతూ..



ప్రభుత్వానికి సమస్యను విన్నవించి న్యాయం జరిగేటట్టు చూస్తానని అధ్యాపకులకు హామీనిచ్చారు.

ప్రొ.పీఎల్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్ట్ అధ్యాపకుల వ్యవస్థ కొనసాగడం దురదృష్టకరమని.. వీళ్లని రెగ్యులరైజ్ చేయడం రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు అన్నారు. ప్రొ.రమా మేల్కోటే మాట్లాడుతూ.. ప్రభుత్వం కాంట్రాక్ట్ అధ్యాపకులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఇది సామాజిక బాధ్యత అన్నారు. ఈ సదస్సులో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.జితేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డా.ప్రేమయ్య, పాలమూరు యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ భూమయ్య, చేగుంటి రవికుమార్, కేయూ నుంచి డాక్టర్ సాదు రాజేష్, డాక్టర్ చిత్రా రాజు, టీయూ నుంచి డాక్టర్ వినీత పాండే, డాక్టర్ రవికుమార్, ఎంజీఎం నుంచి డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ తిరుపతి, జేఎన్టీయూ నుంచి డాక్టర్ శివారెడ్డి, డాక్టర్ సురేష్, జేఎన్ఎఫ్ఏయూ నుంచి డాక్టర్ రామకృష్ణయ్య, డాక్టర్ కాంతారెడ్డి, శాతవాహన యూనివర్సిటీ నుంచి డాక్టర్ యశ్వంత్, టీయూ నుంచి డాక్టర్ నారాయణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ నాగరాజు, ట్రిపుల్ ఐటీ బాసర నుంచి డాక్టర్ శ్రీశైలం, ఉపేందర్, డాక్టర్ కృష్ణ ప్రసాద్ తదితరులు ప్రసంగించారు.

ఈ సదస్సులో తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

యువకులు మత్తుకు బానిసలవొద్దు

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేందర్

- మెడికల్ డిస్ట్రిబ్యూటర్లపై దాడులు
- దగ్గు సిరపు టాబ్లెట్స్ స్వాధీనం



నవతెలంగాణ- కోదాడరూరల్

గంజాయి, సిరప్ మత్తు పదార్థాలకు అలవాటు పడి యువకులు జీవితాలు నాశనం చేసుకోవద్దని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ అన్నారు. టాసెక్స్ సిరప్, నైట్రవేట్ 10 ఎంజి టాబ్లెట్ అనే డ్రగ్స్‌ను యువకులకు సరఫరాపై నమ్మదగిన సమాచారంతో గురువారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ల సమక్షంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సూర్యాపేట జిల్లా మట్టంపల్లిలోని న్యూ దుర్గాభవాని మెడికల్ షాప్‌పై దాడులు నిర్వహించారు. షాప్ యజమాని రమావత్ రవీందర్ ఇంట్లో టాసెక్స్ సిరప్, నైట్రవేట్ 10ఎంజి టాబ్లెట్స్ 10 షీట్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వారికి సప్లై చేసిన కోదాడలోని శ్రీ వెంకట సాయి సర్జికల్ అండ్ మెడికల్ డిస్ట్రిబ్యూషన్ అండ్ సాయి దుర్గ ఫార్మా డిస్ట్రిబ్యూషన్‌పైనా దాడులు చేశారు. అమ్మకాల వివరాలు సేకరించి దానికి సంబంధించిన పూర్తి సమాచారం సమర్పించాల్సిందిగా నోటీసులు జారీ చేశారు.

అనంతరం కోదాడ పట్టణంలోని ఆబ్కారీ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ మాట్లాడారు. ఇలాంటి మత్తు పదార్థాలను అనుమతులు లేకుండా అమ్మినా, నిల్వ చేసినా, వినియోగానికి ప్రేరేపించినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సోదాలలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శంకర్, ఎస్ఐలు రామకృష్ణ, గోవర్ధన్, యాదయ్య సిబ్బంది శ్రీనివాస్, అసగర్, లక్ష్మి నర్సింహారావు, దాస్, నాగయ్య రాము సలీం, నరేష్ పాల్గొన్నారు.

భూ వివాదంలో..

బీఆర్ఎస్ మాదాపూర్ డివిజన్ అధ్యక్షునిపై కేసు నమోదు

నవతెలంగాణ-మియాపూర్

ఓ ప్రయివేటు స్థలానికి నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేసినందుకు రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎర్రగుంట్ల శ్రీనివాస్‌యాదవ్‌పై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మాదాపూర్ సీఐ జి.మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీ సర్వే నెంబర్ 4పీ, 6పీ, 6పీ, ప్లాట్ నెంబర్ 61, 61(ఏ) స్థలానికి సంబంధించి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారు. ఆ భూమిలో రాజు క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేశారు. దాంతో సదరు ప్లాట్ యజమాని మాదాపూర్ పోలీసులను ఆశ్రయించాడు. శ్రీనివాస్‌యాదవ్‌తో తనకు ప్రాణహాని ఉందని కేసు పెట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు శ్రీనివాస్‌యాదవ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కాగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీకి శ్రీనివాస్‌యాదవ్ సన్నిహితుడు. ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితునిగా ఉంటూ ఈ దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

మరోసారి ఆశీర్వదించండి..

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా నిలబడతా: ఎంపీ నామ

- కేసీఆర్‌తోనే కరెంట్, నీళ్ల సమృద్ధి: మాజీ మంత్రి పువ్వాడ
- బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో 'బొమ్మెర' లొల్లి
- సమావేశానికి హాజరుకాని ఎమ్మెల్యే తెల్లం, మాజీ ఎమ్మెల్యే కందాల



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జిల్లా నాయకులతో మూడుసార్లు సమావేశమై ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా ఎవరిని ఉంచాలనే దానిపై అభిప్రాయం తీసుకున్నారని, తన పేరును ప్రతిపాదిస్తూ ఏకాభిప్రాయం తెలిపిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. మరోసారి మీ ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా నిలబడాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక వీవీసీ ఫంక్షన్‌హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో నామ మాట్లాడారు. తెలంగాణ బిల్లుపైన మొదటి ఓటువేసే అవకాశం తనకు ఇచ్చిన ఖమ్మం జిల్లా ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. గత ఎన్నికల్లో 1.65 లక్షల మెజార్టీతో తనను గెలిపించారని, ఈసారి కూడా అలాగే తనను ఆశీర్వదించాలని ఆకాంక్షించారు.

హామీలకు అవసరమైన బడ్జెట్ లేదు : మాజీ మంత్రి పువ్వాడ

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్‌అకౌంట్ బడ్జెట్‌లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు అవసరమైన కేటాయింపులు లేవని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఇప్పటి వరకు మూడెకరాలకు పైబడిన రైతులకు రైతుబంధు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. నాగార్జునసాగర్ నుంచి తాగునీటి అవసరాలకు కూడా నీరు ఇప్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మిషన్ భగీరథతో మారుమూల తండాలకు సైతం తాగునీరిచ్చిన ఘనత కేసీఆర్‌దని, తాగునీరు, కరెంట్ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమృద్ధి సాధించిందని తెలిపారు. కేసీఆర్ స్కీంలు ఐక్యరాజ్యసమితి, నీతి ఆయోగ్, ఆర్‌బీఐ ప్రశంసలు అందుకున్నాయని గుర్తు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలు సరికాదన్నారు. విభిన్న తీర్పులకు ప్రఖ్యాతిగాంచిన ఖమ్మం ప్రజలు బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు. అనంతరం రాజ్యసభ ఎంపీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. రెండేండ్ల పదవీకాలం ఉన్నా రాజ్యసభ ఎంపీగా తనను ఎంపిక చేసినప్పుడు మరో ఆరేండ్లు ఎక్స్‌టెన్షన్ ఇస్తానన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆ మాటను నిలుపుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో నామ నాగేశ్వరరావును గెలిపించాల్సిందిగా కోరారు.

ఎన్నాళ్లీ అవమానం.. తెలంగాణ ఉద్యమకారుడు బొమ్మెర

తెలంగాణ ఉద్యమకారున్నైన తనను వేదిక మీదకు ఆహ్వానించకుండా అవమానించారని తెలంగాణ ఉద్యమకారుడు, మధిర నియోజకవర్గ నేత బొమ్మెర రామ్మూర్తి సమావేశం మధ్యలో వివాదం సృష్టించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వేదిక మీదున్న ఉప్పల వెంకటరమణను మాట్లాడాల్సిందిగా కోరడంతో బొమ్మెర ఒక్కసారిగా కోపోద్రిక్తుడయ్యాడు. ఉప్పల వెంకటరమణను తెలంగాణ ఉద్యమకారుడిగా సంబోధించడాన్ని సహించలేక.. తన అసహనాన్ని వెళ్లగక్కారు. ఇంతలో వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్.. రామ్మూర్తిని సముదాయించి వేదిక మీదకు తీసుకెళ్లారు. సభా అధ్యక్షుని చేత మైకు చేతికి ఇప్పించి మాట్లాడించారు.

పార్టీ కోసం ప్రాణం పణంగా పెట్టానని చెబుతూ. ఇక్కడున్న వాళ్లంతా పార్టీలు మారి వచ్చినవారేనని వ్యాఖ్యానించాడు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ టిక్కెట్ ఆశించి భంగపడ్డ బొమ్మెర ఫార్వర్డ్ బ్లాక్ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. కాగా, ఈ సమావేశానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్‌రావు, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. తాతా మధుసూదన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో.. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, చంద్రావతి, బాణోత్ మదన్‌లాల్, డీసీసీబీ మాజీ చైర్మెన్ కూరాకుల నాగభూషయ్య, విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ కొండబాల కోటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, మైనార్టీ నాయకులు ఖమర్ తదితరులు ప్రసంగించారు. అంతకుముందు భారీ ర్యాలీగా వేదికకు చేరుకున్నారు.

రూ.50 లక్షల హవాలా డబ్బు పట్టివేత

- రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన

నవతెలంగాణ-మియాపూర్

అనుమతి లేకుండా తరలిస్తున్న రూ.50లక్షల హవాలా డబ్బును మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన రాయదుర్గం పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. రాయదుర్గం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం అర్ధరాత్రి ఇన్నోవా క్రిస్టా కారులో ఓ వ్యక్తి హవాలా డబ్బును తరలిస్తున్నట్టు మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు సమాచారం అందింది. ఈ మేరకు పోలీసులు తనిఖీలు చేపట్టగా.. విక్రమ్ అనే వ్యక్తి డబ్బు తరలిస్తున్న కారును పట్టుకున్నారు. డబ్బుకు సంబంధించిన పత్రాలపై పోలీసులు ఆరా తీయగా ఎలాంటి పత్రాలు చూపించలేదు. పైగా.. పొంతనలేని సమాధానం చెప్పడంతో పోలీసులు అనుమానంతో అతన్ని అదుపులోకి తీసుకొని డబ్బును సీజ్ చేశారు. ఆ డబ్బును ఎస్ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకుని రాయదుర్గం పోలీసులకు అప్పగించారు. ఆ డబ్బును మహారాష్ట్రకు తరలిస్తున్నట్టు సమాచారం. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సంపాదకీయం

చరిత్రను తిరగరాయాలి



ఈ రోజు నేనే కాఫీ పెట్టిస్తానని చెప్పి భర్తే కాఫీ పెట్టివ్వచ్చు. ఇదిగో మీ దినోత్సవ సంబరాన కొత్త చీర తెచ్చానని అపురూపంగా అందివ్వనూవచ్చు. మహిళకు ప్రత్యేక ఉత్సవాలను జరిపి, ఆటలాడించి, పోటీలు నిర్వహించి, బహుమతులు పంచి, స్త్రీ గొప్పతనాన్ని వేనోళ్ల పొగడనూవచ్చు. నింగికెత్తి నినందిచనూవచ్చు. కానీ ఒకరోజు గడిచి పోతుంది. మళ్లీ కథ మామూలే. చాకిరి యథావిధి, సాధింపులూ, హీనపు మాటలూ, సనాతన ధర్మాలూ, సంప్రదాయ తలపోతలు... ఆడది గీత దాటి చెడిందనే అపవాదులూ గట్రా అన్నీ కొనసాగుతూనే ఉంటాయి. వేధింపులూ, అత్యాచారాలు, హత్యలు, కుల దురహంకార హత్యలు షరామామూలే. కొన్నేండ్లుగా జరుగుతున్నదిదే. మహిళకు ఉత్సవం చేయాల్సిందే. శతాబ్దకాలంగా ఎదిగిన మహిళల అడుగులను కొనియాడుతూ ప్రేరణ పొందాల్సిందే. కానీ స్త్రీల పట్ల ఆధునిక పాలకుల ధోరణి మారలేదు. ఆలోచనలు, అభిప్రాయాలూ మారలేదు. మహిళలు పొందిన ప్రగతి ఏదైనా ఉందంటే, అది వారు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్నదే. అసలు మహిళా దినోత్సవ భావననే, శ్రామికులుగా వారి హక్కుల కోసం వాళ్లే చేసిన పోరాటంలోంచే ఉద్భవించింది.

మహిళలు చరిత్రను తిరగరాస్తారాని అపుడెపుడో గురజాడ చెప్పాడు. అందుకేనేమో వాళ్లను చట్టసభల్లోకి అడుగుపెట్టనిస్తలేము. అసలు కలాన్ని, కాగితాలనూ దక్కనివ్వటం లేదు. చూడండి దేశంలో మహిళల అక్షరాస్యత, పురుషులకంటే తక్కువ. మనదేశంలో పరిపాలన రాజ్యాంగం ప్రకారం, దాని ఆధారంగా జరుగుతుందనేది అందరికీ సామాన్యంగా తెలిసే విషయం. కానీ రాజ్యాంగేతర సనాతన ధర్మాలు, సంప్రదాయాలు అనధికారికంగానే అమలవుతుంటాయి. అవి ముఖ్యంగా మహిళలకు సంబంధించినవే ఎక్కువ. తత్ఫలితంగా స్త్రీ పురుషులు సమానమే నినాదం, ఇప్ప టికీ నినాదమే. నిజమయ్యేది ఎప్పుడో తెలుసుకోవటమే ఈ దినోత్సవం నాడు చేయాల్సిన పని. "ఎక్కడమ్మా నువ్వు లేనిది? ఏమిటి నువుచేయలేనిది! డాక్టరు వయ్యావు, యాక్టరువయ్యావు, కలెక్టరు వయ్యావు, మినిస్టరు వయ్యావు, సమాజ గమనం నువులేకుంటే గతితప్పి గంగ పాలవుతుంది" అన్నీ అయినా ఆమె పరిస్థితి మాత్రం గతి తప్పుతూనే వుంది. పాట మాత్రం కొనసాగుతూనే ఉంది. అందుకనే ఈ అసమా నతల కొనసాగింపునకు కారణాలను చర్చించుకోవాల్సిన సందర్భానికే ఈ దినోత్సవాన్ని ఉపయోగించాలి.

నేడు మహిళా సాధికారతకు, సమాజంలో సమానత సాధనకు రెండు శక్తులు ప్రధానంగా అవరోధంగా ఎదురౌతున్నాయి. ఒకటి కార్పొరేట్ పెట్టుబడి, రెండు హిందూ ఫాసిస్టు శక్తుల పెరుగుదల. మొదటిది మహిళను అసలు మనిషిగానే చూడదు. సరుకుగా మార్చేస్తుంది. వస్తు వినియోగదారుగా తయారు చేస్తుంది. శ్రమ చేసే వారందరినీ సరుకుగానే పరిగణిస్తుంది. ఏ సమానతైనా ఆ పరధి మేరకే. ఇక రెండోది నేడు మనదేశంలో ఎదుర్కొంటున్న సమస్య. రెండూ కలిసి చేస్తున్న దాడికి మహిళలు మరింత గురవుతున్నారు.అందుకే ఇరవైయేండ్ల పోరాటంలోనూ న్యాయం జరగక పడ్డ వేదన బిల్కిస్‌బానో అనుభవిస్తే, వీడు మా మాన ప్రాణాలను దోచుకున్నాడని ధైర్యంగా చెప్పినా కూడా మహిళా రెజ్లర్లకు న్యాయమే అందలేదు. నిర్లజ్జగా నేరస్తులైన పురుషుల వైపే ప్రభుత్వం నిలబడటం కన్నా వేరే రుజువులేమి కావాలి. ఇంట్లో వంట వండి, పిల్లల్ని కనిపెంచటం, భర్తకు సేవ చేయటం స్త్రీల విధులు అని ఢంకా బజాయించి చెబుతున్న నాయకమన్యుల ఏలుబడిలో సమానత గురించి ఉత్సవం చేస్తున్నామనటంలో అర్థమేమి? ఒక ఆడది కావటం, ఆదివాసీ కావటం వల్లనే కదా పార్లమెంటు నూతన భవనంలోకి, రామాలయ ప్రాణ ప్రతిష్టకూ అవకాశమే నిరాకరించింది. స్త్రీని బానిసగా చూసే ఆలోచనాపరుల పరిపాలనా దాడులను ఎలా ఎదుర్కోవాలో చర్చించటమే ఈ దినోత్సవ కర్తవ్యం కావాలి.

నేడు మహిళా సాధికారతకు, సమాజంలో సమానత సాధనకు రెండు శక్తులు ప్రధానంగా అవరోధంగా ఎదురౌతున్నాయి. ఒకటి కార్పొరేట్ పెట్టుబడి, రెండు హిందూ ఫాసిస్టు శక్తుల పెరుగుదల. మొదటిది మహిళను అసలు మనిషిగానే చూడదు. సరుకుగా మార్చేస్తుంది. వస్తు వినియోగదారుగా తయారు చేస్తుంది. శ్రమ చేసే వారందరినీ సరుకుగానే పరిగణిస్తుంది. ఏ సమానతైనా ఆ పరధి మేరకే. ఇక రెండోది నేడు మనదేశంలో ఎదుర్కొంటున్న సమస్య. రెండూ కలిసి చేస్తున్న దాడికి మహిళలు మరింత గురవుతున్నారు.

శ్రామికుల హక్కుల సాధన పోరాటం నుండే సమానత సాధనకు మార్గం పడుతుంది. వ్యక్తిగత స్వేచ్ఛతో పాటుగా ఉద్యమ స్వేచ్ఛ సాధించబడితేనే మహిళా సాధికారత సఫలమవుతుంది. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే విప్లవ విజయాల నుండే మహిళల సమానతకూ అంకురార్పణ జరిగిందనేది తెలుస్తుంది. మన సమాజంలోనూ సాంస్కృతికమైన, సామాజికమైన ఉద్యమ ప్రస్థానంలో సగభాగంగా ఉన్న మహిళలు పాల్గొనడం ద్వారానే ఈ దినోత్సవం ఆశించిన లక్ష్యాలను సాధించగలుగుతాము. నేటి ఆధునిక మహిళలు సైతం, ఎంత ఆధునిక విద్యను, విజ్ఞానాన్ని ఆర్జించినప్పటికీ ఆచరణలో మాత్రం, సంప్రదాయాల పేరుతో మూఢ విశ్వాసాలకు లోనవడం చూస్తున్నాము. ఒక్క మహిళలే కాదు. యువత కూడా అదే ధోరణిలో ఆలోచిస్తున్నారు. అది మారాల్సిన అవసరం ఉంది.

ఒకవైపు మూఢత్వం, రెండోవైపు కార్పొరేటు కన్సూమరిజం, సాంస్కృతిక తిరోగమన భావాలను, వాస్తవిక విషయాలపై తెరలను కప్పుతున్న మహాశక్తిగా కీర్తిస్తూనే, దేవతను చేసి ప్రతిమలా కూర్చో పెడుతున్నారు తప్ప సమానతా ధర్మాన్ని పాటించడం లేదు. వీటన్నింటినీ గుర్తెరిగి సంఘటిత శక్తిగా చైతన్యయుతంగా కదలడమే మహిళా దినోత్సవానికి సార్థకత.

...అమ్మే!



నువ్వేమైనా చెప్పు
మనిషి అంటే అమ్మే! ఆ అమ్మే మహా మనీషి!

కాల్చిన మంటకు వెరవకుండా,
కరిగిన వెన్నై, కాలం వడిలోకి
కడుపు నింపి పంపేది ఆమెగా.

నిద్రపుచ్చేది కాదు,తను మేల్కొని,
సూర్యోదయాన్ని వీనులవిందు చేసే
గానామృతమేగా ఆమె.

వేసారని వంటా వార్పు తప్ప
ఎప్పుడైనా, ఎక్కడైనా దేనికైనా
వెదుకాడిందా, వెంపర్లాడిందా ఆమె...

ఒడిలోని పిల్లను వడివడిగా ఎదిగించి,
ఒడినింపే వరకు కడతేరనని,
కడవరకు భీష్మించుకునేది అమేగా.

నన్నింత తీర్చిదిద్దడానికి
నాకన్నీ కూర్చిపోయడానికి ఎన్ని వేటలను,
కనిపించని మరెన్ని ఈటెలను
ఎదుర్కుందో కదా ఆమె.
నువ్వేమైనా చెప్పు
మనిషి అంటే అమ్మే! ఆ అమ్మే మహా మనీషి!

ఎన్నిసార్లు ఒంటరవ్వలేదు!
ఊరు మార్చినా, పేరు మార్చినా,
నన్ను మోస్తూ, నాన్నను చూస్తూ,
సుడిగుండాలను దాటి
సముద్రాన్ని చేరే తరంగిణియేగా ఆమె!

అమ్మకు కష్టం వస్తుంది,
ఆ కష్టానికి కన్నీళ్లుంటాయి,
అవి ఇట్టే ఇంకిపోయే ఒకే ఒక మందు
మన చిరునవ్వు.

ఒంటరైనా, ఓర్పు లేకపోయినా,
కూర్పు చేయలేకపోయినా,
ఎన్ని వేళ్ల తన వైపు లేస్తాయోగా...
నివ్వెర పోకుండా నీరసపడకుండా
కర్తవ్యానికి కంకణబద్ధురాలైనమూర్తి కదా ఆమె..

వేర్పాటులలో, విడాకులలో,
ఎన్ని పాట్లున్నా, మనుషుల అలవాట్లనే తప్పు
వారిని దూరం కానివ్వని
మహాగుణం మరెవరిది.

భక్తికి, అనురక్తికి, ముక్తికీ మాతృత్వానికి,
మరెవరైనా పోటీ పడగలరా...

చీరకట్టినా, కొంగు నడుముకు జుట్టినా,
కొడవలి చేపట్టినా, పిడికిలి పైకెత్తినా,
సవాలు సైతం దాసోహం అనేది ఆమెకేగా.
శాస్త్రం చదివినా, శాంతం నేర్పినా,
సమస్యను చేదించినా, సంఘం నిర్మించినా,
ఆమెకు ఎవరు సాటిలే...

నువ్వేమైనా చెప్పు
మనిషి అంటే అమ్మే! ఆ అమ్మే మహా మనీషి!

- జి.సునితారాణి, 9951300016

దేవదాసి వ్యవస్థను రద్దు చేయించిన దేవదాసీ బిడ్డ



డాక్టర్ దేవరాజు మహారాజు

సనాతన ధర్మశాస్త్రాలలో ఉందని నిమ్న వర్గాల బాలికలకు దేవుడితో పెండ్లి జరిపించి, వాళ్లని వేశ్యలుగా మార్చి సమాజ మంతా వాడుకునేది. వారినే దేవదాసీలనేవారు. ఆ దేవదాసీల వయసు నలభై దాటగానే వారిని వేలం వేసేవారు. వారిని వేలం పాటలో గెలుచుకుని, తీసుకుపోయిన వారు వారిని ఇంటి పనులకు, వ్యవసాయ పనులకు ఇతరత్రా వాడుకునే వారు.ఇలాంటి నీచ నికృష్ట వ్యవస్థను సనాతన ధర్మం పేరుతో మనువాదులు ఈ దేశంలో వేల సంవత్సరాలు కొనసాగించారు. రాజరాజచోళుని కాలంలో ఒక్క తంజావూర్ దేవాలయంలోనే నాలుగు వందలకు పైగా దేవదాసీలు ఉండేవారని చరిత్ర చెపుతోంది.

8 అక్టోబర్ 1947 మద్రాస్ అసెంబ్లీ సభ్యులు ఒ.పి. రామసామి రెడ్డి యార్, ముత్తులక్ష్మి రెడ్డి దేవదాసీ నిర్మూలన చట్టం కోసం ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. అంతే-సభలో గందరగోళం ప్రారంభ మైంది. సత్యమూర్తి అయ్యార్, శ్రీనివాస్ అయ్యార్, గోవింద రాఘవ అయ్యార్, శేషగిరి అయ్యార్‌ల బృందం దాన్ని వ్యతిరేకించింది. అలా చేయడం సనాతన హిందూ ధర్మానికి వ్యతిరేకమని మత శాస్త్రాలకు

1914లో ముత్తులక్ష్మి తన ఇరవై ఎనిమిదవయేట 1872 నేటివ్ మ్యారేజ్ ఆక్ట్ ప్రకారం సుందరరెడ్డిని పెండ్లి చేసుకున్నారు. తనను జీవిత భాగస్వామిగా సమాన స్థాయిలో గౌరవిస్తానని, తన నిర్ణయాలు తను తీసుకునే స్వేచ్ఛ ఉండాలన్న హామీ కాబోయే భర్త నుండి తీసుకున్న తర్వాతనే ఆమె సుందరరెడ్డితో వివాహానికి ఒప్పకున్నారు. అలా పెండ్లి తర్వాత ఆమె పేరుకు రెడ్డి అనే పదం జతకూడింది. వారికి ఇద్దరు కొడుకులు పుట్టారు. ఒకరు డాక్టర్ కృష్ణమూర్తి, మరోకరు రామ్మోహన్. తమిళ సినిమా నటుడు జెమిని గణేషన్ ముత్తులక్ష్మికి అల్లుడు. తోడబుట్టిన సోదరి క్యాన్సర్‌తో చనిపోవడంతో ఒక డాక్టరుగా ఆమె క్యాన్సర్ ఆసుపత్రిని ప్రారంభించగలిగారు. అంతేకాదు, మహిళలకు, పిల్లలకు ప్రత్యేకంగా ఆసుపత్రులుం డాలన్నది ఆమె ఆలోచన-అందువల్ల మెటర్నిటీ, చిల్డ్రన్ హాస్పిటల్ కాన్సెప్ట్ ఆమెదే అయ్యింది.

వ్యతిరేకమని ఆందోళన ప్రారంభించారు. సనాతన ధర్మాన్ని వ్యతిరేకించే స్థాయి ఈ చట్టసభకు ఉందా? అని కూడా ప్రశ్నించారు. ఇరు పక్షాల ఆందోళనలను ఎలా అదుపు చేయాలో ఆలోచిస్తూ, సభను నిర్వహిస్తున్న రాజాజీ మౌనం వహించారు. గందర గోళాల మధ్య ఆనాటి సభ ముగిసింది. ఆ సాయంత్రం ముత్తులక్ష్మి రెడ్డి పెరియార్ ఇ.వి. రామసామి దగ్గరికి వెళ్లి సలహా అడిగారు. ఆయన ఆలోచించి కొన్ని సూచనలు చేశారు.

మరునాడు 9 అక్టోబర్ 1947న సభ ప్రారంభం కాగానే సత్య మూర్తి అయ్యార్ చర్చ మొదలుపెట్టారు - "దేవదాసీలంటే సనాతన ధర్మం ప్రకారం శాస్త్రయుక్తంగా దేవాలయాలలో ఏర్పాటు చేయబడ్డ పరిచారికలు. వారు నేరుగా దైవసేవకులన్న మాట! వారు చేసే పవిత్రకార్యాలను బట్టి వారు భగవంతుని కృపకు పాత్రులవుతారు. వారికి భోగభాగ్యాలు లభిస్తాయి."- అంటూ శాస్త్ర నియమాలన్నిటినీ ఊటంకిస్తూ సత్యమూర్తి సుదీర్ఘ ప్రసంగం చేశారు. మిగతా వారు కొందరు ఆయన బాణీలోనే మాట్లాడారు. అంతా అయ్యాక ముత్తు లక్ష్మి రెడ్డి లేచి ఇలా అన్నారు- "అయ్యర్ గారు చెప్పిన శాస్త్ర విషయాలన్నిటితోనూ నేను ఏకీభవిస్తున్నాను. ఇన్ని వందల సంవత్సరాల నుండి మేము చేస్తూ వచ్చిన సేవలకు మాకు అందిన దైవకృప మాకు చాలు. అందుకున్న భోగ భాగ్యాలు కూడా మాకు సరిపొయ్యాయి. ఇటువంటి పనులు- అంటే దేవదాసీలవృత్తి చేయడం వల్ల దేవుడి ఆశిస్సులు లభిస్తాయని నమ్మేవారూ, సనాతన ధర్మాన్ని గౌరవించాలని అనుకునేవారు నిరభ్యంతరంగా వారి ఇంటి ఆడవారిని స్వచ్ఛందంగా దేవదాసీలుగా మార్చుకోవచ్చు, మాకు అభ్యంతరం లేదు అయితే మా నిమ్న వర్గాల మహిళ లంతా ఈ వృత్తిని తిరస్కరిస్తున్నాం!" - అని ముగించారు.

సనాతన ధర్మం గురించి మహో పన్యాసాలిచ్చిన వారి నోళ్లు మూతప డ్డాయి. దొంగకు తేలు కుట్టినట్టు కిక్కురుమనకుండా కూర్చున్నారు. అప్పుడు అసెంబ్లీ "దేవదాసీ నిర్మూలన చట్టాన్ని ఆమోదించింది.- ఆ తర్వాత వివిధ రూపాల్లో ఉన్న 'దేవదాసీ వ్యవస్థ' రద్దయింది. అప్పటి మద్రాసు రాష్ట్రంలో రాయలసీయ కోస్తాంధ్ర ప్రాంతాలు కలిసి ఉండేవి. కోస్తాంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో 'మాత మ్మ- జోగినీ' వ్యవస్థలు, మలబార్ ప్రాంతంలో ఉన్న 'నంగా'వ్యవస్థ: కన్నడ ప్రాంతంలోని 'బసివి' వ్యవస్థలు రద్దయ్యాయి. దేవదాసీ వ్యవస్థ ఒక్కో ప్రాంతంలో ఒక్కో పేరుతో పిలవబడేది. అవన్నీ దేవ దాసీ నిర్మూలనా చట్టంతో రద్దయ్యాయి. ఆ ఘనత పూర్తిగా ముత్తు లక్ష్మి రెడ్డికి దక్కుతుంది. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనా చట్టం కోసం అధికారికంగా అసెంబ్లీలో పోరాడిన డాక్టర్ ముత్తులక్ష్మి, స్వయంగా ఒక దేవదాసి కూతురు! ఒక దేవదాసి బిడ్డ దేవదాసీ వ్యవస్థను రద్దు చేయించడం ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకొవాల్సిన అంశం. ఆ జీవి తంలోని సాధక బాధకాలు ఆమె పిన్న వయసులోనే తెలుసుకున్నారు కాబట్టి, ఆ పరిధిలోంచి బయట పడాలని కష్ట పడి చదువుకుని డాక్టర్ అయ్యారు. పెరియార్ ఉద్యమాన్ని ఆసరాగా చేసుకుని అనేక ప్రతికూల పరిస్థితులను ఎదిరించి పోరాడి అసెంబ్లీకి వెళ్లారు.

సుందర రెడ్డిని వివాహం చేసుకుని సాధారణ జీవితం గడుపుతూనే, అసాధారణ ప్రతిభా పాటవాలతో వైద్య, సామాజిక, రాజకీయ రంగాలలో రాణించారు. ప్రపంచ ప్రఖ్యాత అడయార్ క్యాన్సర్ ఇనిస్టూట్‌కు ఈమే వ్యవస్థాపకురాలు. ఈ సంస్థకు - భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూను ఆహ్వానించి పునాదిరాయి వేయించారు. 18 జూన్ 1954న అది ప్రారంభ మైనప్పుడు దేశం లోనే అది రెండో క్యాన్సర్ ఆసుపత్రి అయ్యింది. ఇప్పుడది సంవత్సరానికి ఎనభైవేల మంది క్యాన్సర్ రోగులకు చికిత్స నందిస్తోంది. డాక్టర్ ముత్తులక్ష్మి 'స్త్రీ ధర్మ' పత్రికకు సంపాదకత్వం వహిస్తూ తమిళ భాషా సాహిత్యాలకు కూడా గణనీయమైన సేవలందించారు. మరో వైపు వుమెన్స్ ఇండియన్ అసోసియేషన్ (WIA) కు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా పనిచేస్తూ ఆల్ ఇండియా వుమెన్స్ కాన్ఫరెన్స్ (AIWC) పత్రిక 'రోషిని'కి సంపాదకత్వం వహించారు.

30 జూలై 1886-22 జూలై 1968 మధ్య కాలంలో 82 ఏండ్లు జీవించిన ముత్తులక్ష్మి, బ్రిటీష్ ఇండియా మద్రాస్ రాష్ట్రంలోని పుదుక్కొటై జిల్లా తిరుకోకర్నం గ్రామంలో జన్మించారు. ఆడపిల్లల చదువుకు తీవ్రమైన ఆంక్షలున్న ఆ కాలంలో మద్రాస్ మెడికల్ కాలేజి నుండి 1912లో వైద్యశాస్త్ర పట్టా సాధించారు. ఉన్నత విద్యకోసం ఆమె ఇంగ్లాండు వెళ్లారు. కానీ, WIA వుమెన్స్ ఇండియన్ అసోసియేషన్ వారి ఒత్తిడి మేరకు తన బంగారు భవిష్యత్ ద్వారాలు మూసేసుకుని వచ్చి, మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో చేరారు. అక్కడ ఏకగ్రీవంగా డిప్యూటీ ప్రెసిడెంట్‌గా ఎన్నికై బాధ్యతలు నిర్వహించారు. దాంతో మహిళా హక్కుల కోసం పోరాడే ఒక ఉద్యమకారిణి అసెంబ్లీ వ్యవస్థలో ప్రవేశించినట్టైంది. ఆ రకంగా ఆమె పేరు అనేక విషయాలలో ప్రథమ స్థానంలో నమోదయ్యింది. ఇప్పటికీ అవన్నీ రికార్డులుగానే ఉండిపోయాయి.



ముత్తులక్ష్మీ రెడ్డి దేశంలో ప్రప్రథమంగా పురుషుల కళాశాలలో ప్రవేశం సాధించిన తొలి మహిళ. మామూలు ఎకడమిక్ డిగ్రీ కళాశాలలో కాకుండా వృత్తికి సంబంధించిన మెడికల్ కళాశాలలో ప్రవేశం సాధించడం ఆ రోజుల్లో (1907) చాలా గొప్ప విషయం. అందుకే ఆమె తొలి మహిళా హౌస్ సర్జన్. దేశంలో తొలి మహిళా డాక్టర్ కాగలిగారు. అలాగే నాటి బ్రిటీష్ ఇండియాలో ఆమె తొలి మహిళా లెజిస్లేటర్ సోషల్ వెల్ఫేర్ అడ్వయిజరీ బోర్డుకు తొలి మహిళా లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు తొలి డిప్యూటీ ప్రెసిడెంట్ మద్రాస్ కార్పోరేషన్‌లో తొలి మహిళ కాగలిగారు. వీటన్నిటితో పాటు 1953లో 'అవ్వయ్ హోమ్' (అవ్వయ్ ఇల్లమ్)కు రూప కల్పన చేసి ఆ విషయంలో కూడా తొలి మహిళగా నిలిచారు. ఆడపిల్లల్ని మోసపూరితంగా ఇతర ప్రాంతాలకు తరలించి వేశ్యావృత్తిలోకి దింపడాన్ని ఆపడంలో ఆమె నెలకొల్పిన హోమ్ ప్రముఖ పాత్ర పోషించింది.

ముత్తులక్ష్మీ రెడ్డి దేశంలో ప్రప్రథమంగా పురుషుల కళాశాలలో ప్రవేశం సాధించిన తొలి మహిళ. మామూలు ఎకడమిక్ డిగ్రీ కళాశాలలో కాకుండా వృత్తికి సంబంధించిన మెడికల్ కళాశాలలో ప్రవేశం సాధించడం ఆ రోజుల్లో (1907) చాలా గొప్ప విషయం. అందుకే ఆమె తొలి మహిళా హౌస్ సర్జన్. దేశంలో తొలి మహిళా డాక్టర్ కాగలిగారు. అలాగే నాటి బ్రిటీష్ ఇండియాలో ఆమె తొలి మహిళా లెజిస్లేటర్ సోషల్ వెల్ఫేర్ అడ్వయిజరీ బోర్డుకు తొలి మహిళా లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు తొలి డిప్యూటీ ప్రెసిడెంట్ మద్రాస్ కార్పోరేషన్‌లో తొలి మహిళ కాగలిగారు. వీటన్నిటితో పాటు 1953లో 'అవ్వయ్ హోమ్' (అవ్వయ్ ఇల్లమ్)కు రూప కల్పన చేసి ఆ విషయంలో కూడా తొలి మహిళగా నిలిచారు. ఆడపిల్లల్ని మోసపూరితంగా ఇతర ప్రాంతాలకు తరలించి వేశ్యావృత్తిలోకి దింపడాన్ని ఆపడంలో ఆమె నెలకొల్పిన హోమ్ ప్రముఖపాత్ర పోషించింది. అలాంటి బాలికలకు, యువతులకు, ఆశ్రయం కల్పించి, విద్య నందించి, స్వతంత్రంగా జీవనం గడిపే విధంగా తీర్చిదిద్దేవారు. ముఖ్యంగా ముస్లిం హరిజన బాలికలకు స్కాలర్‌షిప్‌లు అందించి మరింతగా ప్రోత్సహించేవారు.

ముత్తులక్ష్మి తల్లి చంద్రమ్మాళ్ నిమ్న వర్గానికి చెందిన తమిళ స్త్రీ తండ్రి యస్. నారాయణ సామి ఉన్నత వర్గానికి చెందిన అయ్యర్. అభ్యుదయ భావాలు గల నారాయణసామి తన కుటుంబాన్ని, బంధు వర్గాన్ని ఎదిరించి దేవదాసి అయిన చంద్రమ్మాళ్‌ను పెండ్లి చేసుకున్నాడు. ఒక మహోన్నతమైన మానవీయ విలువను నిలిపినందుకు ఆయన బంధు వర్గం ఆయనను దూరం పెట్టింది. ఆయన అందుకు బాధపడలేదు. వీరిద్దరికీ కలిగిన కూతురే ముత్తులక్ష్మి. తండ్రి నుండి అభ్యుదయ భావాలు పుణికి పుచ్చుకుని పెరిగింది.కూతురు ఆలోచనలు పసిగట్టిన తండ్రి నారాయణసామి కూతురిని విద్యావంతురాలుగా, మానవతామూర్తిగా చూడాలనుకున్నాడు. అందుకే ఆమెను స్కూలుకు పంపడం ప్రారంభించాడు. ఆ రోజుల్లో అదొక సాహసోపేతమైన చర్య. ఆమె ఒక ఉపాధ్యాయురాలై బాలికలకు విద్యనందించాలని తండ్రి నారాయణసామి ఆశించాడు. కానీ, ఆమె అంతకన్నా ఉన్నతంగా ఎదిగి, అనేక సంస్కరణలకు కారణమైంది.

యుక్త వయసు రాగానే పెండ్లి చేసి పంపడం ఆనాటి ఆచారం. కానీ, ముతులక్ష్మి స్వంత నిర్ణయాలు తీసుకోగల స్థాయికి చేరుకుంది. అందుకే ఉన్నత విద్యకోసం ఆరాటపడింది. మెట్రిక్యులేషన్ పూర్తి కాగానే అక్కడి మహారాజా కళాశాలలో ప్రవేశం కోసం అర్జీ పెట్టుకుంది. అమ్మాయి కళాశాలలో ప్రవేశిస్తే అబ్బాయిలంతా ఆమె ఆకర్షణలో పడిపోతారని. వారి చదువు చెడిపోతుందని ఆ కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున వ్యతిరేకించారు. ఆ ప్రాంతం పాడుకొట్టై మహారాజుకు అది అనవసరమైన రాద్ధాంతమని అనిపించింది. ఆయన వ్యతిరేకతల్ని పట్టించుకోకుండా ముత్తులక్ష్మికి ప్రవేశం కల్పించారు. పైగా ఆమె సాహసానికి మెచ్చి స్కాలర్‌షిప్ కూడా ప్రకటించాడు. ఆ రకంగా ఆమెకు ఎదురైన అడ్డంకులు తొలగిపోయాయి. ఉన్నత విద్యకు ద్వారాలు తెరుచుకున్నాయి.


1914లో ముత్తులక్ష్మి తన ఇరవై ఎనిమిదవయేట 1872 నేటివ్ మ్యారేజ్ ఆక్ట్ ప్రకారం సుందరరెడ్డిని పెండ్లి చేసుకున్నారు. తనను జీవిత భాగస్వామిగా సమాన స్థాయిలో గౌరవిస్తానని, తన నిర్ణయాలు తను తీసుకునే స్వేచ్ఛ ఉండాలన్న హామీ కాబోయే భర్త నుండి తీసుకున్న తర్వాతనే ఆమె సుందరరెడ్డితో వివాహానికి ఒప్పుకున్నారు. అలా పెండ్లి తర్వాత ఆమె పేరుకు రెడ్డి అనే పదం జతకూడింది. వారికి ఇద్దరు కొడుకులు పుట్టారు. ఒకరు డాక్టర్ కృష్ణమూర్తి, మరోకరు రామ్మోహన్. తమిళ సినిమా నటుడు జెమిని గణేషన్ ముత్తులక్ష్మికి అల్లుడు. తోడబుట్టిన సోదరి క్యాన్సర్‌తో చనిపోవడంతో ఒక డాక్టరుగా ఆమె క్యాన్సర్ ఆసుపత్రిని ప్రారంభించగలిగారు. అంతేకాదు, మహిళలకు, పిల్లలకు ప్రత్యేకంగా ఆసుపత్రులుండాలన్నది ఆమె ఆలోచన-అందువల్ల మెటర్నిటీ, చిల్డ్రన్ హాస్పిటల్ కాన్సెప్ట్ ఆమెదే అయ్యింది. 1926లో ప్యారిస్‌లో జరిగిన వుమెన్స్ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. లెజిస్లేటర్‌గా తన అనుభవాలు, ఆలోచనలు ఆమె "మై ఎక్స్‌పీరియన్స్ ఏజ్ ఎ లెజిస్లేటర్" పేరుతో 1930లో గ్రంథస్థం చేశారు. 1947లో ఎర్రకోట మీద ఆవిష్కరించిన తొలి భారతీయ పతాకంపై దేశంలో ముఖ్యమైన వారి పేర్లు రాశారు. అందులో ముత్తులక్ష్మి పేరు కూడా ఉంది. గాంధీజీ, అనిబిసెంట్, సరోజినీనాయుడు వంటి దేశనాయకులతో ఈమెకు సన్నిహిత సంబంధాలుండేవి. బహుముఖీనమైన ప్రతిభలో అనేక రంగాలలో కృషి చేస్తూ దేశసేవ చేసిన ముత్తులక్ష్మి కృషిని భారత ప్రభుత్వం గుర్తించి 1956లో పద్మ భూషణ్ ప్రకటించింది.

సుందర రెడ్డిని వివాహం చేసుకుని సాధారణ జీవితం గడుపుతూనే, అసాధారణ ప్రతిభా పాటవాలతో వైద్య, సామాజిక, రాజకీయ రంగాలలో రాణించారు. ప్రపంచ ప్రఖ్యాత అడయార్ క్యాన్సర్ ఇనిస్టూట్‌కు ఈమే వ్యవస్థాపకురాలు. ఈ సంస్థకు - భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూను ఆహ్వానించి పునాదిరాయి వేయించారు. 18 జూన్ 1954న అది ప్రారంభ మైనప్పుడు దేశంలోనే అది రెండో క్యాన్సర్ ఆసుపత్రి అయ్యింది. ఇప్పుడది సంవత్సరానికి ఎనభైవేల మంది క్యాన్సర్ రోగులకు చికిత్స నందిస్తోంది. డాక్టర్ ముత్తులక్ష్మి 'స్త్రీ ధర్మ' పత్రికకు సంపాదకత్వం వహిస్తూ తమిళ భాషా సాహిత్యాలకు కూడా గణనీయమైన సేవలందించారు. మరోవైపు వుమెన్స్ ఇండియన్ అసోసియేషన్ (WIA) కు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా పనిచేస్తూ ఆల్ ఇండియా వుమెన్స్ కాన్ఫరెన్స్ (AIWC) పత్రిక 'రోషిని'కి సంపాదకత్వం వహించారు.

- కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్ర వేత్త
(మెల్బోర్న్ నుంచి)

'మార్చి-8 మహిళలకు స్ఫూర్తి కావాలి'

"76 ఏండ్ల అజాది అమృత్ మహోత్సవంలో ఆమె మరణించింది.
అయినా ఆమె మానం నుండి రక్తం స్రవిస్తూనే ఉంది.
కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా...అత్యాచారాలకు గురైన శవాలు ఎందుకో ఈ మట్టిలో ఇంకటం లేదు....
మనువాదం, ఫాసిజం, పితృస్వామ్యం దేశంలో నలుదిశలూ ఊరేగుతున్నాయి.
ఆమె మాన ప్రాణాలు ఉక్కు పాదాల కింద నలుగుతూనే ఉన్నాయి"-



అరుణ
9705450705

"ముండ్లపొదల్లో ఓ ఆడశిశువు... చెత్త కుండీల్లో మరో ఆడ శిశువు.. ఇద్దరు అప్పుడే భూమ్మీద పడిన పసికూనలు" ఇలాంటి వార్తలు నిత్యం వస్తుంటాయి. 1910 నుంచి మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు వస్తున్నాయి... పోతున్నాయి... కానీ మహిళల సామాజిక స్థితిగతుల్లో మార్పు రావటం లేదు. ఈ పరిస్థితిలో ఈ అజాదీ ఎవరిది? ఈ ఉత్సవాలు ఎవరివి? అన్న ప్రశ్న వస్తుంది. రోజురోజుకూ స్త్రీలపై హింస రకరకాల రూపంలో పెరిగిపోతూ ఉంది. ఇలా ఎందుకు జరుగుతోంది..? ముందుతరాల వారికి హింసలేని సమాజాన్ని అందించలేమా? ఆకాశంలో సగమైన స్త్రీల శ్రమ ఉత్పత్తిలో సగానికి తక్కువేమి కాదు...కానీ కడుపులో బిడ్డను కనాలన్నా, తాను ఏమి చదవాలి, ఎంతవరకు చదువుకోవాలి, ఎలా జీవించాలనే విషయాలలో నిర్ణయించుకొనే స్వేచ్ఛ మాత్రం స్త్రీకి లేదు. స్త్రీ నడక, నడత చివరకు నవ్వుపై కూడా ఆంక్షలు విధించారు. ఇలా స్త్రీలంటే చిన్నచూపు, వివక్ష, స్త్రీ ఎప్పుడు మగవాడి కను సన్నల్లో జీవించాలి. చిన్నప్పుడు తండ్రి, పెళ్ళి తర్వాత భర్త, ముసలితనంలో కొడుకుల ఆధీనంలో జీవించాలి. ఇలా స్త్రీని బందీని చేయటం ఈ సమాజం మొదటి నేరం. ఇక ఘనమైన మన చరిత్ర, సంస్కృతిలో కూడ "కార్యేషుదాసి, కరణేషు మంత్రి, భోజ్యేషు మాత, శయనేషు రంభా" అంటూ స్త్రీని పురు షునికి సొంత ఆస్తిగా మలిచారు. ఇలా భూస్వామ్య, పితృ స్వామిక సంస్కృతిని వ్యవస్థీకృతం చేశారు. ఈ పరిస్థితి మారాలి. స్త్రీని కనీసం మనిషిగా చూసి గౌరవించే ఒక మానవీయ సమాజాన్ని నిర్మించే కృషి అందరూ చేయాలి.

అమలుకు నోచుకోని చట్టాల కారణంగా స్త్రీలపై కుటుంబ, లైంగిక హింస, రాజ్యహింస రోజురోజుకూ పెరిగిపోతోంది. 1956, 1986 లలో చేయబడ్డ హిందూ వారసత్వ చట్టం ప్రకారం ఆడ, మగ తేడాలేకుండా ఆస్తిలో సమాన హక్కు ఇవ్వబడింది. కానీ భూస్వామిక పితృస్వామ్య వ్యవస్థలో ఏ కుటుంబం మహిళలకు ఆస్తిలో సమానవాటా ఇవ్వటంలేదు. 1961 వరకట్న నిషేధచట్టం చేసినప్పటికీ, వరకట్నం గౌరవంగా అమలు చేయబడుతూ ఉంది. పెండ్లి పేరుతో జరిగే తంతూ ఫక్తు వ్యాపారంగా మారి మహిళల పట్ల శాపమైంది. ఈ దురాచారానికి ఎంతోమంది స్త్రీలు బలైపోతున్నారు. ఈ దురాచారం కారణంగా ఆడశిశువుల భ్రూణ హత్యలు జరిగి, ఆడపిల్లలను గర్భంలోనే చంపుతున్నారు. ఫలితంగా దేశంలో స్త్రీల జనాభా తగ్గిపోయి, పెండ్లికాని ప్రసాద్‌లు పెరిగిపోతున్నారు. ప్రకృతికి విరుద్ధమైన ఈ చర్యను నిలువరించటానికి 1994 గర్భస్థ శిశువు పరీక్షల నియంత్రణ చట్టం చేయబడింది. అయిన భ్రూణ హత్యలు ఆగలేదు. ఏ డాక్టరు, తల్లిదండ్రులకు గాని శిక్షలు పడ్డ సందర్భమూ లేదు. కనీసం కేసులు కూడా రిజిస్టర్ కావటం లేదు. ఆడపిల్లలు లేకుండా కొత్త సహస్రాబ్దంలోకి మనం అడు గుపెట్టే సూచనలు కనిపిస్తున్నట్టు ఐక్యరాజ్య సమితి గణాం కాలు, విశ్లేషణలు చెబుతున్నాయి. ఇది ప్రమాదకరం. ప్రకృతి సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం. పరిస్థితి ఇలాగే కొన సాగితే రాబోయేతరం మూల్యం చెల్లించక తప్పదు. ప్రకృతిపరంగా మగపిల్లల కంటే ఆడపిల్లలు ఎక్కువ మంది బతుకుతారు, జన్యుపరంగా ఆడపిల్లలు బలంగా ఉండటమే దీనికి కారణం. భారతదేశంలో భ్రూణ హత్యల కారణంగా స్త్రీల జనాభా తగ్గిపోతూ ఉంది. అనేక దేశాలలో పురుషులకంటే స్త్రీల సంఖ్య అధికంగా ఉంది. చట్టాల అమలులో చిత్తశుద్ధి లేని కారణంగా ఆడపిండాలను గుర్తించి మొగ్గలోనే తుంచి వేస్తున్నారు. డయాగ్నస్టిక్ పరీక్షాకేంద్రాలు మృత పంజరాలుగా మారాయి. దీనికితోడు 1991 నుంచి దేశంలో ప్రపంచీకరణ దశ మొదలై పాశ్చాత్య విష సంస్కృతి పెచ్చరిల్లి, స్త్రీ శరీరం సరుకుగా, అంగడిబొమ్మగా, విలాస వస్తువుగా మార్చబడింది. ఫలితంగా స్త్రీలపై లైంగిక హింస పెరిగిపోయింది. ఈ విషసంస్కృతి కారణంగా మన దేశంలో ప్రతి గంటకు ఐదు గురిపై అత్యాచారాలు జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి.



బహుళజాతి కంపెనీలు తమ వస్తువులను ప్రచారం చేసుకొని, అమ్ముకొని, సొమ్ము చేసుకోవటం కోసం బుల్లితెరలో వస్తున్న ప్రోగ్రామ్స్, సీరియల్స్ ఆడవారినే విలన్లుగా చూపిస్తున్నారు. సినిమాల్లో హీరోయిన్ల పాత్ర అర్ధనగ్నంగా, ఆత్మగౌరవం లేనిదిగా చిత్రీకరిస్తున్నారు. హీరోలైతే జులాయిలుగా, అమ్మాయిలను వెంటబడి, వేధించటమే ప్రేమగా చూపిస్తున్నారు. చివరకు ఉపాధ్యాయులను కూడా వదలటం లేదు. దీని ప్రభావం నేటి యువతపై పడి మానవీయ సంబంధాలు దెబ్బతింటున్నాయి. పెరిగిన వస్తు వ్యామోహం, వినిమయం పాశ్చాత్య విష సంస్కృతి మూలంగా మొత్తం మానవ సంబంధాలు మార్కెట్ సంబంధాలుగా మారిపోయాయి. రకరకాల నేరాలు పెరిగి తుదకు విలువలు లేని సమాజం ఏర్పడింది. ఈ పరిస్థితిని నిలువరించాల్సిన పాలకులు బహుళజాతి సంస్థలకు, ధనికులకు అమ్ముడుపోయి బాధ్యతారహితంగా నడుచుకుంటున్నారు. మహిళల సమస్యలు చర్చించుకొని పరిష్కరించుకోటానికి చట్టసభలలో కనీసం స్త్రీలకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఏనాడు పార్లమెంట్‌లో మహిళా ప్రతినిధులు 11 శాతానికి మించిలేరు. గత యూపీఏ ప్రభుత్వం చట్టసభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ ఇస్తూమహిళా బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టింది. కానీ ఆమోదం మాత్రం పొందలేదు. ఒకవేళ పొందిన స్త్రీలు చట్టసభలకు ఎన్నికైతే పంచాయతీరాజ్ అనుభవమే పునరావృతం అవుతుంది. స్త్రీలు డమ్మీలుగా మిగిలిపోగలరు. స్త్రీలను ఇంటికే పరిమితంచేసే భూస్వామ్య భావజాలం నేడు రాజ్యమేలుతోంది. ఈ రకంగా మొదటి నుండి రాజకీయ పరమైన వివక్ష కొనసాగుతూనే ఉంది. తీవ్ర ప్రజా ఉద్యమం ఫలితంగా యూపీఏ ప్రభుత్వం ఆర్భాటంగా తీసుకొచ్చిన నిర్భయ చట్టం-2013 అమలులోకి వచ్చిన స్త్రీలమీద హింసారూపాలు అత్యాచారాలు పెరిగిపోతున్నాయే గాని తగ్గటం లేదు. పైపుచ్చు ఇప్పటీ బీజేపీ ప్రభుత్వం చర్యలు ఇందుకు వత్తాసు పలుకుతున్నాయి. బిల్కిస్‌బానో కేసులో శిక్షలు పడిన పదకొండుమంది ముద్దాయిలను 'అమృతోత్సవం' పేరిట వదిలివేయటం, ముద్దాయిలు హారతులందు కొని మరీ స్వాగత సత్కారాలు పొందటం జరిగింది. అలాగే యూపీలోని 'హత్రాస్'లో దళిత యువతిని సామూహికంగా అత్యాచారం చేసి తగుల పెట్టారు. కాశ్మీరులో ఆసిఫా అనే ముస్లిం పసి కూనను పవిత్ర దేవాలయంలో రోజుల తరబడి అత్యాచారం చేసి చంపిన ముద్దాయిలను అరెస్టు చేస్తే, అక్కడి బీజేపీ వారు నిందితులను విడుదల చేయాలని ఊరేగింపులు చేయటం లాంటి సంఘటనలతో సభ్యసమాజం నివ్వెరపోయి సిగ్గుపడింది. ఈ సంఘటనలు 'బేటి బచావ్' ప్రభుత్వ(బీజేపీ) అసలు రంగు బయటపెట్టింది.

సామాజిక పరిణామంలో మొదట స్త్రీలకు మంచి గౌరవం ఉండేది. మాతృస్వామిక వ్యవస్థే ఇందుకు ఉదాహరణ. ఆ తరువాత వ్యక్తిగత ఆస్తి, వర్గ సమాజం ఏర్పడ్డాక స్త్రీలకు ఆస్తిహక్కు లేకుండా పోయింది. దీంతో స్త్రీలకు విలువ పోయి వంటింటి కుందేలు అయిపోయింది. ఇదే నేటివరకు కొనసాగుతూ ఉంది. సరిగ్గా వివక్ష ఇక్కడే మొదలైంది. స్త్రీలను రెండురకాల బానిసలుగా మార్చి వేసింది వర్గ సమాజం.

సామాజిక పరిణామంలో మొదట స్త్రీలకు మంచి గౌరవం ఉండేది. మాతృస్వామిక వ్యవస్థే ఇందుకు ఉదాహరణ. ఆ తరు వాత వ్యక్తిగత ఆస్తి, వర్గ సమాజం ఏర్పడ్డాక స్త్రీలకు ఆస్తి హక్కు లేకుండా పోయింది. దీంతో స్త్రీలకు విలువ పోయి వంటింటి కుందేలు అయిపోయింది. ఇదే నేటివరకు కొనసాగుతూ ఉంది. సరిగ్గా వివక్ష ఇక్కడే మొదలైంది. స్త్రీలను రెండు రకాల బానిసలుగా మార్చి వేసింది వర్గ సమాజం. ఇంటి బయట జీతమొచ్చే బానిసగా, ఇంట్లో జీతం లేని బానిసగా చేసింది. స్త్రీలు శ్రమ చేయటం తప్ప వారికి ఆస్తిని కలిగి ఉండే హక్కు లేదు. ఇది స్త్రీలను పూర్తిగా బలహీనపరిచింది. అప్పటి నుండి నేటి వరకు స్త్రీలు అనేక రకాలుగా దోపిడీకి గురవుతున్నారు, కాబట్టి స్త్రీల దోపిడీకి, వివక్షకు మూలం పెట్టుబడిదారీ మార్కెట్ ఉత్పత్తి విధానం.ఆర్థిక అసమానతలతో కూడిన ఈ విధానం నశించాలి. అందుకు మరో స్వాతంత్ర్య పోరాటం జరగాలి. సోషలిస్ట్ వ్యవస్థలు ఏర్పడాలి. సోషలిస్ట్ వ్యవస్థలో సామాజిక ఉత్పత్తిలో శ్రమ విముక్తి జరిగి స్త్రీల భాగస్వామ్యం పెరిగి వారి విముక్తికి దారి తీస్తుంది. ఇదే స్త్రీ విముక్తికి, అన్ని సామాజిక సమస్యల పరిష్కారానికి మార్గం.

(నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం)

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
శుక్రవారం | మార్చి 08, 2024 | www.navatelangana.com

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనపై ఖమ్మంరూరల్ పోలీస్ స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళగూడెం గ్రామానికి చెందిన విజయ్(20), తన స్నేహితుడు వినయ్‌తో కలిసి బైక్‌పై బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి మంగళగూడెం వస్తున్నారు. మార్గమధ్యలో మండలంలోని పొన్నెకల్లు వద్ద ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో విజయ్ అక్కడికక్కడే మృతి చెందగా వినయ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. విజయ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వినయ్‌ను చికిత్స కోసం ఖమ్మంలోని ఓ ఆసుపత్రికి తీసుకెళ్లారు. సంఘటనపై మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేశ్ తెలిపారు.

రైతులకు నాణ్యమైన ఎరువులను అందించాలి

- దుకాణదారులపై కఠిన చర్యలు
- జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల

నవతెలంగాణ-ఎర్రుపాలెం



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ప్రైవేటు దుకాణాలలో రైతులకు కావలసిన అన్ని ఎరువులను అందుబాటులో ఉంచాలని, నాణ్యమైన ఎరువులు మాత్రమే విక్రయించాలని, వీటికి విరుద్ధంగా దుకాణాల యజమానుదారులు ప్రవర్తిస్తే అట్టి వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఖమ్మం జిల్లా వ్యవసాయాధికారి ముండ్లపాటి విజయనిర్మల హెచ్చరించారు. ఎర్రుపాలెంతో పాటు తక్కెళ్ళపాడు, మీనవోలు, అయ్యవారిగూడెం గ్రామాలలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ప్రైవేటు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్‌రెడ్డితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయనిర్మల మాట్లాడుతూ రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను కొనుగోలు చేసేటప్పుడు ఆధార్ కార్డు తీసుకొని వచ్చి పిఓ మిషన్‌లో ఆధార్ నెంబర్‌ని నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు ధాత్రి, బాలకృష్ణ, శ్రీ కాంత్, సహకార సంఘాల సీఈవోలు దుకాణదారులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు యోధుడు 'మోరంపూడి'

- ఆయన ఆశయాలను సాధించడమే మనమిచ్చే ఘన నివాళి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని
- అంతిమయాత్రలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సీపీఐ(ఎం) నేతలు
- మమత వైద్యశాలకు భౌతికకాయం...

నయనాలు ఖమ్మం నేత్రనిధికి

నవతెలంగాణ-సత్తుపల్లి



క్రమశిక్షణ, నిబద్ధతగల నిఖార్సైన కమ్యూనిస్టు యోధుడు సత్తుపల్లి సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు మోరంపూడి పుల్లారావు అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. ఆయన లేని లోటు సీపీఐ(ఎం)కి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సత్తుపల్లిలోని సిద్ధారం రోడ్డులో పుల్లారావు సంతాపసభ భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా సీపీఐ(ఎం) నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సంతాప సభలో పోతినేని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పీడిత ప్రజలకు ఆయన వెన్నుదన్నుగా నిలిచేవారన్నారు. పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని అస్సలు సహించేవారు కాదన్నారు. ఆర్థిక అవసరాల కోసం పార్టీ పిలుపిస్తే ముందుగా ఆయనే పార్టీకి నిధులు సమకూర్చేవారన్నారు. అనేక భూపోరాటాలు, కార్మిక, కర్షక, అసంఘటిత రంగ కార్మికుల పక్షాన ఉద్యమాలు చేసేవారన్నారు. ఈ క్రమంలోనే ఎన్ని నిర్బంధాలు ఎదురైనా, కేసులు బనాయించినా వెనకడుగు వేయకుండా నమ్ముకున్న సిద్ధాంతానికి నూరుశాతం న్యాయం చేసిన కరుడుగట్టిన కమ్యూనిస్టు పుల్లారావు అని పోతినేని కొనియాడారు. సీపీఐ(ఎం) ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, ఎర్రా శ్రీకాంత్, మచ్చా వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, నర్సారెడ్డి, బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి, బొంతు రాంబాబు, మన్నేపల్లి సుబ్బారావు మాట్లాడుతూ పుల్లారావుతో వారికున్న అనుబంధాన్ని పంచుకున్నారు. రాజీవ్‌గాంధీ హత్యోదంతం సమయంలో కాంగ్రెస్ శ్రేణులు పుల్లారావు ఇంటిపై దాడిచేసి ఆస్తినష్టం కలిగించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఆయన ఆశయాలను సాధించడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని వక్తలు ముక్త కంఠంతో నినదించారు. ఈ సంతాప సభలో నాయకులు కల్యాణం వెంకటేశ్వరరావు, వై విక్రం, మాదినేని రమేష్, మోరంపూడి పాండురంగారావు, జాజిరి శ్రీనివాస్, రావుల రాజబాబు, కొలికపోగు సర్వేశ్వరరావు, సత్యనారాయణరెడ్డి, దొడ్డా లక్ష్మీనారాయణ, పిట్టల అర్జున్, సింగరేణి సీఐటీయూ నాయకులు కూకట్ల శంకర్, మాచర్ల గోపాల్, ఐద్వా నాయకురాళ్లు జాజిరి జ్యోతి, తన్నీరు కృష్ణవేణి, పకీరమ్మ, సీపీఐ(ఎంఎల్), సీపీఐ నాయకులు కూకలకుంట రవి, తాటి వెంకటేశ్వరరావు, దండు ఆదినారాయణ పాల్గొన్నారు.

అంతిమయాత్రలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సీపీఐ(ఎం) నేతలు

సత్తుపల్లి సీనియర్ సీపీఐ(ఎం) నాయకుడు మోరంపూడి పుల్లారావు అంతిమయాత్రలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు తరలి వచ్చారు. ఈ అంతిమయాత్ర మృతుడు పుల్లారావు ఇంటినుంచి ప్రధాన రహదారి మీదుగా ప్రజా సంఘాల కార్యాలయం వరకు సాగింది.

భౌతికకాయం ఖమ్మం మమతకు... నయనాలు ఖమ్మం నేత్రనిధికి దానం

అంతిమయాత్ర అనంతరం పార్టీ కార్యాలయం నుంచి అంబులెన్స్‌లో పుల్లారావు మృతదేహాన్ని ఖమ్మం తరలించారు. ఖమ్మం వెళ్లాక ఆయన భౌతికకాయాన్ని మమత వైద్య కళాశాల విద్యార్థుల పరీక్షల కోసం అప్పగించగా నేత్రాలను ఖమ్మం నేత్రనిధి బాధ్యులు సేకరించుకున్నారు. జీవించినంత కాలం ప్రజల పక్షాన పోరాటం జరిపిన పుల్లారావు మరణించాక కూడా ఆయన మృతదేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించమని పదేండ్ల క్రితమే రాసివ్వగా ఇందుకు కుటుంబ సభ్యులు అంగీకారం తెలపడాన్ని పట్టణ ప్రజలు, సీపీఐ(ఎం) శ్రేణులు హర్షించడమే గాక కన్నీళ్ల పర్యంతమయ్యారు.

పుల్లారావు సంతాప సభలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

పుల్లారావు సంతాప సభలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. పుల్లారావుతో మట్టా కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఈ సభలో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పంచుకున్నారు. మా కుటుంబ సభ్యులు కూడా అవయవ దానం చేసేందుకు 10 యేండ్ల క్రితమే రాసిచ్చామన్నారు. ఈ నేపథ్యంలో రెండేండ్ల క్రితం మా అత్త డాక్టర్ మట్టా ఆరోగ్యమ్మ మరణించగా ఆమె నేత్రాలను దానం చేశామని ఈ సందర్భంగా తెలుపుతూ అందరూ కూడా అవయవ దానం చేసేందుకు ముందుగా రావాలని కోరారు. సంతాప సభకు ముందు ఎమ్మెల్యే పుల్లారావు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను సానుభూతిని తెలిపారు.



మోరంపూడి పుల్లారావు మరణం సీపీఐ(ఎం)కు తీరని లోటు

నివాళ్లర్పించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-ఖమ్మం

సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి టౌన్ పరిధిలో గల సిద్ధారం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మోరంపూడి పుల్లారావు అకాల మరణం, పార్టీకి తీరని లోటని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని మమతా కాలేజీకి పుల్లారావు పార్థీవదేహాన్ని అప్పజెప్పారు. మమతా కాలేజీలో పుల్లారావు మృతదేహన్ని సందర్శించిన తమ్మినేని పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లడుతూ పుల్లారావు యువజన ఉద్యమంలో 90 దశకంలో కీలక పాత్ర పోషిస్తూ యువజన సంఘం డివిజన్ కార్యదర్శిగా అంచలంచలుగా ఎదిగి సత్తుపల్లి పార్టీ డివిజన్ కార్యదర్శిగా పని చేశారని గుర్తు చేశారు. నిరంతరం ప్రజల మధ్యనే వుంటూ, పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సంఘాల నిర్మాణాన్ని చేపడుతూ ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల్లో ప్రజా సంఘాల నిర్మాణం ఏర్పాటులో మంచి కృషి చేశారని, ఆనాడు ఉన్న భూస్వాములకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాల సమయంలో పార్టీపై నిర్బంధాలు ఉన్న కాలంలో అనేక సమస్యలు ఎదుర్కొంటూ, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన మహెూన్నత వ్యక్తిగా కమ్యూనిస్ట్ ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా పుల్లారావు నిలిచిపోతారని కొనియాడారు.

మోరంపుడి పుల్లారావు మృతికి పార్టీ జిల్లా కమిటీ, నున్నా సంతాంపం

మోరంపుడి పుల్లారావు అకాల మరణం పార్టీకి, ప్రజాసంఘాలకు ముఖ్యంగా సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అన్నారు. పార్థివ దేహాన్ని మమత మెడికల్ కాలేజికి కుటుంబ సభ్యులు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మోరంపుడి పుల్లారావు మృతి పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆస్ట్రేలియా నుండి ఫోన్‌లో విచారం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

ఒకే కుటుంబంలో ఆరు ప్రభుత్వ కొలువులు

నవతెలంగాణ - బోనకల్





మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి అన్నా చెల్లెలు ఇంగ్లీష్ లెక్చరర్లుగా ఉద్యోగాలు సాధించారు. అన్న కోటపర్తి శ్రీకాంత్ ఆంగ్ల డిగ్రీ లెక్చరర్, జూనియర్ లెక్చరర్ ఆంగ్లం, టిజిటి ఆంగ్ల ఉపాధ్యాయ ఉద్యోగాలతో పాటుగా కేంద్ర ప్రభుత్వ కొలువైన ఏకలవ్య మోడల్ స్కూల్‌లో టిజిటి ఆంగ్ల ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సంపాదించి బోనకల్ మండలానికి గర్వ కారణంగా నిలిచారు. కాగా చెల్లెలు కోటపర్తి మహాలక్ష్మి జూనియర్ లెక్చరర్ ఆంగ్లంతో పాటు టిజిటి ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సంపాదించారు. ఇటీవల గురుకుల ఫలితాలు విడుదల కాగా తమ ప్రతిభను చాటారు. చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన కోటపర్తి శ్రీనివాసరావు (బోనకల్ మాజీ ఆంధ్రభూమి విలేకరి), ఆండాలమ్మ దంపతుల కుమారుడు శ్రీకాంత్ కుమార్తె మహాలక్ష్మి. వీరిది అత్యంత నిరుపేద దళిత కుటుంబం. అయినప్పటికీ తమ పిల్లలను కష్టపడి చదివించారు. కుమార్తె, కుమారుడు ఇరువురు ఇంగ్లీష్ భాషపై ఆసక్తిగా ఉండటం గమనించి ఆ దిశగా ప్రోత్సహించారు. తల్లిదండ్రుల కష్టానికి ఫలితం దక్కాలని పట్టుదలతో శ్రీకాంత్, మహాలక్ష్మి చదివారు. తల్లిదండ్రుల కష్టానికి చివరకు ఫలితం దక్కేలా కుమార్తె, కుమారుడు విజయం సాధించారు. వీరివురి ప్రాథమిక విద్యాభ్యాసం మండల కేంద్రమైన బోనకల్‌లోనే కొనసాగింది. ఆ తర్వాత ఇరువురిది ఖమ్మం పట్టణంలోనే సాగింది. అన్న శ్రీకాంత్ కాకతీయ విశ్వ విద్యాలయ పరిధిలోని శీలం సిద్దరెడ్డి కళాశాలలో డిగ్రీ ఇంగ్లీష్ లిటరేచర్, పీజీ కర్ణాటక కేంద్ర విశ్వ విద్యాలయం, బీఈడీ, వెంకటాపురంలోని సెయింట్ ఆన్స్ కళాశాలలో పూర్తి చేశారు. చెల్లెలు మహాలక్ష్మి హైద్రాబాద్ నిజాం కళాశాల, బేగంపేట్ ఉమెన్స్ కళాశాల, బీఈడీలో డిగ్రీ, పీజీ పట్టాలు పొందారు. కాగా ఇరువురు ఆంగ్లంలోనే లెక్చరర్ ఉద్యోగాలు సాధించడం విశేషం. పిల్లల చదువు కోసం కొన్నేళ్ల క్రితం ఖమ్మం వెళ్లారు. ఖమ్మంలో కూడా కోటపర్తి శ్రీనివాసరావు పలు పత్రికలలో విలేకరిగా పనిచేస్తూ పిల్లలను చదివించారు. తాము పడిన కష్టానికి ఫలితం దక్కిందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మోడల్ స్కూల్‌లో బాలికా సాధికార సంఘం ప్రారంభం

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్ నందు బుధవారం బాలికా సాధికార సంఘం (గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్)ను ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షులుగా ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్, కన్వీనర్‌గా మహిళా ఉపాధ్యాయురాలు కే.అర్చన, సభ్యులుగా వైస్‌ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, మనితకుమారి, భానుచంద్రిక వ్యవహరించనున్నారు. క్లబ్ ప్రారంభ కార్యక్రమంలో కారేపల్లి పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ టీ.శ్రేష్ఠ కౌమారదశలో బాలికలలో వచ్చే మార్పులు, పరిశుభ్రత, పౌష్టికాహారం గురించి వివరించారు. బాలికలలో నెలకొన్న భయాలు, ఆందోళనలు తొలగించటానికి వారిని మానసికంగా, శరీరకంగా దృఢపర్చటానికి ఈ క్లబ్ ఎంతో ద్రోహదం చేస్తుందన్నారు.

నేటి నుంచి కోటిలింగాల జాతర

- భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు

కల్పిస్తున్నాం : ఆలయ చైర్మన్ చీమల కృష్ణ

నవతెలంగాణ-కారేపల్లి



ఇల్లందు - సింగరేణి ప్రాంతంలో కోటమైసమ్మ తర్వాత అతిపెద్ద జాతర కోటిలింగాల జాతర. ప్రతి ఏడాది శివరాత్రిరోజు ప్రారంభమై మూడు రోజులు నిరాటంకం జరిగే ఈ జాతరకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సింగరేణి మండలం పోలంపల్లి సమీపంలోని కోటిలింగాల్లో శివరాత్రి సందర్భంగా ఆదివాసీ గిరిజనుల ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి మూడు రోజులు జాతర జరుగనుంది. ప్రతి ఏడాది కోటిలింగాలలో జరుగు జాతరకు చుట్టుపక్కల జిల్లాల నుండి వేలాది మంది భక్తుల రాకతో ఆప్రాంతం శివనామస్మరణలతో మారుమోగిపోతుంది. కోటిలింగాల ఏరు వద్ద కాకతీయుల కాలం నుండి శివుడు స్వయంభుడుగా వెలిశారు. ఈప్రాంతంలో జలం భూమి నుండి పైకి ఉబికి వస్తుండటం ఆ నీటి కోసం భక్తులు పోటీపడితుంటారు. ఆలయ ప్రాంగణంలో గజంతో కూడిన శివలింగం, 108 శివలింగాలు, నాగేంద్రుడు, సాలేపురుగు, భక్తకన్నప్ప శివలింగానికి పూజలు చేస్తున్న వంటి ఆకృతులు దాతల సహకారంతో ప్రతిష్ఠించి ఆలయ విశిష్టతను ఇనుమడింపజేశారు.

ఆదివాసీల ఆధ్వర్యంలో జాతర నిర్వహణ

కోటిలింగాల జాతరను పోలంపల్లి ప్రాంతానికి చెందిన ఆదివాసి గిరిజనులు నిర్వహించటం అనవాయితీ. ఆదివాసిల స్థలంలో ఈ దేవాలయం ఉండటంతో వారి ఆధ్వర్యంలో ఆదివాసీలు కమిటీ సభ్యులుగా ఉండి జాతర ఏర్పాట్లు చూస్తుంటారు. మూడు రోజుల పాటు జరిగే ఈ జాతరకు ఆలయ కమిటీ భక్తులు క్యూలో నిల్చోవటానికి చలువ పందిళు వేశారు. భక్తుల స్నానాలకు ఏరు నుండి నీటి సరఫరాకు మోటర్లకు బిగించారు. లైట్లను ఏర్పాటు చేశారు.

జాతరను ప్రభుత్వ శాఖలు పట్టించుకునేనా?

ఆదివాసీల ఆధ్వర్యంలో మూడురోజుల పాటు జరిగే కోటిలింగాల జాతరను ప్రభుత్వ శాఖలు పట్టించుకోక పోవటం విచారకరం. జాతరకు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టే ప్రభుత్వం గిరిజనుల ఆధ్వర్యంలో నడిచే జాతర పట్ల చిన్నచూపుచూపు ఉందని విమర్శ ఉంది. కనీసం జాతరకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలైన తాగునీరు. స్నాన ఘట్టాల ఏర్పాటు లేక భక్తులు ఇబ్బందులతోనే దేవుడి దర్శించుకునే స్థితి ఇక్కడ కనిపిస్తుంది. జాతరలు కేవలం పోలీసులు శాఖ, వైద్య శాఖ తప్ప ఇతర శాఖలు పట్టనట్లు వ్యవహరిస్తుంటాయని భక్తులు ఆరోపిస్తున్నారు. ఈసారి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ జాతరలో సౌకర్యాల కల్పనకు సింగరేణి సంస్థ చొరవ చూపాలని సింగరేణి కాలరీస్ సంస్థ విద్యుత్ లైట్లు, త్రాగునీటి సౌకర్యాల కల్పించాలని కోరారు. కారేపల్లి, కామేపల్లి మండలాలకు చెందిన భక్తులు కోటిలింగాలకు వెళ్లటానికి పేరుపల్లి-పోలంపల్లి రహదారి మీదిగా ఆలయ సమీపంలో కోటిలింగాల వాగు దాటి జాతరకు చేరుకోవాలి. ఈ వాగుపై బ్రిడ్జీ లేక పోవటంతో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని శాశ్వత ప్రాదిపదికన సింగరేణి కాలరీస్ సంస్థ బ్రిడ్జి నిర్మాణం చేయటానికి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సింగరేణి కాలరీస్‌ను ఒప్పించారు.

భక్తులకు కనీస వసతులు కల్పిస్తున్నాం
: ఆలయ చైర్మన్ చీమల కృష్ణ

కోటిలింగాల జాతరకు వచ్చే భక్తులకు కనీస వసతులు కల్పిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ మోకాళ్ల కాంతారావు తెలిపారు. తాగునీటి అవసరాలు తీర్చటానికి మంచినీటి ట్యాపులు, స్నానాలకు కోటిలింగాల ఏరు నుండి మోటర్లు పెట్టినాం. ఇల్లందు మున్సిపాలిటీ వారి సహకారంతో జాతర ప్రాంతంలో లైట్లు ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ఆలయం సమీపంలోని బావుల వద్ద మోటర్ల పెట్టి భక్తుల స్నానాలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- 11న చలో కలెక్టరేట్ : సీఐటీయూ

నవతెలంగాణ-కారేపల్లి

మధ్యాహ్న భోజన పథకం అమలులో సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటియు ఆధ్వర్యంలో గురువారం ఎంఆర్‌సీలో వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్లకు రావల్సిన బిల్లులు చెల్లింపులో జాప్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని, గౌరవ వేతనం, గుడ్ల బడ్జెట్ విడుదలలో జాప్యంతో అప్పుల పాలవుతున్నట్లు వారు వినతిలో తెలిపారు. మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలపై ఈనెల 11న ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దానిని జయప్రదం చేయాలని మధ్యాహ్న భోజన వర్కర్ల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మేకల స్వరూపరాణి, ఎం.మంగతాయిలు కోరారు.ఈ కార్యక్రమంలో నాయకురాలు కే.లత తదితరులు పాల్గొన్నారు.

ప్రాణ సంకటంగా 'సైలో' బంకర్

- కాలనీని ఆవరిస్తున్న బొగ్గు దూళి రేణువులు
- శ్వాసకోస వ్యాధులతో ఊపిరందక బాధితులు గిలగిల
- ఏ ఇంట్లో చూసినా విషజ్వర పీడితుల దర్శనం
- స్పందించిన ఎమ్మెల్యే రాగమయి
- గ్రామంలో వైద్య శిబిరానికి ఆదేశం

నవతెలంగాణ-సత్తుపల్లి




అక్కడి ప్రజలకు శాపమో ఏమోగాని సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన ఆ యూనిట్ వారికి ప్రాణ సంకటంగా మారింది. బొగ్గు నుంచి వచ్చే దుమ్మూధూళి రేణువులు ఆ కాలనీని ఆవరిస్తోంది. ఈ పరిస్థితి సత్తుపల్లి మండలం కిష్టారంలోని అంబేద్కర్‌నగర్ నెలకొని ఉంది. వివరాల్లోకి వెళ్తే... సింగరేణి సంస్థ బొగ్గును రైలుమార్గం ద్వారా తరలించేందుకు ఏర్పాటు చేసిన సైలో బంకర్ అక్కడి ప్రజలకు పలు ఆరోగ్య సమస్యలు తెచ్చి పెడుతోంది. బొగ్గును వ్యాగన్లలో నింపేందుకు అంబేద్కర్‌నగర్‌కు అతి సమీపంలో ఏర్పాటు చేసిన సైలో బంకర్ వ్యాగన్లలో బొగ్గును నింపుతున్న క్రమంలో బొగ్గు నుంచి వచ్చే దుమ్మూ, దూళి రేణువులు కాలనీపై విరజిమ్మి పడుతున్నాయి. దీంతో ఆ దుమ్ము రేణువులు పీలుస్తున్న ప్రజలకు పలు ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అనేకమంది శ్వాసకోస వ్యాధుల బారినపడి ఆసుపత్రుల పాలవుతున్నారు. అంతుచిక్కని విష జ్వరాలు సోకి ప్రజలు విలవిల లాడుతున్నారు. శ్వాసకోస వ్యాధులు సోకిన బాధితులు ఊపిరందక గిలగిలలాడుతున్నారు. అంబేద్కర్‌నగర్‌లో సుమారుగా 300 కుటుంబాలు ఉండగా 200మందికి పైగా వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. సైలో బంకర్ నుంచి వస్తున్న ఇబ్బందులను సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకునే పరిస్థితి లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు 20మందికి పైగా జ్వరాల బారిన పడుతున్నారని కాలనీ వాసులు చెబుతున్నారు. కొంతమందికి పరిస్థితి విషమించిన సందర్భాల్లో జ్వర పీడితులను ఉన్న పళంగా ఎత్తుకొని వెళ్తున్న దృశ్యాలు అనేకం కళ్లముందు నిత్యం కనపడుతున్నాయి.

స్పందించిన ఎమ్మెల్యే... కాలనీలో వైద్య శిబిరం ఏర్పాటుకు ఆదేశం

కాలనీలో ప్రతి కుటుంబంలో జ్వర పీడితులు ఉన్న నేపథ్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పందించారు. తక్షణమే అంబేద్కర్‌నగర్‌లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయమని మండల వైద్యాధికారి అవినాశ్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల వైద్యశాఖ ఆధ్వర్యంలో గురువారం కాలనీలో వైద్య శిబిరాన్ని నిర్వహించి అక్కడి ప్రజలకు వైద్య సేవలు అందించారు.





విశ్వగమన చోదక శక్తి మేమే...

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

తమ తమ జీవితాల్లో తాము ఇంతవరకు ఎదుర్కొన్న వివిధ కఠిన పరిస్థితులపై తాము సాగించాలనుకుంటున్న పోరాటానికి ఇచ్చిన అక్షర రూపమే "మహారాజ్ఞి". మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రియదర్శిని విద్యార్థినులు, అధ్యాపకులు, విద్యాసంస్థల అకడమిక్ డైరక్టర్ ప్రముఖ కవి రచయిత అట్లూరి వెంకటరమణ సంపాదకత్వంలో వెలువడిన ఈ ప్రత్యేక సంచికను గురువారం ఆవిష్కరించారు. కుటుంబ బంధాలలో వస్తున్న అవాంఛనీయమైన మార్పులు, అర్థం పర్థం లేని కథలతో టీవీ సీరియల్స్‌లో స్త్రీలను శత్రువులుగా చూపించే పరిస్థితిపై తీవ్ర నిరసనతో విద్యార్థులు సాగించిన అక్షర విస్ఫోటనమే ఈ మహారాజ్ఞి అన్నారు.

కష్టజీవుల హక్కుల కోసం పోరాడిన యోధులు వైకుంఠం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

పోతినేని సుదర్శన్‌రావు

నవతెలంగాణ - బోనకల్

ఆనాటి నిజాం నవాబుకు వ్యతిరేకంగా, కష్టజీవుల, ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప పోరాట యోధుడు మచ్చ వైకుంఠం అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు, ప్రముఖ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మచ్చ వైకుంఠం దశదినకర్మ బ్రాహ్మణపల్లిలో గురువారం జరిగింది. వైకుంఠం చిత్రపటానికి పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, బుక్య వీరభద్రం, బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, సిపిఎం సీనియర్ నాయకులు పారుపల్లి పూర్ణ చంద్రరావు తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మచ్చ వైకుంఠం నిజాం నవాబుకు వ్యతిరేకంగా సాగిన అనేక పోరాటాలలో చురుకైన పాత్ర నిర్వహించారన్నారు. ప్రధానంగా బ్రాహ్మణపల్లి గ్రామంలో పేదలకు భూ పంపిణీలో కీలకపాత్ర నిర్వహించారన్నారు. వైకుంఠ మృతి పార్టీకి తీరని లోటన్నారు. వైకుంఠం పోరాట స్ఫూర్తితో సిపిఎం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. 1964లో భారత కమ్యూనిస్టు పార్టీలో చీలిక అనంతరం సిపిఎంలో చేరాడన్నారు. ఆ రోజు నుంచి మృతి చెందే వరకు సిపిఎంలోనే ఉంటూ ప్రజా పోరాటాలు నిర్వహిం చారన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంగసాని రాఘవరావు, మందడపు రామారావు, చావా వెంకటేశ్వర రావు, మండలపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొని వైకుంఠం చిత్రపటానికి నివాళులర్పించారు.

వైరా పట్టణంలో భూ ఆక్రమణలు

నవతెలంగాణ-వైరా



వైరా పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ భూ ఆక్రమణలు సాగుతున్నాయి. వెడల్పాటి బజారులున్నా, విశాలమైన స్మశానం కనిపించినా, గ్రామకంఠం గుట్టలు అయినా చెరువు శిఖం, పూడిపోయిన ఎన్ఎస్‌పి పంట కాలువలు అయినా నిత్యం ఆక్రమణలు జరుగుతూనే ఉన్నాయి. అంతేగాక నాగార్జున సాగర్ కాలువలు తవ్వే నాడు వైరాలో సిబ్బంది కోసం నిర్మించిన క్వార్టర్స్‌ను సహితం ఆ శాఖకు ఏ సంబంధం లేని వ్యక్తుల చేతుల్లో ఇమిడిపోయినవి. చోటామోటా రాజకీయ నాయకుల చేతుల్లో ఆ క్వార్టర్లు ఉన్నవి. నిన్న గాక మొన్న చెరువు శిఖం కబ్జాకు గురైందని వార్తలు గుప్పుమనగా నీటి పారుదల శాఖ ఈఈ బాబురావు, డిఈ శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో వైరా, కొణిజర్ల మండలాల సర్వేయర్లు సర్వే నిర్వహించినా చెరువు శిఖం ఒక కొలిక్కి రాలేదు. చెరువు శిఖం ఆక్రమించి గృహ నిర్మాణం చేపట్టిన ఒక వ్యక్తి ఏకంగా నీటి పారుదల శాఖ డిఈ పైనే కోర్టులో కేసు వేశాడు. రాజకీయ పలుకు బడితో ఆక్రమణలకు దిగి అధికారుల హెచ్చ రికలను బేఖాతరు చేస్తున్నారు.

వైరా బస్టాండ్ వెనక జాతీయ రహదారిపై అత్యంత విలువైన స్థలంలో అంతస్తులు నిర్మిస్తున్నా నోటీసులిచ్చి చేతులు దులుపుకున్నారు తప్ప నిర్మాణాన్ని నిలువరించలేదు. కోర్టుల నుండి రక్షణ పొందే వరకూ చర్యలు తీసుకోవటంలో మునిసిపల్ అధికారులు చేష్టలుడిగి చూశారు ఈ లొసుగులను ఆసరా చేసుకున్న రియల్టర్లు కూడా వారి వెంచర్‌లో కలిసే వైరా ఎన్ఎస్‌పి పంట కాలువను ఆక్రమించేశారు. ఆక్రమణకు గురైన స్థలం విలువ 50 లక్షలు ఉంటుందని అంటున్నారు. ఈ విషయం పత్రికల్లో వచ్చేంత వరకూ అధికారుల దృష్టికి రావటం లేదు. ఎన్ఎస్‌పి కాలువ ఆక్రమణ విషయమై నీటి పారుదలశాఖ డిఈ శ్రీనివాస్ వివరణ కోరగా కాలువ ఆక్రమణ విషయం తమ దృష్టికి రాలేదని, వెంటనే కాలువను పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇదిలా ఉండగా నిరుపయోగంగా ఉన్న ఎన్ఎస్‌పి పంట కాలువను గత సంవత్సరం జిల్లా కలెక్టర్ విపి గౌతం ఆదేశాల మేరకు వైరా తహసీల్దార్ కార్యాలయ అధికారులు సర్వే చేసి పెన్సింగ్ వేశారు. గత సంవత్సరం జర్నలిస్టు సంఘాలు ఇండ్ల స్థలాల కోసం రిలే నిరాహారదీక్షలు చేపట్టిన సందర్భంగా అప్పటి ఎంఎల్ఏ లావుడ్యా రాములు నాయక్ ఆదేశాల మేరకు జర్నలిస్టులకు ఆ స్థలాన్ని చూపించారు. కాని ప్రభుత్వం జర్నలిస్టు ఇండ్ల స్థలాల విషయాన్ని పెడ చెవిన పెట్టింది. కాని ఆక్రమణలను నిలువరించే చర్యలు మాత్రం చేపట్టటం లేదు. ఒక ప్రభుత్వం మరో ప్రభుత్వం వచ్చినా యథారాజా తథా ప్రజలా తయారైంది.

విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

నవతెలంగాణ-కల్లూరు

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 49 మంది విద్యార్థినీలకు గురువారం తోపుడు బండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాట్రాన్ కంపెనీ సాఫ్ట్వేర్ ఉద్యోగి సందీప్ సహాయ సహకారాలతో అందరికీ ఎగ్జామ్ పాడ్స్, పెన్నులు, వాటర్ బాటిల్, జామెంట్రీ బాక్స్ వితరణగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉద్దేశించి తోపుడు బండి ఫౌండేషన్ అధినేత సాదిక్ అలీ విద్యార్థినీలకు శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు పొదిల పద్మా, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, జిహెచ్ఎస్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పీ. వీర రాఘవయ్య పాల్గొన్నారు.

రెజొనెన్స్ శ్రీనగర్‌లో మహిళా దినోత్సవం

నవతెలంగాణ-ఖమ్మం



నగరంలో శ్రీనగర్ కాలనీలోని, రెజొనెన్స్ పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, సంప్రదాయంగా, రాజకీయంగా ఎన్నో అవరోధాలను అదిగమించి వారి అద్భుతమైన నైపుణ్యాలను వారు పొందిన విజయాలకు సూచికగా ప్రతి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అని, స్త్రీలను గౌరవించడం అందరి విధి అని సావిత్రిబాయి పూలె, మదర్ థెరిస్సా, మలాల యూసఫ్ జ్కై, కల్పనా చావ్లా, సరోజిని నాయుడు వంటి ఎందరో మహిళలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. రెజొనెన్స్ శ్రీనగర్‌లో బాలికలకు ఆత్మ విశ్వాసం, పోటీతత్వంతో పాటు అన్ని రంగాలలో తీర్చిదిద్దడానికి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నామని, బాలికలను తిరుగులేని శక్తులుగా మారుస్తామని, అందరికి జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ప్రసన్నరావు , బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మధిర బార్ అసోసియేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- మహిళా పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీ. నాగలక్ష్మికి సన్మానం

నవతెలంగాణ-మధిర



మధిర కోర్టులో బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో న్యాయమూర్తి టీ.కార్తీకరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళా పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీ.నాగలక్ష్మిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మధిర కోర్టు నందు పనిచేస్తున్న కోర్టు సిబ్బంది దివి హనీషా, సరయు, భావన, శ్రావణి, వందన, అనూష, దివ్య, భారతమ్మ ,మహిళా న్యాయవాది తూములూరు సంధ్య, తదితరులను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఏపీపీ జే. భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

'యూనివర్సల్'లో మహిళా దినోత్సవం

నవతెలంగాణ-తల్లాడ



మండల కేంద్రంలోని యూనివర్సల్ విద్యాలయంలో గురువారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం శివరాత్రి పండుగ, పాఠశాలకు సెలవు రావడంతో మహిళా దినోత్సవం ఒకరోజు ముందుగానే నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రసన్న, డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యాకూబ్ ,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మోహన్, నగేష్, వై. అరుణ, నాగమణి లావణ్య, ఝాన్సీ, బీజాన్, కటిక కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్‌లో మహిళా దినోత్సవం

నవతెలంగాణ-ఖమ్మం



నగరంలోని శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ నిశిత శర్మ కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే, వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.



త్రివేణిలో ఘనంగా ఫేర్వెల్ డే

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం నగరంలో త్రివేణి పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులకు ఫేర్వెల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ అధ్యాపకులు వైజికె. మూర్తి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థి జీవితం ప్రతి విద్యార్థికి మరపురాని సంఘటనలను మరపురాని మధుర స్మృతులను మిగులుస్తుందని, అలాగే జీవితంలో ఉన్నత శిఖరాలకు అధిరోహించేందుకు బీజం పడే స్థానం కూడా పాఠశాలనేనని పాఠశాల విద్యార్థి దశలో ఉన్నప్పుడు ఒక వ్యక్తి సరైన మార్గంలో గనక నడిస్తే అతడు తన జీవితంలో ఉన్నత స్థాయిని చేరుకోగలుగుతాడన్నారు. అందుకు త్రివేణి పాఠశాల విద్యార్థులకు ఎల్లప్పుడూ చేయూతనిస్తుందని ఆయన కొనియాడారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థులు కేవలం మార్కులను ర్యాంకులను సాధించడమే కాదు సమాజానికి ఉపయోగపడేటువంటి ఉత్తమ పౌరులుగా తయారవుతారని అన్నారు. త్రివేణి పాఠశాల ఎల్లప్పుడు విద్యార్థుల సర్వతో అభివృద్ధికి తోడ్పడుతుందని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో పాఠశాల సాధించిన పదవ తరగతి ఉత్తమ ఫలితాలు , అనేక టాలెంట్ టెస్ట్ లు పోటీ పరీక్షల్లో త్రివేణి విద్యార్థులు సాధించిన ఘనత అభివృద్ధి 37ల త్రివేణి విద్యాసంస్థల ప్రస్థానాన్ని వివరించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు జానపద నృత్యాలు నాటికలు మొదలైన ప్రదర్శనలు అన్ని ఆహుతులను ఆకర్షించే ఆనందోత్సాహాల మధ్య ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా ,అశోక్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆల్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

- గౌరవాధ్యక్షులుగా తుంబూరు దయాకర్‌రెడ్డి

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మం జిల్లా ఆల్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ 2024-2026కి నూతన కమిటీ ఎన్నుకున్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డిని, అసోసియేషన్ వ్యవస్థాపకులు, ముఖ్య సలహాదారులు ఎన్. విజయవర్మ ఆధ్వర్యంలో కమిటీని ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షులుగా పి. పాపారావు, జిల్లా ఉపాధ్యక్షులుగా డీ. శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా ఎన్. జీవనసాగర్, కోశాధికారిగా సాయికృష్ణ, సంయుక్త కార్యదర్శిగా డి. చంటి, జిల్లా సహాయ కార్యదర్శులుగా ఎస్‌కే. రసూల్, జీ.స్వామి, కార్యవర్గసభ్యులుగా ఎస్‌కే. దస్తగిరి, సత్తిబాబు, బాబు, మధు, విజయ్, వీరా, సురేష్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి తరపున అసోసియేషన్ అభివృద్ధికి సహాయసహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు.

ఎంపీలు, మాజీ మంత్రికి అపూర్వ స్వాగతం



నవతెలంగాణ-ఖమ్మం

లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తదితర ప్రముఖులకు ఖమ్మం శివార్లలో గురువారం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఎంపీ రవిచంద్ర రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికై, లోకసభ సభ్యులు నాగేశ్వరరావు, మాజీ మంత్రి అజయ్ కుమార్ తదితరులతో కలిసి బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొనేందుకు హైదరాబాద్ నుంచి విచ్చేసిన సందర్భంగా ఘన స్వాగతం లభించింది. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, వందల మంది యువత, అభిమానులు స్వాగతం చెప్పారు. ఖమ్మం శివార్లలోని కిట్స్ కాలేజీ వద్ద వందలాది కార్లు, రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర, ఆటోలు, పటాకులు కాల్చుతూ, డీజే, డప్పులు, కోలాటాలు, లంబాడీ మహిళలు నృత్యాలు చేస్తూ, కాల్వొడ్డు, మయూరి సెంటర్‌లో యువత క్రేన్‌తో గజమాలలు వేసి, ఎదురేగి ఘనంగా స్వాగతం, అలాగే పెవిలియన్ గ్రౌండ్ సమీపంలోని అమరవీరుల స్థూపనికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ ఊరేగింపు కోదాడ క్రాస్ రోడ్డు, వరంగల్ క్రాస్ రోడ్స్, నాయుడుపేట, కాల్వొడ్డు, మయూరి సెంటర్ మీదుగా బురహాన్ పురంలోని ఎంపీ రవిచంద్ర క్యాంపు కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎంపీలు రవిచంద్ర నాగేశ్వరరావు, మాజీ మంత్రి అజయ్ కుమార్ తదితర ప్రముఖులను యువత గజమాలలతో సత్కరించి ఘనంగా స్వాగతం చెప్పారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రాగమయి

నవతెలంగాణ-కల్లూరు



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి పేదల పక్షాన నిలబడి పేదలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నమని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయ దయానంద్ అన్నారు. మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో ఇటీవల 30 లక్షల తో నిర్మించిన ఆరు సీసీ రోడ్లను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాజకీయాల్లోకి ప్రజాసేవ చేయడానికి వచ్చాను ఏ చిన్న అవకాశం దొరికినా ప్రజల కొరకు వినియోగించడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీఓ చంద్రశేఖర్, తహసిల్దార్ పులి సాంబశివుడు, పిఆర్‌జెఈ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు కుక్క నాగమ్మ, లక్కిరెడ్డి గోపిరెడ్డి, మాదిరాజు లక్ష్మణరావు, మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యంబాబు, టీసీ సంఘం నాయకులు పుల్లారావు, కాటంనేని వీరభద్రం, ఆళ్ళ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ ఎలక్టోరల్ బాండ్ పథకం రాజ్యాంగ విరుద్ధం

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, నగర అధ్యక్షుడు జావేద్

నవతెలంగాణ-ఖమ్మం



బీజేపీ ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్ అన్నారు. గురువారం ఖమ్మంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖమ్మం మెయిన్ బ్రాంచ్ ఎదుట జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇటీవల బీజేపీ ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని భావించి నిషేధించిందని, ఈ పథకం కింద స్వీకరించిన విరాళాలను బహిర్గతం చేయాలని, రాజకీయ పార్టీలను కోర్టు ఆదేశించిందని, ఎన్నికల విరాళాలపై పూర్తి సమాచారాన్ని ఈనెల 6, 2024లోపు బహిరంగపరచాలని, ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని ఎస్బిఐ ఆదేశించిందని అన్నారు. ఆర్థిక అవకతవకలను, నల్లధనం మూలాన్ని దాచిపెట్టేందుకు ఎస్‌బీఐని ఉపయోగించుకుంటున్నారన్నారు. ప్రభుత్వ సంస్థలు, సంస్థలపై ఒత్తిడి తేవడం ద్వారా సత్యాన్ని ఎలా దాచిపెడుతున్నారనే దానిపై దేశ ప్రజలకు మరింత అవగాహన పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, జిల్లా ఐఎన్టీయుసీ అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గౌస్, జిల్లా మైనారిటీ, ఓబిసి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, మోక్కా శేఖర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, మద్దినేని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-ఖమ్మం



104 ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఏజెన్సీ విధానా రద్దు చేసి ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా 104 యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిబోయిన రామారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 104 ఎఫ్‌హెచ్ఎస్ స్కీలను గత ప్రభుత్వం రద్దు చేసిందని, గ్రామీణ ప్రజలకు సేవలు అందకుండా చేసిందని, అందులో పనిచేస్తున్న సిబ్బందికి గత 5 నెలలుగా జీతాలు లేవు ఉద్యోగ భద్రత లేదని, రాష్ట్ర ప్రభుత్వం 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ,ప్రభుత్వాధీనంలోనే పని చేస్తున్నప్పటికీ కేవలం వేతనాలు ఏజన్సీల ద్వారా చెల్లించడం వలన సకాలంలో వేతనాలు అందడం లేదని , ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే వేరుగా ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా వేతనాలు జమ చేయాలని కోరారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వీ. సుబ్బారావు వినతి పత్రం అందజేశారు. ధర్నాకు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు వై. విక్రం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, హెచ్ఎం అండ్ హెచ్ ఇ యు జిల్లా అధ్యక్షులు ఏడుకొండలు, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జొన్నలగడ్డ మన్మధరావు, ఇనుపనూరి నాగేశ్వరరావు, యాకూబ్, శాంతమ్మ కిరణ్మయి, రమణయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు

నవతెలంగాణ-మధిర



మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే ఇవ్వాలని ఎంఈఓ వై. ప్రభాకర్‌కి వినతిపత్రం గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మధిర మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వంట వండి వడ్డిస్తున్న కార్మికులకు బిల్లులు వెంటనే ఇవ్వాలని, పెండింగ్ గౌరవ వేతనం వెంటనే ఇవ్వాలని, పాఠశాలలో వంటకు అవసరమైన అన్ని సరుకులు, వంట పాత్రలు, మౌలిక సౌకర్యాలు వెంటనే ఇవ్వాలని ఈనెల 11-03-2024 తేదిన ఖమ్మం కలెక్టరేట్ ముట్టడిని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మధ్యాహ్నాకు భోజన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మధిర టౌన్ కన్వీనర్ పడకండి మురళి, మండల కన్వీనర్ వడ్రానపు మధు, మధ్యాహ్న భోజన కార్మికులు కృష్ణకుమారి, చిన్ని,రమాదేవి, ఫర్జానా బేగం తదితరులు పాల్గొన్నారు.

హార్వెస్ట్ అత్యుత్తమ ఫలితాలు

నవతెలంగాణ-ఖమ్మం



ఇంజనీరింగ్ విద్యనభ్యసించుటకు ఎన్‌టీఏ వారు దేశవ్యాప్తంగా నిర్వహించే జేఈఈ మెయిన్స్ బి. ఆర్క్ ప్లానింగ్ పరీక్షలకుగానూ గురువారం ప్రకటించిన పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కరబరచి ఉన్నత ర్యాంకులు సాధించినట్లు హార్వెస్ట్ కళాశాల హార్వెస్ట్ కళాశాల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి తెలిపారు. జేఈఈ మెయిన్స్ 2024 బి. ఆర్క్ ప్లానింగ్ పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థులు కేవలం 50మంది మాత్రమే పరీక్షకు హాజరవగా, ప్రకటించిన ఫలితాల్లో వరుసగా 99.63, 98.98, 97.97, 97.52, 97.13, 97, 96.86, 94, 92.3, 90.63, 90.63,90.27 పర్సంటైల్స్ సాధించి అగ్రస్థానంలో నిలిచారన్నారు. ర్యాంకులు సాధించిన వారిలో వేముల సత్యతథాగత్, జి. చిన్మయి, ఈ. కౌషిక్, బి. కార్తిక, ఎ. రాహుల్ పృథ్వీ, జి.చంద్రశేఖర్ రెడ్డి, ఆర్. అమూల్య, వై.జీవని, వి.శ్రీకాంత్, ఎస్.కరుణ్ శేఖర్, పి. హేమశ్రీ లు వరుసగా ర్యాంకులు సాధించారన్నారని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఇంచార్జ్ పాల్గొన్నారు.

తెలంగాణ శ్రీచైతన్య డైరెక్టర్‌కు అరుదైన గౌరవం

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ, సీఈవో మణిమేఖలచే ముంబా యిలోనిర్వహిస్తున్న వేడుకల్లో ప్రముఖ మహిళా ఎంటర్ ప్రెన్యూర్, తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్యకి సన్మానం చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో ప్రసిద్ధి చెందిన కేవలం 34 మంది మహిళల్లో శ్రీ విద్య ఒకరు కావడం అరుదైన గౌరవం. తెలంగాణ స్కూల్, కాలేజి విద్యా రంగంలో ఒక విప్లవాత్మకమైన మార్పును తీసుకొని వచ్చి ఎంతోమంది విద్యార్థులను ఐఐటియన్లుగా, డాక్టర్లుగా, ఇతర ప్రముఖరంగాలలో ఉన్నత స్థాయి వ్యక్తులుగా నిలపడంలో తెలంగాణ శ్రీ చైతన్య డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య పాత్ర ఎంతో ఉంది. పట్టుదల, అంకిత భావం, నిరంతర కృషితో ఆమె మహిళ శక్తి ఒక ఉదాహరణగా, ప్రేరణగానిలచి తమ సంస్థతో తెలంగాణ ఖ్యాతిని జాతీయ స్థాయిలో నిలపడం వలన ఆమెకు ఈ అరుదైన గౌరవం లభించింది. ముంబై నారిమన్ పాయింట్లోని జంషెడ్ బాబా థియేటర్‌టో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్టులో గీతాంజలి విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మం పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో గీతంజలి పాఠశాల 10వ తరగతి విద్యార్థి ఎస్. భవ్య ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్టులో జిల్లా స్థాయిలో మూడో ర్యాంక్ సాధించింది. ఎస్ఎఫ్ఐ వారు 10వ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో 16,514 మంది పరీక్ష రాయగా ఎస్.భవ్య మూడో ర్యాంక్, సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు టివి అప్పారావు, టి. పద్మ, టి.అరుణ్, అభినందించారు.

రాజీపడదగిన క్రిమినల్ కేసులను ఎక్కువగా పరిష్కరించాలి

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

ఈనెల 16న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులను ఎక్కువ సంఖ్యలో పరిష్కరించాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా అన్నారు. గురువారం పోలీస్ లైజన్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు తక్కువ సంఖ్యలో పరిష్కారమవడం వల్ల రాష్ట్ర స్థాయిలో ఖమ్మం 8వ స్థానానికి పడిపోయిందని ఈసారి ఈ స్థానాన్ని మెరుగుపరచాలని పిలుపునిచ్చారు. అడిషనల్ డీసీపీ గణేష్ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో క్రిమినల్ కేసుల పరిష్కార ప్రక్రియను ఖమ్మం పోలీస్ కమిషనర్ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారని ఈసారి లోక్ అదాలత్ పరిష్కారంలో రాష్ట్రస్థాయిలో ఖమ్మంను మెరుగైన స్థానంలో నిలపటానికి తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఏసీపీ సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

నాయనమ్మను హత్య చేసిన మనవడు

నవతెలంగాణ-ముదిగొండ

మండలపరిధిలో అమ్మపేట గ్రామానికి చెందిన చాగంటి కమలమ్మ (80) అనే వృద్ధురాలను తన మనవడు రామకృష్ణ మద్యం మత్తులో ఉండి రోకలిబండతో బుధవారం రాత్రి దాడి చేసి హత్య చేశాడని రామకృష్ణ మేనత్త చిన్నఉప్పర్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై గజ్జెల నరేష్ తెలిపారు. నాయనమ్మను హత్య చేసిన మనవడు మండలంలో చర్చనీయాంశంగా మారింది.

విద్యతోనే మహిళల అభివృద్ధి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గ భవాని

నవతెలంగాణ-వేంసూరు



నేటి సమాజంలో మహిళలు విద్య ద్వారానే అన్ని రంగాలలో రాణించగలుగుతారని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ డివిజన్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని మాట్లాడారు. మహిళలు ఇంటికే పరిమితం కావాలని దుష్టశక్తులను అరికట్టాల్సిన అవసరం ఉందని, అన్ని రంగాల్లో ముందున్నారని సమాజంలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకరితో ఏ ఒక్క సమస్య పరిష్కారం కాదని నలుగురితో ఏ సమస్య అయినా పోరాటం ద్వారా సాధించుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి జీ.నాగమణి మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడి సంఘం మహిళలను గౌరవిస్తూ ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిహెచ్. వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు జీఎస్సార్ రమేష్, నిర్మల కుమారి, మండల అధ్యక్ష , కార్యదర్శులు జి. చంద్రశేఖర్, బి. ఈశ్వరచారి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అర్వపల్లి జగన్ మోహన్‌రావు, మల్లూరు చంద్రశేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కె. భవాని, మల్లేశ్వరి, పీహెచ్సీ డాక్టర్ ఇందు ప్రియ, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు మండలాల బాధ్యులు, ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి అందజేత

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్వహిస్తున్న కుటుంబ సంక్షేమ ఇటీవల మృతి చెందిన ఉపాధ్యాయుడు బూరుగు ఏసోబు కుటుంబానికి ఆరు లక్షల చెక్కులు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గ భవాని, రాష్ట్ర కార్యదర్శి జీ. నాగమణి, జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు చేతుల మీదుగా సంక్షేమనిధి చెక్కులు ఏసోబు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు జీ. చంద్రశేఖర్, ఈశ్వర చారి, నిర్మల కుమారి, రత్న, సుశీల, రాణి, ఉమా, సుందరి, దీన దయాల్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వివిధ రంగాల్లో మహిళలే బలవంతులు

- కలెక్టర్ ప్రియాంక అలా



నవతెలంగాణ-పాల్వంచ
వివిధ రంగాల్లో మహిళలే బలవంతులు అని కలెక్టర్ ప్రియాంక అలా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఐడీఓసి కార్యాలయంలో రెవెన్యూ, మహిళా, ఉద్యోగులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా పాల్గొని మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారన్నారు. మహిళ లేకపోతే ప్రపంచం నడవదని తెలిపారు. నదులు పేరు మహిళలు పేరునే ఉన్నాయని, మహిళలు వద్ద శాంతి సహనం ఉందన్నారు. పురుషుల కంటే మహిళలు బలంగా ఉన్నట్లు చెప్పారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో గన్యా, కలెక్టరేట్ సిబ్బంది శకుంతల, రమాదేవి, హైందవి, పద్మ, సౌజన్య, స్వాతి, నవ్య, తదితరులు పాల్గొన్నారు.

'సమాజంలో ఆడమగ సమానమే'

అశ్వారావుపేట : ఆధునిక సమాజంలో ఆడా మగ సమానమేనని మహిళలు పురుషులతో పోటీపడి ముందంజలో ఉంటున్నారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.హరిత అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హరిత అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను హరిత, శుభ వాణి, విష్ణుప్రియ, షాజీదా, విజయలక్ష్మి, ఫణి కుమారిలను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందచేశారు.

ఇంటిని చక్కబెట్టే మహిళ సమాజాన్ని చక్కదిద్దుతుంది

- జిల్లా సంక్షేమ అధికారి విజేత
- అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



నవతెలంగాణ-పాల్వంచ
ఇంటిని చక్కబెట్టే మహిళా సమాజాన్ని కూడా చక్కదిద్దుతుందని జిల్లా సంక్షేమ అధికారి విజేత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె నవతెలంగాణతో మాట్లాడుతూ జీవితం అనేది మూడు పేజీల పుస్తకం, మొదటిది పుట్టుక, చివరిది పేజీ మరణం ఈ రెండు మన చేతుల్లో లేవు.. దైవానుగ్రహం మధ్యలో ఉన్న పేజీ ఒక్కటే మన చేతిలో ఉంటుంది.. మహిళలోకం యువత మంచి భవిష్యత్తు కోసం అవసరం ఉందన్నారు. శ్రీవాదం అంటూ ప్రకృతి సిద్ధంగా మహిళలను సిద్ధించిన మాతృత్వాన్ని అమ్మపాలు స్వచ్ఛతను కుటుంబ వాతావరణన్ని కలుషితం చేయెద్దు, సమాజంలో స్త్రీ పురుషులు సమానమే ఒకరికన్నా మరొకరు ఎక్కువ కాదన్నారు. సమాజంలో చట్టాలు బాధ్యతలు, హక్కులపై మహిళలు అవగాహన పెంచుకోవాలన్నారు.

మోతే ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



నవతెలంగాణ-బూర్గంపాడు
మండల పరిధిలోని మోతే పట్టీనగర్‌లో నదీతీరంలో కొలువైన శ్రీమోతే వీరభద్రస్వామి ఆలయ నూతన కమిటీని ఎన్నుకోగా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో ఆలయ నూతన కమిటీ ఎన్నికతో పాటు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో గుదే కృష్ణ, వేట కాని చిట్టిబాబు, కొండా రాములు, దనుగురి నాగేశ్వరరావు, వేటకాని గ్యానవతి, తోట కృష్ణ, వేటకాని ప్రవీణ్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణా రెడ్డి, నాయకులు ఇంగువ రమేష్ పాల్గొన్నారు.



జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నమెంట్ విన్నర్‌గా అగ్రికల్చర్ అండ్ వెటర్నరీ టీం

- విజేతలకు బహుమతులు అందజేసిన డీఎస్పీ రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-పినపాక
మండలంలోని గోపాలరావుపేట గ్రామంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన జర్నలిస్ట్ క్రికెట్ కప్ విజేతగా అగ్రికల్చర్ అండ్ వెటర్నటీ టీమ్ నిలిచింది. గురువారం జరిగిన ఫైనల్ లో బీటీపీఎస్, అగ్రికల్చర్ అండ్ వెటర్నటీ టీమ్ హెూరాహెూరీగా తలపడగా మ్యాచ్ టై నిలిచింది. సూపర్ ఓవర్ నిర్వహించగా అగ్రికల్చర్ అండ్ వెటర్నటీ టీమ్ 2024 జర్నలిస్టు కప్ విజేతగా నిలిచింది. బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా డీఎస్‌పి వంగ రవీందర్ రెడ్డి, సీఐ కరుణాకర్ హాజరై విన్నర్, రన్నర్‌లు ప్రైజులు అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ కప్ నిర్వాహకులు బిల్లా నాగేందర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జర్నలిస్ట్ కప్ నిర్వహిస్తామని తెలియజేశారు. సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. మొత్తం 14 టీములు పాల్గొన్నట్లుగా తెలియజేశారు. అనంతరం డిఎస్పి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం వార్తా సేకరణలో బిజీగా ఉండే జర్నలిస్టులు క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ కరుణాకర్, ఎస్ఐ వెంకటప్పయ్య, స్థానికులు బుస్సి శ్రీను, జర్నలిస్టు మిత్రులు భరత్, సుధాకర్, శంకర్, మహేష్, కోటి, దిలీప్, సంతోష్,విజయ్, నగేష్, ఎస్సి కమిటీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీరామ్ బృహస్పతి, జర్నలిస్ట్ మిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రయివేటు ఆసుపత్రులు క్లినికల్ యాక్ట్ నిబంధనలు పాటించాలి

- నూతన ఏఆర్‌టీ సెంటర్‌ను తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ శిరీష



నవతెలంగాణ- కొత్తగూడెం
కొత్తగూడెంలో నూతనంగా నిర్మించిన ఏఆర్‌టి సెంటర్ లెవల్-1, లెవల్-2, గణేష్ టెంపుల్ ఏరియాలోని పలు ప్రయివేటు ఆసుపత్రులను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ జెవిఎల్.శిరీష ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 నిబంధనల మేరకు ప్రయివేటు ఆసుపత్రుల పని తీరు ఉండాలన్నారు. విదేశాల్లో చదువులు పూర్తి చేసి ఇక్కడ ఆస్పత్రులు నిర్వహిస్తున్న వైద్యులు ఎంబీబీఎస్‌లు గానే పరిగణించబడతారని, వారు డాక్టర్‌కు ముందు యండీ అని తమ విధులను నిర్వహించకూడదని హెచ్చరించారు. అలాగే గుండె సంబంధిత 2డీ ఈకో టెస్టులు కేవలం గుండె సంబంధిత వైద్యులే చేయాలని, ఇతరులకు 2డీ ఈకో చేసే అర్హత లేదని పేర్కొన్నారు. ఆయుష్, ఫిజియోథెరపీ, నేచర్ క్యూర్ నిర్వాహకులు క్లినికల్ యాక్ట్ ప్రకారం అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుకృత, డిప్యూటీ డెమో ఫైజ్ మోహిఉద్దీన్ పాల్గొన్నారు.


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | మార్చి 08, 2024 | www.navatelangana.com

"సమాజ నిర్మాణంలో మహిళా పాత్ర ప్రధానం"

- ఫస్ట్ క్లాస్ జూనియర్ సివిల్ జడ్జ్



నవతెలంగాణ-ఇల్లందు
నవ సమాజ నిర్మాణంలో మహిళా పాత్ర ప్రధానమైనదని, ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఫస్ట్ క్లాస్ జూనియర్ సివిల్ జడ్జ్ కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సుభాష్ నగర్ పాఠశాల యందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు అనేక రంగాల్లో రాణిస్తూ ఉన్నత స్థానంలో కొనసాగడం వెనుక ఏదో ఒక రూపంలో పురుషుల పాత్ర కూడా ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర ప్రముఖమైనదని అన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ భద్రాద్రి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేంకటేశ్వరరావు, రవి, గురుకుల కాలేజ్ ప్రిన్సిపాల్ బి.అరుణ కుమారి, రాష్ట్ర మహిళా కార్యదర్శి విజయనిర్మల తదితర మహిళా ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.





నాలుగు రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం ఏజెన్సీ కేంద్రంలో అతిపెద్ద ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పేదోడి నాడిపట్టే వైద్యుడే కరువయ్యాడు. 200 పడకల ఆస్పత్రి అన్ని అత్యాధునితమైన వైద్య పరికరాలు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో వైద్యులు, వైద్య సిబ్బంది లేక ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మిగిలిపోతుంది. గతంలో అనేక రకాల అవార్డులు, రివార్డులు ప్రశంసలు, పారితోషకాలు అందుకున్న భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఇప్పుడు సాధారణ వైద్యం అందించేందుకు కూడా అవస్థలు పడుతుంది. పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది లేరు. ఉన్న వారిపైనే పని భారం పడటంతో చేసేదేమీ లేక, ఒత్తిడి తట్టుకోలేక బదిలీలపై వేరే ప్రాంతానికి తరలివెళ్తున్నారు.

వెక్కిరిస్తున్న ఖాళీలు

- గైనకాలజిస్టు పోస్టు ఖాళీతో గర్భిణిలకు తప్పని పురిటినొప్పులు
- ముఖ్యమంత్రి పర్యటనపైనే ఆశలు

భద్రాచలం ఏరియా ఆస్పత్రికి ఒకప్పుడు "అవార్డులు" ఇప్పుడు "అవస్థలు"

నవతెలంగాణ-భద్రాచలం రూరల్
భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ప్రభుత్వ నిబంధన ప్రకారం ఉండవలసిన సిబ్బంది సంఖ్య 208 కాగా ప్రస్తుతానికి అందులో 72 మంది మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులుగా, 23 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో, మరో 21 మంది ఔట్సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు. మొత్తంగా చూస్తే 92 ఖాళీలు భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉన్నాయి. అంటే ఉన్న వారిపై ఎంతటి పని భారం పడుతుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి ఏరియా ఆస్పత్రికి అతి ముఖ్యమైన సివిల్ సర్జన్ పోస్టులు 16కు గాను ప్రస్తుతం నలుగురు మాత్రమే విధులు నిర్వహిస్తుండగా 12 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. అంతేకాకుండా, అసిస్టెంట్ సివిల్ సర్జన్లు 37 గాను వివిధ హెూదాలో 32 మంది మాత్రమే విధులు నిర్వహిస్తుండగా మరో ఐదు పోస్టులు ఖాళీగానే మనకు దర్శనమిస్తున్నాయి. ప్రత్యేకించి న్యూరో, అసిస్టెంట్ న్యూరో రెండూ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో మెదడు, నరాలకు సంబంధించిన వైద్యం కోసం ఖమ్మం, హైదరాబాద్ వంటి మహానగరాలకు తరలిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. పూర్తిస్థాయిలో గైనకాలజిస్టులు లేకపోవడంతో ఏజెన్సీ ప్రాంత తల్లులకు పురిటి నొప్పులు తప్పడం లేదు.
రోగులకు అత్యంత సేవలందించే హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు 62 మందికి గాను కేవలం 27 మంది మాత్రమే ఉండడంతో 35 ఖాళీలతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీరే కాక టెక్నికల్ ల్యాబ్ సిబ్బంది కూడా ఖాళీలు ఉండటంతో పూర్తి స్థాయిలో రోగ నిర్ధారణ పరీక్షలు కూడా చేసే పరిస్థితి కనిపించడం లేదు. గత 5 సంవత్సరాల నుండి భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉన్న ఖాళీలను పూరించాలని అనేక దఫాలుగా వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ప్రభుత్వాలను వేడుకున్నప్పటికీ ఫలితం మాత్రం కనిపించడం లేదు. ఈనెల 11న ముఖ్యమంత్రి భద్రాచలం పర్యటనకు రానున్న నేపథ్యంలో ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సిబ్బంది కొరతపై దృష్టి సారిస్తారని ఈ ప్రాంత ప్రజలు ఆశలు పెట్టుకుంటున్నారు.

ఆస్పత్రి సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లాలి : మచ్చ వెంకటేశ్వర్లు సీపీఐ(ఎం) నియోజకవర్గ కన్వీనర్



ఈ నెల 11న ముఖ్యమంత్రి భద్రాచలం రానున్న నేపథ్యంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి సిబ్బంది కొరతతో పాటు ఇతరత్రా సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు తీసుకువెళ్లి ఏజెన్సీ ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందేలాగా కృషి చేయాలి. గతంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య చైర్మన్ గా ఉన్న కాలంలో వైద్యుల కొరతపై అనేకమార్లు ఐటిడిఏ పాలకమండలి సమావేశంలో తో పాటు అసెంబ్లీ చర్చల్లో లేవనెత్తిన ఫలితంగా అప్పట్లో కొంత వైద్యుల సర్దుబాటు జరిగిందని గుర్తు చేశారు. గత ఐదు సంవత్సరాలుగా ఆసుపత్రికి సిబ్బంది కొరతతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై పార్టీ బృందం కూడా 11న సీఎంకి వినతి పత్రం అందిస్తుందని స్పష్టం చేశారు.

రాజకీయాలకు అతీతంగా పట్టణాభివృద్ధికి కృషి చేద్దాం

- సీఎం పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి
- ముంపుపై నిపుణులతో కమిటీ వేసి నిర్దిష్టంగా సర్వే చేయాలి
- రేవంత్‌రెడ్డిని కలిసేందుకు అఖిలపక్షానికి అవకాశం కల్పించాలి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం



నవతెలంగాణ-భద్రాచలం రూరల్
భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక స్వచ్ఛంద సంస్థల రౌండ్ టేబుల్ సమావేశం గడ్డం స్వామి అధ్యక్షతన సీపీఐ(ఎం) కార్యాలయం నందు జరిగింది. ముందుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు సమస్యలతో కూడిన తీర్మానాన్ని ప్రవేశపెడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భద్రాచలంను తీవ్రంగా నష్టపరిచిందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా భద్రాచలం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. భద్రాచలం పట్టణాభివృద్ధికి సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈనెల 11న సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం రానున్న నేపథ్యంలో భద్రాచలం పట్టణ సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లేందుకు అఖిలపక్ష బృందానికి అవకాశం కల్పించాలని కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో రామాలయం అభివృద్ధితోపాటు పట్టణ అభివృద్ధికి 1000 కోట్లు నిధులు ఇవ్వాలని, ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వమే చొరవ చూపాలని, భద్రాచలం కేంద్రంగా ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, గోదావరి ముంపు నుండి భద్రాచలానికి శాశ్వత ప్రాతిపదికన కరకట్ట నిర్మాణం చేపట్టాలని, రామాలయం ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయాలని, భద్రాచలం గ్రామ పంచాయతీల మున్సిపాలిటీపై స్పష్టత ఇవ్వాలని, పట్టణంలోని కూనవరం రోడ్డు, చర్ల రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారికి కేటాయించాలని, పాండురంగాపురం నుండి సారపాక వరకు రైల్వే లైను మంజూరుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తదితర డిమాండ్లతో కూడిన తీర్మానాన్ని రౌండ్ టేబుల్ సమావేశం ఆమోదించింది. ఈ రెండు టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరికల తిరుపతిరావు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్బినేని శ్రీనివాస్, సీపీఐ పట్టణ నాయకులు మారెడ్డి శివాజీ, సీపీఐ ఎంఎల్ ప్రజా బంధా నాయకులు కొండా చరణ్, ఆదివాసీ సంఘం నాయకులు పూనెం వీరభద్రం, మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి శేఖర్, ఈత సంక్షేమ సంఘం నాయకులు ముద్దా పిచ్చయ్య, మైనారిటీ నాయకులు సలీం, హెూటల్ అసోసియేషన్ నాయకులు జిందా, లయన్స్ క్లబ్ భద్రాచలం ప్రెసిడెంట్ బి.వెంకటరెడ్డి, ఆల్ పెన్షనర్స్ నాయకులు ఎంవిఎస్ నారాయణ, సీపీఐ(ఎం) పట్టణ నాయకులు బండారు శరత్ బాబు, వై.వెంకట రామారావు, ఎన్.నాగరాజు, అజయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర, పీడీఎస్‌యూ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీని ఓడించడమే

కమ్యూనిస్టుల కర్తవ్యం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

నవతెలంగాణ-భద్రాచలం రూరల్
రానున్న పార్లమెంటు ఎన్నికల్లో దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాద బీజేపీని ఓడించడమే కమ్యూనిస్టుల కర్తవ్యం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. సీపీఐ(ఎం) పట్టణ స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పారిశ్రామికవేత్తలకు కొమ్ముకాస్తూ వారి ప్రయోజనాల కోసం పనిచేస్తోందని విమర్శించారు. మతం పేరుతో దేశ ప్రజలను విభజించి రాజకీయంగా ప్రయోజనం పొందాలని చూస్తుందని అన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో కార్పొరేట్ శక్తుల నుండి వేల కోట్ల రూపాయలు లంచంగా తీసుకొని వారి ప్రయోజనాల కోసమే బీజేపీ పని చేస్తుందని అన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ఈ దేశాన్ని పట్టిపీడిస్తున్న భూతం బీజేపీ అని అన్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి రాముడు సెంటిమెంటును ప్రజలు ముందు ఉంచి ఓట్లు దండుకోవటం బీజేపీకి పరిపాటి అయిందని విమర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించడం ద్వారానే ఈ దేశాన్ని రక్షించుకోగలమని అందుకు సీపీఐ(ఎం) కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, జీవనజ్యోతి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



11.5 టన్నుల గంజాయి దహనం

నవతెలంగాణ-కొత్తగూడెం
జిల్లాలోని 6 పోలీస్ స్టేషన్లలో నమోదైన 33 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 11,545 కేజీల గంజాయిని గురువారం హేమచంద్రాపురం గ్రామ శివార్లలోని అటవీ ప్రాంతంలో పర్యావరణ కాలుష్య నియంత్రణా నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారని, దీని విలువ రూ.28 కోట్లకు పైగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు, సభ్యులైన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, డీసిఆర్బీ సిఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఆర్ఐ ఎంటిఓ, ఆర్ఐ వెల్ఫేర్ కృష్ణారావు, ఆర్ఎస్ఐ జగన్ ఆధ్వర్యం, కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని దహనం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ సింగ్, డిఎస్పీలు రెహమాన్, సతీష్ కుమార్, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఆర్ఐలు, సీఐలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వద్దిరాజును కలిసిన లావుడియా పూర్ణ

నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి
ఎంపీ వద్ది రాజు రవిచంద్రను బీఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లవిడియ పూర్ణ గురువారం ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకంక్షాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువ నాయకులు బానోత్ రాజేష్, దరవత్ సూర్య ధరావత్ కిరణ్, లావుడ్య కాశీరామ్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలి


- ప్రముఖ కోలాట నృత్య కళాకారుని బేర శ్రీలక్ష్మి



నవతెలంగాణ-పాల్వంచ
సమాజంలో మహిళలు పాత్ర అత్యంత కీలకమని, మహిళలు అన్ని రంగాల్లో రాణించి ముందుండాలని ప్రముఖ కోలాట నృత్య కళాకారుని, సావిత్రిబాయి పూలే, లేడీ లెజెండ్ అవార్డుల గ్రహీత డాక్టర్ బేర శ్రీ లక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నవతెలంగాణతో ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉండాలని మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం శ్రామిక మహిళా దినోత్సవంగా మొదట పిలువబడింది, స్త్రీ కనులు తెరిచిన క్షణం నుండి బంధం కోసం బాధ్యత కోసం కుటుంబం కోసం, ఆత్మీయతను పంచి తనవారి కోసం కష్టించి వారి అవమానాలను భరించి వారి భవిష్యత్తు కోసం తన ఇంటిని నందనవనం చేసే స్త్రీ మూర్తులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అత్యంత ధైర్యవంతులు అందుకే కుటుంబం నుండి దేశాన్ని పాలించే వరకు అన్నీ రంగాలలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సృష్టిని సృష్టించింది బ్రహ్మ ఆ బ్రహ్మను సృష్టించింది అమ్మ, అందుకే మనము త్రిమూర్తులను ఎలా పూజిస్తామో స్త్రీ మూర్తులనీ కూడా అలానే గౌరవించాలన్నారు. మారుతున్న మరమనుషుల కాలంలో మానవత్వం మంటగలుస్తున్న రోజుల్లో దిన దిన గండాల దాష్టికాల నడుమ మారాలినీ, నడక ప్రతీ మహిళా మరో రుద్రమదేవిలా, ఝాన్సీలక్ష్మీబాయిలా అసురులపాలిటి ఆది పరాశక్తిగా మారాలన్నారు. స్త్రీ అంటే ఆదిశక్తి, వారిని పుజించకపోయిన పర్వాలేదు, కానీ ఆత్యాచారాలు, ఆకృత్యాలు చేయకుండా ఉంటే చాలు అని అన్నారు. మహిళలకు రాజకీయాలలో అవకాశం ఇవ్వాలి, అప్పుడే వారు సమాజానికి తనవంతు సహాయం చేయగలరన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా వారు చేస్తున్న కార్యక్రమాలు విశిష్ట సేవలను గుర్తించి ఏ రంగంలో ఉన్నా కూడా వారిని ఒక్క ఉన్నతమైన స్థానంలోకి తీసుకురావాలన్నారు.

నూతన పద్ధతులతో అధిక లాభాలు

- వ్యవసాయరంగంలో ఆధునిక విజ్ఞానాన్ని జోడిస్తే మెరుగైన ఫలితాలు
- ఎమ్మెల్యే కూనంనేని



నవతెలంగాణ-కొత్తగూడెం
వ్యవసాయ రంగంలోకి వచ్చిన నూతన పద్ధతులను అవలంబిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని పొందేందుకు వీలుంటుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలంలోని త్రీ ఇంక్లైన్‌లో కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సదస్సులో కూనంనేని మాట్లాడతూ వ్యవసాయ రంగంలో అధునాతన పరిజ్ఞానాన్ని జోడిస్తేనే ఆశించిన ఫలితాలు దక్కుతాయని అన్నారు. ప్రస్తుతం అధునాతనమైన వ్యవసాయ పరికరాలు అందుబాటులోకి వచ్చాయని వాటి ద్వారా పెట్టుబడితోపాటు సమయం ఆదా అవుతుందని చెప్పారు. వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ అధికారులు ఎప్పటికప్పుడు తగిన సలహాలు సూచనలు అందజేయాలని, శాస్త్ర వేత్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునే అంశాలపై రైతులకు అవగాహల కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు అభ్యుదయన రైతులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం వివిధ కంపినీలు, వివ్యవసాయ శాఖా అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారులు బాబురావు, సూర్యనారాయణ, వెంకట్రావు, దామోదరరెడ్డి, మండే వీరహన్మంతరావు, అలీ, రమేష్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా, రవి సీడ్స్ అధినేత ఎం.రవి, వ్యవవసాయ శాఖా, అనుబంధ శాఖల అధికారులు దేశి డీలర్లు, వివిధ సంస్థల ప్రతినిధులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

సాధికారతతోనే సమాజంలో మహిళలు రాణింపు

- ఏఎస్ఐ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-అశ్వారావుపేట
బాలికలు, యువతులు, మహిళలు సాధికారత సాధించినప్పుడే సమాజంలో రాణిస్తారని, భవిష్యత్తులో కోరుకున్న రంగాలలో స్థిర పడతారని ఏఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నారంవారి గూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పున్నం చంద్రశేఖర రావు అధ్యక్షతన జరిగిన బాలికా సాధికార క్లబ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలికలు తమకు ఎదురయ్యే సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని, అందుకు పోలీస్ శాఖ అనేక రక్షణ చర్యలను చేపట్టినట్లు ఆయన వివరించారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్ వైజర్ వరలక్ష్మి మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ పీఎం శ్రీ పథకంలో మండలంలో ఎంపికైన ఏకైక పాఠశాల నారం వారిగూడెం కావడం అభినందనీయం అని అన్నారు. రిసోర్స్ పర్సన్స్‌గా విచ్చేసిన ఉపాధ్యాయులు మడకం వెంకటేశ్వర్లు, నల్లపు కొండలరావు, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.వెంకయ్యలు బాలికలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జీసీఈసీ అదనపు మెంబర్, మహిళా కానిస్టేబుల్ హిమబిందు, మెంబర్ కన్వీనర్ బుల్లెమ్మ పలు అంశాలపై సూచనలు చేశారు. సీనియర్ టీచర్స్ బి.శ్రీనివాసరెడ్డి, ఎల్.రేణుక, హరినాథ్, జి.సుజాత, బి.రమేష్ లు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో నూతన ఒరవడి

- ఒక్క రోజులోనే 20 పంచాయతీలలో పర్యటన
- 'మీ ఇంటికి మీ ఎమ్మెల్యే' పేరుతో లబ్దిదారుల వద్దకే జారే



నవతెలంగాణ-అశ్వారావుపేట

కల్యాణలక్ష్మి, షాదీముబారఖ్ చెక్కుల పంపిణీని గతానికి భిన్నంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తనదైన శైలిలో చేపట్టారు. మీ ఇంటికి మీ ఎమ్మెల్యే పేరుతో నేరుగా లబ్ధిదారుల ఇంటికే వెళ్ళి చెక్కులను అందిస్తున్నారు. గతంలో మండల కేంద్రంలోని ఏదో ఒక ప్రభుత్వ కార్యాలయంలో లాంచనంగా ప్రారంభించే వారు. కానీ గురువారం ఆయన ఒక్క రోజులోనే 20 పంచాయతీలలో గల 37 మంది లబ్ధిదారుల ఇండ్లకు వెళ్ళి నేరుగా వారికే చెక్కులు వారి చేతుల్లో పెట్టడంతో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్, ఆర్ఐలు పద్మావతి, క్రిష్ణలు, ఆయా పంచాయతీలులోని ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, మొగళ్ళపు చెన్నకేశవ రావు, సత్యవరపు బాలగంగాధర్, జ్యేష్ఠ సత్యనారాయణ చౌదరి, మిండ హరిక్రిష్ణ తదితరులు ఉన్నారు.

15వ విడత సామాజిక తనిఖీ

నవతెలంగాణ-పాల్వంచ రూరల్

సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) అనేది ఉపాధి హామీ చట్టానికి ఆయువుపట్టు అని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి అన్నారు. గురువారం 15వ విడత సామాజిక తనిఖీ కోఆర్డినేషన్ సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ఇంత పారదర్శకంగా నడుస్తుంది అంటే దానికి కారణం సామాజిక తనిఖీ అన్నారు. ఇది సక్రమంగా (పారదర్శకంగా) నడవడం వల్లనే కూలీలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎస్ఆర్పి మౌనిక, ఏపీవో పోరండ్ల రంగా, ఈసీ పుల్లయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సామాజిక తనిఖీ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖ క్షమాపణ చెప్పాలి

- బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.వి.రమణ

నవతెలంగాణ-బూర్గంపాడు

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్‌కు మంత్రి కొండా సురేఖ బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీ రమణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేయాలని బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తుపై అహంకార పూరితంగా వ్యాఖ్యల చేయటం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ రౌడీ ల పార్టీ, గుండాల పార్టీ అని పేర్కొనడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సలహాదారులు గాడిద దామోదర్, బీఎస్పీ సీనియర్ నాయకులు నరసింహారావు, శేషు, జిల్లా ఈసీ మెంబర్ పూణేమ్ నరేష్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సింగరాజు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పాలు, పండ్లు పంపిణీ



నవతెలంగాణ-ఇల్లందు

సింగరేణి సేవాసమితి ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లను సేవా అధ్యక్షురాలు శ్రీమతి నిమ్మి ఆనంద్ పంపిణీ చేసారు. తరువాత సింగరేణి పాఠశాల నుండి సీఈఆర్ క్లబ్ వరకు ర్యాలీని నిర్వహించారు. తదుపరి సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్‌తో పాటు ఇతర ప్రముఖ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిచారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా కోరం లక్ష్మి హాజరై మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా పలువురు అతిధులు మాట్లాడారు. అనంతరం జీఎం జాన్ ఆనంద్ మాట్లాడుతూ మహిళలు నేటియుగంలో పురుషులతో సమానంగా ముందుకు వెళ్తున్నారని తెలియజేసి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. నిర్వహించి ఆటల పోటీలలో గెలుపొందిన వారికి, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికీ బహుమతులు అందజేసి ఉత్తమ మహిళలుగా ఎంపికైన పలువురిని సన్మానించారు. తదుపరి సింగరేణి సేవా సమితి ద్వారా ఉచిత శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) జి.వి మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, లేడీస్ క్లబ్ సెక్రటరీ మణి మల్లయ్య, డా.విజయలక్ష్మి డా.కల్పన, డా.కవిత, సేవా సెక్రెటరీ కె.విజయ, ఉష శ్రీ ప్రహలాద్, సేవా సమితి సభ్యులు, ఉద్యోగుల కుటుంబాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు నిర్మించాలి

నవతెలంగాణ-జూలూరుపాడు

మండలంలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల, పబ్లిక్ టాయిలెట్స్, బస్ షెల్టర్ నిర్మించాలని గురు వారం బహుజన్ సమాజ్ పార్టీ మం డల అధ్యక్షులు తంబర్ల నరసిం హారావు, వైరా నియోజకవర్గ శాస నసభ్యులు మాలోత్ రామదాసు నాయక్‌కి మెమరాండం సమర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గ్రామపంచా యతీల అనుసంధానం చేయబడిన ఈ మండలంలో మారుమూల గ్రామాల నుండి విద్యను అభ్యసిం చేందుకు విద్యార్థినీ, విద్యార్థులు దూరం వెళ్లి చదవాల్సి వస్తుందని, కావున ప్రభుత్వ కళాశాలలు నిర్మించి విద్యార్థినీ, విద్యార్థులకు మేలు చేయాలని కోరారు. అదేవిధంగా పబ్లిక్ టాయిలెట్స్ లేక ఎన్నో ఇబ్బం దులు ఎదుర్కొంటున్న మహిళలు దృష్టిలో పెట్టుకుని టాయిలెట్స్ నిర్మించాలన్నారు. బస్ షెల్టర్‌ను కూడా నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంతవరపు ప్రవీణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగుల పనితీరు ప్రశంసనీయం

- ఎస్పీ రోహిత్ రాజు
- ఎస్పీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కొత్తగూడెం

పోలీస్ శాఖలో పనిచేసే మహిళా ఉద్యోగుల పనితీరు ప్రశంసనీయమని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్పీ కార్యాలయంలో గురువారం మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తొలుత ఎస్పీ జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో సమావేశమయ్యారు. సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాలలో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే మహిళా అధికారులు, సిబ్బంది తమ కుటుంబాన్ని, పిల్లలను చూసుకుంటూ తమ తమ విధులను బాధ్యతగా నిర్వర్తించడం ప్రశంసనీయమని అన్నారు. అనంతరం కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ ఇటీవల గచ్చిబౌలిలో జరిగిన పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో పతకాలు సాధించిన మహిళా కానిస్టేబుల్ రత్న కుమారిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా అధికారులు, సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయబాబు, కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి, షీ టీం ఇంచార్జి ఆర్ఎస్ఐ రమాదేవి, ఎస్బి ఇన్‌స్పెక్టర్ నాగరాజు, 3టౌన్ ఇన్‌స్పెక్టర్ శివ ప్రసాద్, పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- బీఎస్పీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ యెర్రా కామేష్



నవతెలంగాణ-పాల్వంచ

కలెక్టరేట్ ఎదుట కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి నిర్మాణాలు చేపడుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ ఎదుట కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న బడా బాబులు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడిన అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నరని ఆరోపించారు. సర్వే నెంబర్ 444/1 అనేది పూర్తిగా ప్రభుత్వ భూమి అని అందులో నిర్మాణాలు చేపడుతున్న రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తక్షణమే అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించి, ఆక్రమణ దారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, వంగా రవిశంకర్, సందీప్, హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకి ఉచిత ఉపాధి శిక్షణ



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

నిరుద్యోగులైన గిరిజన యువతీ, యువకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రణాళిక ప్రకారం శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించి జీవనోపాధి పెంపొందించుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ యువతీ, యువకులకు సూచించారు. గురువారం గిరిజన భవనంలో నిరుద్యోగులైన గిరిజన యువతీ, యువకులకు వివిధ ప్రభుత్వ ప్రయివేటు రంగాలలో శిక్షణ పొంది ఉద్యోగ అవకాశాలు కల్పించే అవగాహన సదస్సుకు పీఓ ఆదేశానుసారం ఆయన పాల్గొని గిరిజన యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పై చదువులు చదవలేక తాము చదివిన చదువుకు తగ్గ ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తు చేసుకున్న గిరిజన యువతీ, యువకులు రైల్వే అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగాలకు ఆన్లైన్ శిక్షణ అందించి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఐటీడీఏ వైటీసీ ద్వారా గిరిజన యువతీ, యువకులకు వివిధ ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించుట కోసం అనేక రకాల శిక్షణలు ఉచితంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని ఆయన అన్నారు. అనంతరం రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్‌కు సంబంధించిన ఉద్యోగాల కోసం రైల్వే స్టేషన్ మాస్టర్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సంబంధించిన ఉద్యోగాలకు కోటేశ్వరరావు, రాజారావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జేడీఎం మాట్లాడారు. ఈ జాబ్ మేళాకు దాదాపు 200 మంది గిరిజన యువతీ, యువకులు హాజరయ్యారని, వీరిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మాస్టర్ కోటేశ్వరరావు, ఏపీఓ పోలీస్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ రాజారావు, జేడీఎం హరికృష్ణ, సిబ్బంది సమ్మయ్య, ప్రియాంక, సాయిప్రియ, తదితరులు పాల్గొన్నారు.

స్వప్నం సాకారం అయ్యేనా

వివక్ష తొలిగేదెన్నడో...

- నేడే అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నవతెలంగాణ-పాల్వంచ

రోజులు, నెలలు, సంవత్సరాలు కాలగర్భంలో కలిసిపోతున్న ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా చట్టాలు, రాజ్యాంగ కల్పించిన హక్కులు ఉన్నప్పటికీ మహిళలపై ఏదో ఒక ప్రాంతంలో నిత్యం వేధింపులు జరుగుతూనే ఉన్నాయి. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జరుపుకుంటున్నా వేడుకలకు మాత్రమే పరిమితమయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికీ 113 సార్లు మహిళా దినోత్సవ నిర్వహించుకున్నప్పటికీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్న చందంగా మహిళల పరిస్థితి మారింది.

ఆకాశంలో సగమైన మహిళలపై నేటి వివక్షత తొలగడం లేదు. మహిళల హక్కుల పరిరక్షణ కోసం అనేక చట్టాలు రూపొందించిన అమలులో నిర్లక్ష్యం అవగాహన రహిత్యం ఫలితంగా అలంకార ప్రాయంగా మిగులుతున్నాయి. చిరకాల స్వప్నమైన చట్టసభల్లో మహిళలు 33 శాతం రిజర్వేషన్ బిల్లు పెట్టిన ఆచరణలో అమలు జరగవలసి ఉంది. ఇంట, బయట ఎన్నో రకాలుగా మానసిక, శారీరక సమస్యలు ఎదుర్కొంటూ మొక్కవోని ధైర్యంతో ముందడుగు వేస్తూ అన్ని రంగాల్లో మహిళ కవల కాదు సబల అని నిరూపిస్తూ మహిళ సాధికారిక పై నేటి సమాజంలో మహిళ మండుతున్న అగ్నిగుండంలా మారుతుంది. స్త్రీ అంటే కేవలం వంటింటికే పరిమితం అనే విధంగా



పురుషాధిక్య ప్రపంచం భావిస్తుంది. కానీ మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మహిళల్లో జాగృతం వికసించింది. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పొలం పనులు దగ్గర్నుంచి కంప్యూటర్ ఆపరేటర్ వరకు పరిశ్రమల్లో పురుషులతో సమానంగా రాత్రి, పగలు శ్రమిస్తున్నా కష్టానికి తగిన ఫలితం లభించడం లేదు. కట్టుబొట్టు ఆచారాలతో వేరుచేసి చిన్నచూపు చూసే పరిస్థితి నేటి సమాజంలో దాపరించింది. దుర్భరమైన పరిస్థితుల నుంచి విముక్తి పొందేందుకు ఎందరో మహిళలు జాతిపై పోరు సలిపిన సాధికారత సహకారం కాక మహిళల వేదన అరణ్య రోగంగా మారిందని పలువురు మహిళలు వాపోతు న్నారు. స్త్రీలపై జరుగుతున్న అన్యాయాలు, దోపిడీలు, వివక్షలపై పురుషాల్పి చైతన్యవంతమైన పురుషులతో సమానంగా జీవించే అవసరమైన స్వప్నం కోసం హక్కుల సాధన కోసం ఈ మహిళా దినోత్సవం లోనైన నాంది పలకాలని ఆశిద్దాం.

ఊరూరా బోరు.. విద్యుత్ సరఫరా జోరు

- గిరిజన ప్రాంత భగీరథుడు జలగం ప్రసాద్ రావు : జారే



నవతెలంగాణ-అశ్వారావుపేట

గిరిజనుల సమగ్రాభివృద్ధికి పాటు పడుతూ, వారి వ్యవసాయ భూములకు సాగునీరు అందించేందుకు ఊరూరా బోరు వేయడం, దానికి విద్యుత్ సరఫరా చేయించడం ద్వారా విశేష కృషి చేస్తున్న జలగం వెంగళరావు చారిటబుల్ ట్రస్టు (జేవీఆర్) నిర్వాహకుడు మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు ఈ ప్రాంతం పేద గిరిజన రైతాంగానికి అభినవ భగీరథుడు అని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. గురువారం మండలంలోని నెమలి పేటకి చెందిన చెందిన 52 మంది గిరిజన రైతులకు రూ.33 లక్షల విలువైన ఎలక్ట్రికల్ పంపు సెట్లు, స్టార్టర్లను జేవీఆర్ ట్రస్టు ద్వారా అందించారు. ఈ మోటార్లను మాజీ మంత్రి జలగం ప్రసాదరావుతో కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల సాగు భూములకు సాగునీరు అందకపోవడంతో ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, వర్షాధారంతో పంటలను సాగు చేసి నష్టాల పాలౌతున్నారని అన్నారు. ఈ పరిస్థితి తెలుసుకొని జేవీఆర్ ట్రస్టు నిర్వహకులు మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు గిరిజన రైతులకు ఎంతో శ్రమతో కూడిన విద్యుత్ సౌకర్యం, మోటార్లను ట్రస్టు ద్వారా అందించడం సంతోషమని అన్నారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ గిరిజన పొలాలకు సాగునీరు అందించి, వారంతా ఆర్థికంగా బలోపేతం కావడమే ట్రస్టు లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎన్పీడీసీఎల్ ఏడీ బి.వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట, వినాయక పురం పీఏసీఎస్‌ల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, నిర్మల పుల్లారావు, కార్యదర్శి మహేశ్వరి, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, మొగళ్లపు చెన్నకేశవరావు, జూపల్లి ప్రమోద్, బీఆర్ఎస్ నాయకులు కోటగిరి సీతారామస్వామి, రైతులు పాల్గొన్నారు.

కళాశాల పోస్టర్లు ఆవిష్కరణ

నెమలిపేటలో జరిగిన కార్యక్రమంలో పెదవాగు ప్రాజెక్టు సమీపంలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రవేశ పరీక్షల ప్రచార పోస్టర్లను మాజీ మంత్రి జలగం ప్రసాద్రావు, ఎమ్మెల్యే జారే చేతుల ' మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం ఈ నెల 28వ తేదిన జరిగే ప్రవేశ పరీక్షను అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల బి.రోజా, కళాశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు

- కలెక్టర్ ప్రియాంక అలా



నవతెలంగాణ-పాల్వంచ

నేటి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ పరమ శివుని కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ కలెక్టర్ ప్రియాంక అలా జిల్లా ప్రజలకు గురువారం మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు : సీతాలక్ష్మి



కొత్తగూడెం టౌన్ : మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిసున్నారని, మహిళలకు అభివృద్ధికి విద్య ప్రధానమైందని, విద్యావంతురాలు అయి అన్ని రంగాల్లో తన శక్తి సామర్థ్యాలు నిరూపించుకొని ఉన్నత శిఖరాలను అందుకో వాలన్నారు.

తునికాకు టెండర్లు వెంటనే పిలవాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్
- ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-టేకులపల్లి

తునికాకు సేకరణ టెండర్లు వెంటనే పిలచి, ప్రూనింగ్ పనులు చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుంజ రమేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం టేకులపల్లి ఫారెస్టు కార్యాలయం ఎదుట వారి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 194 తునికాకు యూనిట్లకు టెండర్లు పిలవాల్సి ఉండగా కేవలం 26 యూనిట్లకే టెండర్లు ఖరారు చేయడం వల్ల 168 యూనిట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో టెండర్లు పిలిచి, ప్రూనింగ్ పనులు ప్రారంభిస్తేనే ఆకు ఎక్కువ నాణ్యత ఉంటుందన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది ఆదివాసీలు, గిరిజనులు, పేదలకు తునికాకు సేకరణ రెండవ పంటగా ఉపాధిని కల్పిస్తున్నదని అన్నారు. ఇప్పటి దాకా టెండర్ల ప్రక్రియనే పూర్తవ్వలేదన్నారు. మార్చి ఆరో తేదీన జరిగే టెండర్ల ప్రక్రియలోనైనా జాప్యం లేకుండా మిగిలిపోయిన 168 యూనిట్లన్నింటి లోనూ ఖరారయ్యే విధంగా చర్యలు తీసుకోవాలనారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈసం నర్సింహారావు, కడుదుల వీరన్న, జోగ దశరథ్, గొగ్గెల సర్దార్, రాము, రాధ తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్టు రేంజర్‌కు వినతి



ఇల్లందు : తునికాకు సేకరణకు సంబంధించి టెండర్లు వెంటనే పిలవాలని, ప్రూనింగ్ పనులు చేపట్టాలని వ్యకాస సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి కిరణ్‌లు గురువారం ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. తునికాకు కట్ట రేటు 50ఆకుల కట్టకు రూ.5 ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

రూ.73.23 లక్షలకు ఐపీ దాఖలు

ఇల్లందు : ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కొత్తగూడెం కోర్టులో రూ.73 లక్షల 23 వేలకు ఐపీ దాఖలు అయింది. ఇల్లందు పట్టణానికి చెందిన సాయి బాలాజీ హార్డ్వేర్ అండ్ పెయింటర్స్ టైల్స్ వ్యాపారి కుచం నాగేశ్వరరావు ఐపీ దాఖాలు చేశారు. ఐరన్ టైల్స్ వ్యాపార నిమిత్తం అప్పులు చేసి అవి తీర్చడానికి వడ్డీలు కట్టడానికి మరల అప్పులు చేయాల్సి వచ్చిందని తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. ప్రతివాదులుగా ఇల్లందు పట్టణానికి చెందిన కొత్త గుండ్ల భాస్కర్‌తో పాటు ఉమ్మడి జిల్లాలోని 42 మందిని ప్రతివాదులుగా చేర్చాడు. ఐపీ దారునికి న్యాయవాదులుగా గడిపెల్లి మహేష్, కలవల సుధాకర్ వ్యవహరించారు. ఐపి ఎస్నార్ నెంబర్ 81/24గా నమోదయిందని ఐపీ తరపు న్యాయవాదులు పేర్కొన్నారు.

11న వాహనాల లక్కీడ్రా నిర్వహణ

ఇల్లందు : సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఉపరితల గని నందు అద్దె వాహనాల నిర్వహణ కోసం ఫిబ్రవరి నెలలో దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 11వ తేదీన లక్కీ డ్రా నిర్వహించనున్నట్టు ఏరియా జీఎం జాన్ ఆనంద్ ఒక ప్రకటలో తెలిపారు. టెండర్ కమిటీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో ఈ నెల 11వ తేదీన సా.03.30 గంటలకు లక్కీ డ్రా నిర్వహించి టెండర్ దారులను ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. కావున టెండర్లు వేసిన అభ్యర్థులందరూ సకాలంలో లక్కీ డ్రా నిర్వహణలో హాజరు కావాలని జీఎం కోరారు.

గోదావరి నది మధ్యలో మోతెగడ్డ వీరభద్రుడు

- కాకతీయుల కాలంలో నిర్మించిన ఆలయం
- నేడు వీరభద్రుని కల్యాణ మహోత్సవం
- ప్రభుత్వాలు మారుతున్నా అభివృద్ధిపై నీలినీడలు



నవతెలంగాణ-బూర్గంపాడు

చుట్టూ గోదావరి నది ప్రవాహం మధ్యలో ఓ గుట్టపై వేంచేసిన వీరభద్రస్వామి ఆలయం ఎంతో ప్రాచీన పురాతన ఆలయంగా ప్రసిద్ధి. తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడా లేనటువంటి విధంగా గోదా వరినది మధ్యలో ఉన్న ఏకైక ద్వీపకల్పఆలయంగా ప్రసిద్ధి కెక్కింది. బూర్గంపాడు మండలం మోతె గ్రామానికి కొద్ది దూరానికి గోదావరి నది మధ్యలో ఈ ఆలయం ఉంది. గోదావరి సమీపం నుంచి సుమారు కి.మీ దూరంలో గుట్టపై ఈ ఆలయానికి చేరుకోవాలంటే నాటు పడవల ద్వారా చేరుకోవాల్సిందే. మోతెగడ్డ వీరభద్రుడు గిరిజనులకు అతి ప్రీతుడుగా కొలవడంతో ప్రతి శివరాత్రి పర్వ దినాన జరిగే కళ్యాణ మహోత్సవాన్ని కనులార వీక్షించేం దుకు అధికంగా జనులు వస్తుంటారు. ఈ కల్యాణానికి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు చత్తీస్‌గడ్, ఒడిశా రాష్ట్రాల నుంచి అధికంగా గిరిజనులు కల్యాణానికి తరలి వస్తుంటారు. గోదావరి నీటి ప్రవాహం ప్రమాదస్థాయికి మించి ప్రవహించినా ఆలయం పురాతన కాలం నుంచి ఇప్పటికీ ముంపుకు గురి కాలేదని పూర్వీకులు చెబుతుంటారు. ఇక్కడ వేంచేసిన వీరభద్రస్వామి కళ్యాణంతో పాటు గిరిజనులు సంప్రదాయ పద్ధతుల్లో వేటికి పూజలు కొనసాగుతున్నాయి. గోదావరి మధ్యలో ఉన్న ఈ గుట్టకు మోతెగడ్డగా పేరుండటంతో మోతెగడ్డ వీరభద్రస్వామిగా భక్తులు కొలుస్తుంటారు. స్వామిని దర్శించేందుకు భక్తులు నాటు పడవలతో గోదావరి నదిని దాటి నది మధ్యలో ఉన్న ఆలయాన్ని దర్శించుకుంటారు. కాకతీయుల కాలంలో ఈ ఆలయాన్ని నిర్మించగా అనంతరం ఈ ఆలయంలో స్వామి వారిని దర్శించేందుకు భక్తులకు అనువైన పరిస్థితులను కల్పించడంలో పాలకులు వైఫల్యం చెందారనే విమర్శలున్నాయి. ప్రభుత్వాలు మారుతున్న ఆలయ అభివృద్ధి మాత్రం అలానే ఉండిపోయిందని భక్తులు పేర్కొంటున్నారు.

ఆదర్శ మహిళ గంటా రాధ

- పేదరికం నేర్పిన గుణపాఠాలు
- దానధర్మ ట్రస్ట్ ద్వారా నిత్యం అన్నదానం



నవతెలంగాణ-మణుగూరు

జీవితంలో చేదు అనుభవాలు సమాజం నేర్పిన గుణ పాఠాలు నుండి చీదరింపులు, పేదరికం నుండి ఉద్భవించింది దానధర్మ ట్రస్ట్ చైర్‌పర్సన్ గంటా రాధా ఆమె ఆధ్వర్యంలో నిత్యం పేదవారి ఆకలి తీర్చుతూ అందరికీ ఆదర్శంగా నిలిచిన రాధకు నవతెలంగాణ ఉమెన్స్ డే శుభాకాంక్షలు. మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామంలో డెంగ్యూ జ్వరంతో చాలా మంది చనిపోయారు. అది చూసి చలించిపోయిన గంట రాధా అధికారులు, ప్రజాప్రతినిధులతో పోరాటం నిర్వహించి అధికారులను కదిలించింది. దాని కారణంగా ఆ గ్రామంలో మరణాలను జరగకుండా ఆపగలిగారు. ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా కాలం నుండి ఆకలితో అలమటించే వారికి నిరంతరం భోజనాలు అందించారు. ఆనాటి నుండి క్రమం తప్పకుండా పేద కుటుంబాలకు, పట్టణాలకు వివిధ పనుల మీద వచ్చే వారికి, వలస ఆదివాసీ కుటుంబాలకు చీదరింపులకు గురైన అభాగ్యులకు నిత్యం అన్నదానం చేస్తూనే ఉన్నారు 2022 నుంచి ఉధృతంగా ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కుటుంబాలలో వివాహాల ఖర్చులకు భయపడే అనేక కుటుంబాలకు గంట రాధా అండగా నిలిచారు. పెళ్లి చేసుకోవాలనే పేద జంటలకు ఆదర్శ వివాహాలు నిర్వహించారు. ఇప్పటివరకు సుమారు 105 కుటుంబాలు పైనే వివాహాలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. 15 వందల పేద ఆదివాసీ కుటుంబాలకు దుస్తులు, పిల్లలకు బట్టలు, ఆడవారికి చీరలు, మగవారికి టవలు, లుంగీలు అందించారు. పేదరికంతో చనిపోయిన కుటుంబాలకు సుమారు వందమందికి పైగా రూ.3 వేల నుండి 10 వేల వరకు తమ ఆర్థిక సహాయ సహకారాలు అందించారు. దహన ఖర్చుల నుండి పెద్దఖర్మల వరకు అన్ని రకాల నిత్యవసర వస్తువులను ఆ పేద కుటుంబాలకు అందించారు. 2022లో గోదావరి సృష్టించిన వరద బీభత్సం అనేక గ్రామాలు నిరాశ్రయులుగా మారారు. ఒకవైపు వరద బీభత్సం, మరోవైపు బురద, అంటు రోగాలను లెక్కచేయకుండా నాటు పడవలపై ఆహార పొట్లను అందజేశారు. బూర్గంపాడు నుండి ఏటూరు నాగారం వరకు గోదావరి ముందు ప్రాంతాల్లో నిత్యం అన్నదానం, సరుకులు పంపిణీ చేశారు. జాతీయస్థాయి, రాష్ట్రస్థాయిలో అనేకమంది ప్రజా ప్రతినిధులు అధికారుల ప్రశంసలు పొందారు. ఆమెకి ప్రత్యేక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.



ప్రజా పాలన దరఖాస్తులను శ్రద్ధగా పరిశీలించాలి : డీఆర్‌డీఓ



నవతెలంగాణ-పాల్వంచ రూరల్

ప్రజా పాలనలో దరఖాస్తు చేసి లబ్ధి చేకూరని లబ్ధిదారులు కార్యాలయానికి వచ్చినప్పుడు వారి దరఖాస్తులను రిజిస్టర్‌లో నమోదు చేసి, ఆన్లైన్లో సరిచేయాలని డీఆర్డీఓ విద్యాచందన సూచించారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రజా పాలన హెల్ప్ డెస్క్‌లో వచ్చిన దరఖాస్తులు రిజిస్టర్లో ఎంటర్ చేసినవి, ఆన్లైన్లో ఎలా చేస్తున్నారు అనే వివరాలను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, సూపరిటెండెంట్ సుధాలక్ష్మి, ఏపీవో పోరండ్ల రంగా, జిలాని తదితరులు పాల్గొన్నారు.

జేకే 5 ఉపరితల గనిలో భద్రతపై అవగాహన

నవతెలంగాణ-ఇల్లందు

స్థానిక జే.కే 5 ఉపరిత గని నందు గురువారం భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధుల నందు తమ వ్యక్తిగత రక్షణ పరికరాలైన టోపీ, బూట్లు, రేడియం జాకెట్ ధరించాలని, విధుల నందు అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి సుధాకర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్యమే.. కుటుంబ ఆరోగ్యం

- ఏ సంక్షోభం వచ్చినా మహిళలపైనే అధిక ప్రభావం
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ'తో డాక్టర్ -
-యలమంచిలి నాగమణి, చిల్డ్రన్స్ స్పెషలిస్ట్, యలమంచిలి పాలీ క్లినిక్, ఖమ్మం

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



మహిళా ఆరోగ్యమే... కుటుంబ ఆరోగ్యమని డాక్టర్ యలమంచిలి నాగమణి అన్నారు. స్త్రీ, పురుషుల మధ్య సమానత లోపిస్తోందన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా గురువారం ఆమె 'నవ తెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. వివరాలు డాక్టర్ నాగమణి మాటల్లోనే...

" సమాన అవకాశాల కల్పనలో మహిళలపై వివక్ష నేటికీ కొనసాగుతోంది. శాస్త్ర సాంకేతికతతో పాటు వివిధ రంగాల అభివృద్ధికి మహిళలు దోహదపడుతున్నారు. అయినప్పటికీ వాళ్ల ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుతున్నారు. పురుషాధిపత్యం కారణంగా నెట్ బ్యాంకింగ్ వంటి వాటిని ఉపయోగించలేకపోతున్నారు. 73% మంది మహిళలు ఆన్లైన్ వేధింపులకు గురవుతున్నారు. ప్రపంచంలో ఏ సంక్షోభం వచ్చినా దాని ప్రభావం అధికంగా మహిళలపైనే పడుతుంది. కోవిడ్-19 సంక్షోభంతో బాల్య వివాహాలు, మహిళలపై అత్యాచారాలు, బాలికల స్కూల్ డ్రాప్ ఔట్స్ గణనీయంగా పెరిగాయి. సైబర్ నేరాలూ అధికమయ్యాయి. సరైన పోషక ఆహారం అందక మహిళలు ఏదో ఒక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. దృఢంగా ఉన్న మహిళలనూ ఏదో ఒక ఆరోగ్య సమస్య వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో చిరుధాన్యాల ఆవశ్యకత పెరిగింది. మనం తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేట్స్ ప్రాధాన్యత తగ్గించి, ప్రోటీన్ తో కూడిన ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్లాక్ రైస్, రాగులు, సామలు, మినుములు, పప్పు దినుసులు వంటి వాటిని విరివిగా వినియోగించాల్సిన అవసరం ఉంది. గర్భిణీ సంబంధమైనవే కాకుండా రక్తహీనత, థ్రోట్ క్యాన్సర్, గర్భాశయ ఇన్ఫెక్షన్, థైరాయిడ్, బరువు ఎక్కువ, తక్కువ, మూత్ర సంబంధ ఇన్ఫెక్షన్లు, క్యాన్సర్ కు సంబంధించిన వైద్య పరీక్షలు, ప్రతి వారం నిర్వహించాలని ఆశిస్తున్నాను. అభివృద్ధి చెందిన దేశాల్లో 'వెల్ నెస్ క్లినిక్ 'లు ఎప్పటి నుంచో అందుబాటులో ఉన్నాయి. మన దేశంలో బాల్యవివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీల కారణంగా బరువు తక్కువ, అంగవైకల్యంతో పిల్లలు పుడుతున్నారు. మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యంగా భావించి మహిళా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. మహిళ అన్ని రంగాల్లో పురోగమించేలా సమాజం సహకారం అందించాలని ఆశిస్తున్నా.."



బీసీ బిడ్డ రవిచంద్రకే ఇవ్వాలని కేసీఆర్‌ను కోరాం

- ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు
- గాయత్రి రవి ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదు
- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- బీసీలందరం కలిసి కేసీఆర్‌కు కృతజ్ఞత తెలపాలి
- ఎంపి వద్దిరాజు రవిచంద్ర

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం జిల్లాకు చెందిన బీసీ బిడ్డ వద్దిరాజు రవిచంద్రకే రాజ్యసభ సీటు ఇచ్చి మరింతగా బీసీలను ప్రోత్సహించాలని కేసీఆర్‌ను కోరడం జరిగిందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం ఖమ్మంలో వద్దిరాజు రవిచంద్ర అభినందన, కృతజ్ఞత సభ లో నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ పలుమార్లు కేసీఆర్ వద్ద రవిచంద్ర పేరు ప్రస్తావించిన ఫలితంగా రవిచంద్రను రెండోసారి కూడా రాజ్యసభకు ఎంపిక చేయడం బీసీలకు దక్కిన అరుదైన గౌరవమని అన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ గాయత్రి రవి ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదు. ఆయన బీసీలోని అన్ని వర్గాలకు చెందిన వ్యక్తి అని అన్నారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి) రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీలు అందరం కలిసి కేసీఆర్‌కు కృతజ్ఞత తెలియజేయడానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్సీ తాతా మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఓబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, స్పోర్ట్స్ అథార్టీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్, తెలంగాణా ఉద్యమ జేఏసీ చైర్మెన్ తన్నీరు వెంకటేశం, గొర్రెలు, మేకలు అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పుట్టం పురుషోత్తం, సంఘం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల వెంకట రమణ, బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు బొమ్మెర రామమూర్తి, మాజీ ఎమ్మెల్యే లు బాణోత్ మదన్‌లాల్, హరిప్రియ, చంద్రావతి, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమలరాజు, తాటి వెంకటేశ్వర్లు, కొండబాల కోటేశ్వరరావు, మాజీ డీసీసీబీ అధ్యక్షులు కూరకుల నాగభూషణం,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి. ప్రకాష్, బీసీ కమీషన్ తొలి సభ్యులు, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరి శంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మానవతా రాయ్ , బచ్చు విజయకుమార్, మేయర్ పునుకొల్లు నీరజ తో పాటు వివిధ మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపీలు, జెడ్పీటీసీ,ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ రాష్ట్ర అధ్యక్షుడు అలవాలకు ఘన సన్మానం

నవతెలంగాణ-సత్తుపల్లి

ఇటీవల నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్‌సీసీ) పొలిటికల్ వింగ్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్‌ను గురువారం ఎన్టీఆర్‌నగర్ క్రీస్తు మందిరం ఆ కౌన్సిల్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరుణాకర్ గత 30 యేండ్లుగా క్రిస్టియన్ సమాజానికి చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కరుణాకర్‌కు జాతీయస్థాయి నాయకత్వం అందడంపై అభినందించారు. ఎన్‌సీసీ మండల అధ్యక్షుడు పిల్లి రవికిరణ్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గస్థాయి సమావేశంలో ఎన్‌సీసీ పొలిటికల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి సామేలు, 5 మండలాల అధ్యక్షులు పాల్‌రాజు, శ్రీనివాసరావు, యోబు, యోహాను, జిల్లా అధ్యక్షుడు సంగసాని శ్రీనివాస్, విజయకుమార్, వరప్రసాద్, శాంసన్, యాకోబు, యేసుపాదం, సుధాకర్ పాల్గొన్నారు.

ఆత్మహత్యకు పాల్పడిన రౌడీషీటర్

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఉరివేసుకొని ఓ రౌడీ షీటర్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్‌హెచ్‌ఓ ఎస్ఐ శ్రీరాముల శ్రీను కథనం ప్రకారం... మండలంలోని పేరాయిగూడెం పంచాయతీ మోడల్ కాలనీకు చెందిన షేక్ మస్తాన్ (46) కారు డ్రైవర్ పని చేస్తూ, గత కొంతకాలంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఓ గది అద్దెకు తీసుకొని ఉంటున్నాడు. ఈ క్రమంలో నాలుగు రోజుల క్రితం అతిగా మద్యం సేవించి మద్యం మత్తులో పొరుగు వారితో గొడవపడి వారిని దుర్భాషలాడాడు. ఆ తర్వాత స్థానిక మోడల్ కాలనీలోని తన స్నేహితుడైన ఎండి జాఫర్ ఇంటికి వచ్చి ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం కూడా అతిగా మద్యం సేవించి, స్నేహితుడి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దాంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఎస్ఐ శ్రీను ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికు తరలించారు. మృతుడు ఐదేళ్ల క్రితం ఓ వివాహితను హతమార్చాడు. ఈ కేసులో నిందితుడుగా ఉన్న మస్తాన్ పై అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ రౌడి షీట్ కుడా ఉంది. ఈ గొడవల నేపథ్యంలోనే ఇతని భార్య, కుమార్తె, కుమారుడితో కలిసి హైదరాబాద్‌లో ఉంటూ జీవనం సాగిస్తుంది. దీనిపై మృతుడి కుమార్తె షాహనాజ్ చేసిన లిఖిత పూర్వక ఫిర్యాదుపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇంతికి ఇంటిపోరు



ఏటేటా పెరుగుతున్న గృహ హింస కేసులు

- సఖి మహిళా హెల్ప్‌లైన్‌కు వచ్చే కేసుల్లో సింహభాగం ఇవే..
- జిల్లాలో గడిచిన ఐదేళ్లలో 74% డీవీ కేసులే..!
- భద్రాద్రిలోనూ ఇదే తీరు...రెండేళ్లలో 353 కేసులు
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

శాస్త్రసాంకేతికంగా ప్రపంచం పురోగమిస్తున్నా మహిళలపై హింస, వేధింపులు ఆగడం లేదు. ప్రభుత్వాలు మహిళా రక్షణకు అనేక చట్టాలు తీసుకు వస్తున్నా...ప్రజల్లో చైతన్యం నింపేందుకు అనేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నా...స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహిళా రక్షణకు సఖి వంటి హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు చేసినా...మహిళల కోసం ప్రత్యేక పోలీసుస్టేషన్‌లు, చట్టాలు తెచ్చినా స్త్రీలపై హింస మాత్రం ఆగడం లేదు. మహిళా వివక్ష మాత్రం రూపుమాయడం లేదు. మహిళలపై రకరకాల దాడులు జరుగుతున్నా దీనిలో గృహహింస ప్రధానంగా ఉంది. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహిళా హెల్ప్‌లైన్ 181, సఖి కేంద్రాలకు వస్తున్న కేసుల్లో 70శాతానికి పైగా కేసులు గృహ హింసకు సంబంధించినవే నమోదవుతుండటం గమనార్హం.

ఇల్లాలికి ఇప్పటికీ ఇంట్లోనూ హింస...

ఇల్లాలు ఇప్పటికీ ఇంట్లోనూ హింసను ఎదుర్కొంటోంది. వేధింపులకు గురవుతున్న మహిళలకు రక్షణ కవచంగా 43/2005 చట్టాన్ని అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చింది. నాడు పార్లమెంట్‌లో ఆమోదం పొందిన ఈ చట్టం 2007 నుంచి అమల్లోకి వచ్చింది. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ దీన్ని అమలు చేస్తోంది. ఆ శాఖ పీడీ దీనికి రక్షణాధికారిగా వ్యవహరిస్తున్నారు. ఐపీసీ 498 ఏ ద్వారా గృహహింస నుంచి మహిళలకు రక్షణ కల్పిస్తున్నా వేధింపులు ఆగడం లేదు. అదనపు కట్నం కోసం వేధింపులు, తాగుబోతు భర్తలతో ఇబ్బందులు, అత్తింటివారి నుంచి హింస...ఇలా రకరకాల రూపాల్లో మహిళలు గృహహింసకు గురవుతున్నారు. ఒక్క ఖమ్మం జిల్లాలోనే గడిచిన ఐదేళ్లలో సఖి కేంద్రంలో మొత్తంగా 1896 కేసులు నమోదైతే...దీనిలో 1411 కేసులు డొమెస్టిక్ వాయిలెన్స్‌కు చెందినవే కావడం, అలాగే భద్రాద్రి కొత్తగూడెంలో రెండేళ్లలో 353 గృహహింస కేసులు నమోదవడం గమనార్హం. ప్రేమపేరుతో మోసం చేసిన కేసులు 25, వరకట్న వేధింపుల కేసులు 19 భద్రాద్రి జిల్లాలో నమోదయ్యాయి. ఖమ్మం జిల్లాలో రెండేళ్లలో సఖి కేంద్రానికి వచ్చిన ఫిర్యాదులు 652 అయితే వీటిలో గృహహింస కేసులే 520 అంటే 79% కేసులు ఇవే ఉండటం గమనార్హం. ఈ కేసుల్లో 50 మందికి శక్తిసదన్ కింద ఆశ్రయం ఇస్తున్నారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఇంకా ఎంతో మంది కుటుంబ పరువు కోసం రచ్చకెక్కడం ఇష్టం లేక సతమతమవుతున్నవారున్నారు.

కౌన్సెలింగ్‌తో సర్దుకుంటున్న కొన్ని వివాదాలు...

మహిళా భద్రత విభాగానికి వచ్చే గృహ హింస ఫిర్యాదులపై సఖి, భరోసా సెంటర్ల ద్వారా, అవి అందుబాటులో లేని ప్రాంతాల్లో పోలీసుస్టేషన్‌లలో ప్రయివేటు కౌన్సెలర్ల ద్వారా కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. సమస్య తీవ్రతను బట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఫిర్యాదుల్లో కొన్నింటిని కుటుంబీకుల మధ్య సయోధ్య కుదర్చడం ద్వారా పరిష్కరిస్తున్నట్లు సఖి కేంద్రం అధికారులు తెలిపారు.



బీజేపీ పాలనలో పెరిగిన వేధింపులు

బుగ్గవీటి సరళ, ఐద్వా రాష్ట్ర నాయకురాలు

బీజేపీ పాలనలో గత పదేళ్లుగా మహిళలపై దాడులు అధికమయ్యాయి. మహిళలను వంటింటికి పరిమితం చేసే మనుధర్మశాస్త్రాన్ని ఆచరణలో పెట్టాలనే లక్ష్యంతో మోడీ పాలన సాగుతోంది. మహిళలు మరింత వెనుకబాటుకు గురయ్యేలా బీజేపీ పాలన పద్ధతులు ఉండటం ఆందోళన కలిగించే అంశం. మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉంది.

వృద్ధ మహిళలకూ వెతలు...

వృద్ధాప్యంలో ఉన్న మహిళలకూ వెతలు తప్పడం లేదు. 40 ఏళ్లపాటు కుటుంబానికి అన్ని విధాలా అండదండగా ఉండి...పిల్లల పెళ్లిళ్లు చేసి, భర్తను కోల్పోయి ఒంటరిగా మిగులుతున్న వృద్ధులు సైతం అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఖమ్మం జిల్లాలోనే గృహహింస కేసుల తర్వాత అధిక కేసులు వృద్ధ మహిళలకు ఎదురవుతున్న ఇబ్బందులకు సంబంధించినవిగా ఉన్నాయి. సఖీ కేంద్రంలో రెండేళ్లలో 22 కేసులు నమోదయ్యాయి. మొత్తం కేసుల్లో ఐదుశాతం ఈ తరహా కేసులున్నాయి. ఆ తర్వాత ఆస్తుల కోసం మహిళలను వేధించడం, ప్రేమపేరుతో మోసానికి గురవుతున్న వారి సంఖ్య కూడా ఏటేటా పెరుగుతున్నాయి. మహిళల్లో వస్తున్న అవేర్‌నెస్, భరోసా కూడా గృహహింస వేధింపులపై ఫిర్యాదులు పెరగడానికి ఓ కారణంగా నిపుణులు చెబుతున్నారు.



దుర్గా మల్లిఖార్జునుడు ఓ చారిత్రక చిహ్నం

- మారగాని శ్రీనివాసరావు

నవతెలంగాణ-దమ్మపేట



మండలంలోని గురవాయిగూడెం వద్ద ఉన్న ప్రజలు దుర్గం గట్టుగా పిల్చుకునే శివాలయంలో నెలకొని ఉన్న దుర్గా మల్లికార్జున స్వామి చారిత్రక చిహ్నమని అన్నపురెడ్డిపల్లి శివాలయం శాశ్వత ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు పేర్కొన్నారు. మారగాని శ్రీనివాసరావు పురాతన దేవాలయాలను పునరుద్ధరించడమే కాకుండా అన్నపురెడ్డిపల్లిలో ఎన్నో వ్యయ, ప్రయాసలకు శ్రమకోర్చి శివాలయాన్ని నిర్మించడమే కాకుండా దమ్మపేట మండలంలో నాచారం, సీతారామపురం, గండుగులపల్లి, ములకలపల్లి మండలం, అశ్వరావుపేట మండలం మామిళ్ల వారి గూడెంలో అనేక దేవాలయాలను పునరుద్ధరించారు. దీనిలో భాగంగా దమ్మపేట దుర్గమ్మ గుడిని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం రాబోవు కాలంలో పెద్ద పర్యాటక క్షేత్రం అవుతుందని ఈ కొండపై ఉన్న దుర్గా మల్లికార్జునుడు అనేక చారిత్రక విషయాలకు సాక్షిగా ఉండాలని ఇక్కడ ఉన్న శివలింగం అద్భుతమైనదన్నారు. ఈ చారిత్రక నిర్మాణం కనుమరుగు కాకుండా తాను అన్నపరెడ్డి పల్లెలో ఏ విధంగా అయితే శివాలయం నిర్మాణానికి కృషి చేశానో అదేవిధంగా దుర్గం గట్టు దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. పురాతన దేవాలయాలు జీర్ణోద్ధరణకు ప్రభుత్వం కేటాయించే రూ.50 లక్షలు ప్రభుత్వం ద్వారా గాని దేవాదాయ శాఖ ద్వారా గాని అటవీ శాఖ ఏకో టూరిజం ద్వారా గాని దుర్గంగట్టు వద్ద శివాలయం నిర్మాణానికి ప్రజల సహకారంతో ఈ చారిత్రక ప్రదేశాన్ని అభివృద్ధి పరచడానికి పురాతన దేవాలయాలను అభివృద్ధి పరచడానికి తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరావు, కొయ్యల అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతులకు న్యాయం చేయాలి

- సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి రామకృష్ణ

నవతెలంగాణ-ములకలపల్లి

నకిలీ విత్తనాలతో మోసపోయిన తాళ్ళపాయి గిరిజన రైతులకు నష్ట పరిహారం అందించి, విత్తనాలు అందించిన విత్తనాల దుకాణంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ డిమాండ్ చేసారు. నకిలీ విత్తనాలతో మోసపోయిన తాళ్ళపాయి గిరిజన రైతులకు మద్దతుగా జన్నాథపురం గ్రామంలో ఏర్పాటు చేసిన అఖిలభారత ప్రగతి శీల రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన రైతులు కాబట్టే న్యాయం చేయడంలో అధికారులు, ప్రభుత్వం, విత్తన కంపెనీలు ఉదాసీనత వహిస్తున్నాయన్నారు. ఇదే బాలాజీ ఫెర్టిలైజర్ విత్తనాల దుకాణంలో మాదారం గ్రామానికి చెందిన గిరిజనేతర రైతుకు కాలం చెల్లిన పురుగు మందులు విక్రయించి పది ఎకరాలలో పంట నష్టపోయిన దాకలాలు అనేకం వున్నాయన్నారు. రైతుకు న్యాయం చేయాని పక్షంలో రైతుల పక్షాన ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుగంటి లక్ష్మణ్, యర్రగొర్ల రామారావు, నాగేశ్వరరావు, రాజు, మహేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆటలపోటీలు

నవతెలంగాణ-కారేపల్లి

మహిళా సాధికారితతోనే సమాజాపురోగాభివృద్ధి సాధ్యమని ఎంపీడీవో జీ.సురేందర్, ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కారేపల్లి సెర్ప్(ఐకేపీ) కార్యాలయంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురష్కరించుకోని మండలంలోని గ్రామసమాఖ్యల మహిళలకు వివిధ అంశాలల్లో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు ఎంపీడీవో, ఏపీఎం లు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహిళ శక్తిని గుర్తించిన ప్రభుత్వాలు వారిని ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ప్రోత్సహిస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సహాన్ని అందిపుచ్చుకోని ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు ఇర్ప సుహాసిని, జిగట లక్ష్మి, సీసీలు చైతన్య, పగడాల పుష్ప, గౌసియా బేగం, విజయలక్ష్మి, వెంకన్న, అకౌంటెంట్ నాగలక్ష్మి గ్రామ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ సంఘాల సహాయకులు పాల్గొన్నారు.



సీనియర్ న్యాయవాది బొల్లెపల్లి మృతి

- కొత్తగూడెం బార్ అసోసియేషన్ నివాళి

నవతెలంగాణ-కొత్తగూడెం లీగల్



ప్రముఖ న్యాయవాది, అభ్యుదయ వాది, వామపక్ష అభిమాని బొల్లేపల్లి లక్ష్మీనారాయణ గురువారం మృతి చెందారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ నివాళి అర్పించింది. ఈ సందర్భంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడు మాట్లాడుతూ బొల్లెపల్లి అకాల మరణం తీరనిలోటు అన్నారు. కొత్తగూడెం కోర్టులో సుమారు 60 సంవత్సరాలు సివిల్, క్రిమినల్ లాయర్‌గా తనదైన ముద్ర వేసిన గొప్ప వ్యక్తి బొల్లేపల్లి అని తెలిపారు. గంభీరమైన ఆజానుబాహు విగ్రహం, కంచు కంఠం లాంటి స్వరం, బొల్లేపల్లి అన్నారు. ఆయన అంత్యక్రియలు శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమౌతాయని తెలిపారు. కొత్తగూడెం శ్రీనగర్ కాలనీలోని ఆయన స్వగృహంలో భౌతికకాయాన్ని సందర్శించిన వారిలో బార్ ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, న్యాయవాదులు వై.ఉదయ భాస్కర్ రావు, కె.పుల్లయ్య, ఆర్. విజయ్ కుమార్, జి.రామచంద్రారెడ్డి, అనుబ్రోలు రాం ప్రసాద్, జె.పద్మనాభరావు, అరికాల రవి కుమార్, గడిదేసి కాంతయ్య, భాగం మాధవ రావు, ఇమ్మడి రవి తదితరులు ఉన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలి

నవతెలంగాణ-జూలూరుపాడు



మండల పరిధిలోని పడమట నర్సాపురం రామాలయం వద్ద అతి తక్కువ ఎత్తులో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. నిత్యం భక్తులతో రద్దీగా ఉండే గుడి ప్రాంగాణానికి అతి సమీపంలో ఉన్నందున ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బూర్గంపాడు



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో టీఎస్ యుటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేజీ బీవీ పాఠశాల నుండి వరలక్ష్మి ఈ సభకు అధ్యక్షత వహించారు. మహిళల స్థితిగతులు చర్చిస్తూ మహిళాభివృద్ధికి జరిగిన పోరాటాలు కృషి వంటి వివరిస్తూ పలువురు ప్రసంగించారు. ఈ సభలో పద్మావతి, ఉషశ్రీ, ఉమాదేవి, శ్రీదేవి, సునీత, పరమేశ్వరి తదితరులు మాట్లాడారు. మంగవేణి, జయశ్రీ, అనిత దివ్యచంద్రిక తదితరులు నాయకత్వం వహించారు. మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం.సత్యనారాయణ, టి.రమేష్ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

దమ్మపేట : మండల పరిధిలోని అంకంపాలెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం తోలేం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమణ, శ్యామల, వెంకట రమణ, రామకృష్ణ, వీరభద్రం, శ్రీను, కృష్ణ ప్రసాద్, రత్న అనూష తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో : యూటీఎఫ్ ఆధ్వర్యంలో గండుగులపల్లిలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం భూలక్ష్మి అధ్యక్షతన జరిగింది. యూటీఎఫ్ మండల నాయకులు కనకదుర్గ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ జ్యోతి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, పైడి వెంకటేశ్వరరావు, సోయం ప్రసాదు, మల్లిఖార్జునరావు, జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, అంజలి, శ్రీనివాసరావు, ప్రసాదు, సూరమ్మ, శారద, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవి పల్లి : మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భూక్య సోనా అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు సాంబశివరావు విచ్చేసి మహిళా మణులకు శాల్వతో సత్కరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, ఎంపీడీవో, ఎంపీవో, సూపరిటెండెంట్, ఆఫీస్ సిబ్బంది. పాల్గొన్నారు.

బూర్గంపాడు : మహిళలంతా ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు రావాలని జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. బూర్గంపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవో సమ్మయ్య అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ హాజరయ్యారు. పలువురు మహిళలను ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిరిపురపు స్వప్న, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బి-బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, వివిధ పార్టీలకు చెందిన మహిళా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం : మండలంలోని నర్సాపురం గ్రామంలో గల సూధీరెడ్డి నాగిరెడ్డి ఆది లక్ష్మమ్మ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ అనిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు ఆర్.కే జయ, తెల్లం సరస్వతి, తాటి సీత, కల్తీ లక్ష్మి, గుండి నాగమణి, పారిశుధ్య కార్మికులు తులసి, స్వరూపలను పాఠశాల సిబ్బంది శాలువులతో సత్కరించారు.

మహిళలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి : జీఎం

మణుగూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అన్నారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం ఇల్లందు క్లబ్‌లో జరిగిన వేడుకలకు ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ సమాజంలో, దేశాభివృద్ధిలో స్త్రీ పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదన్నారు. ఈనాటి సన్మాన గ్రహీతులైన డీజీఎం (ఫీనాన్స్) ఎం.అనురాధ, తెలుగు టీచర్, సింగరేణి హై స్కూల్, బోడ సరిత, అలాగే కుమారి మ్యాథ్స్ జీ.ప్రియాంకా వారి సేవలను అభినందిస్తూ శాలువా పుష్పగుచ్ఛం జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. పలువురు మహిళలు, యువతులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఎం.నర్సీ రెడ్డి, డిజియం(పర్సనల్) యస్.రమేష్, సీఎంఓఏఐ ప్రతినిధి డిజిఎం(ఈఅండ్ఎం) డి.శ్రీనివాస్, వై.రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో....

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం సమాజంలో విశిష్ట సేవలు అందిస్తున్న నలుగురు మహిళా మణులు, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు జి.నాగశ్రీ, పి.భానుమతి, ఆరిఫా రోష్ని, వృధాశ్రమ నిర్వాకరాలు ఎస్.కె షానాజ్, అమ్మ నాన్న వృద్ధాశ్రమ నిర్వాహకులు భూక్యా కాంతమ్మ శాలువాలు మేమేంటోలు, బహుమతులతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయ రాలు నాగశ్రీ మాట్లాడారు. అదేవిధంగా చార్టర్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ హరిబాబు, గాజుల పూర్ణ చందర్ రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గాజుల పూర్ణ చందర్ రావు, సెక్రటరీ మీరా హుస్సేన్, అడబాల ముత్తం శెట్టి, నాగేశ్వరరావు, రాంబాబు, తార ప్రసాద్, బుజ్జమ్మ, నాగ దేవి, సీతా రత్నం, టీచర్స్ ఇంద్ర సేనా రెడ్డి, శ్రీదేవి పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

నవచిత్రం



చేతన్ కృష్ణ, హెబ్బాపటేల్

ధూం ధాం..

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయి కిశోర్ మచ్చ రూపొంది స్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ సినిమా ఈ సమ్మర్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మూవీ టీమ్ ఆన్ లొకేషన్‌లో రిలీజ్ చేశారు.

వెయ్ దరువెయ్ రిలీజ్‌కి రెడీ

సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్లుగా సాయి తేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ మీద దేవరాజు పొత్తూరు నిర్మించిన చిత్రం 'వెయ్ దరువెయ్'. లక్ష్మీనారాయణ పొత్తూరు సమర్పణలో వస్తున్న ఈ మూవీకి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం బాధ్యతల్ని నవీన్ రెడ్డి నిర్వర్తిస్తున్నారు. ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరీష్ శంకర్ మాట్లాడుతూ,' కేవీఆర్ మాట్లాడితే నేరుగా గుండెకు తాకుతోంది. ఇంత తక్కువ టైంలో నిర్మాత దేవరాజ్, దర్శకుడు నవీన్ రెడ్డి ఈ సినిమాను గొప్పగా తీశారు. సాయి రామ్ శంకర్ నాకు బ్రదర్‌లాంటి వాడు. అతని ఫుల్ ఎనర్జీ ని ఈ చిత్రంలో చూడబోతున్నారు. ఈ సినిమాలోని పాట లు, లిరిక్స్ బాగున్నాయి. భీమ్స్ మంచి పాటలే కాదు.. మంచి మాట లు కూడా మాట్లాడతాడని తెలిసింది. ఈ సినిమాలో కామారెడ్డి నుంచి హీరో వస్తాడు. కానీ కామారెడ్డి నుంచి హీరోలే వస్తారని కేవీఆర్ నిరూపించారు. ఈనెల 15న ఈ చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయాలి' అని అన్నారు.

'తక్కువ డబ్బుతో ఎక్కువ ఆనందాన్ని సినిమా ఇస్తుంది. సినిమా అనేది వ్యసనం కాదు. హరీష్, మాలా శ్రీ ప్రేమ ఖైదీ సినిమా కోసం ఆడిషన్స్‌కి వెళ్లాను. ప్రభాస్ శ్రీను, సత్యం రాజేష్ వంటి హాస్యనటులంటే నాకు చాలా ఇష్టం. ఒక సినిమా హిట్టయితే ఎన్నో కుటుంబాల్లో సంతోషం నిండు తుంది. వచ్చిన సక్సెస్‌ను కాపాడుకోవడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది' అని కామారెడ్డి ఎమ్మెల్యే కేవీ రమణా రెడ్డి తెలిపారు.

నిర్మాత దేవరాజ్ మాట్లాడుతూ, 'ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. సినిమా కచ్చితంగా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది' అని చెప్పారు. డైరెక్టర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, 'మా ఈవెంట్‌కు గెస్టుగా వచ్చిన హరీష్ శంకర్‌కి, కేవీఆర్‌కి థ్యాంక్స్. కథ చెప్పిన వెంటనే నిర్మాత దేవరాజ్ ఓకే చెప్పారు. సాయి రామ్ శంకర్ మా చిత్రానికి ఎంతో కష్టపడ్డారు. ఈనెల 15న ఈ మూవీ రాబోతోంది. ఆడియెన్స్ అంతా మా సినిమాను చూడండి' అని అన్నారు.



సాయి రామ్ శంకర్ మాట్లాడుతూ, 'కమర్షియల్‌గా తీసిన ఈ సినిమాకు భీమ్స్ మంచి పాటలు, ఆర్ఆర్ ఇచ్చారు. ఈ సినిమాలో ప్రభాస్ శ్రీను అన్నకి మంచి పాత్ర దొరికింది. సత్యం రాజేష్‌ను మేం బాగా ఇబ్బంది పెట్టాం (నవ్వుతూ). మా నిర్మాతకు సినిమాలంటే ప్యాషన్. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. బంపర్ ఆఫర్, అమ్మనాన్న ఓ తమిళమ్మాయి లాంటి ఎమోషన్స్‌తో ఈ సినిమా ఉంటుంది. చాలా తక్కువ టైంలో ఈ సినిమాను దర్శకుడు అద్భుతంగా తీశారు. సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థ్యాంక్స్. మార్చి 15న మా సినిమా రాబోతోంది.' అని చెప్పారు.

దీన్ తననా..

తెలుగు, హిందీ భాషల్లో నిర్మిస్తున్న ద్విభాషా చిత్రం గురువారం లండన్‌లో ప్రారంభమైంది. పవన్ కల్యాణ్ 'బ్రో' చిత్రంలో సాయిధరమ్ తేజ్ తమ్ముడిగా నటించిన శ్రీనివాస్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఏ స్టార్ ప్రొడక్షన్స్, ఏబి ఇంటర్‌నేషనల్ ఫిలింస్, అనిక ప్రొడక్షన్‌లు సంయుక్తంగా ఈ 'దీన్ తననా' చిత్రాన్ని హుస్సేన్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నాయి. తొలి షాట్‌ను నటుడు అలీ, శ్రీనివాస్‌లపై చిత్రీకరించారు. పదిరోజుల పాటు లండన్‌లోనే తొలి షెడ్యూల్ నిర్వహిస్తారు.



అలీ





కారును ఢీకొన్న వాటర్ ట్యాంకర్ ..చిన్నారి మృతి

- మరో నలుగురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-రాజేంద్రనగర్

అతివేగంగా నడుపుతున్న వాటర్ ట్యాంకర్ ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టిన ఘటనలో మూడేండ్ల పాప అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాతబస్తీ నవాబ్‌కుంట ప్రాంతానికి చెందిన ఓ కుటుంబం గురువారం మొయినాబాద్ నుంచి రాజేంద్రనగర్‌కు కారులో వెళ్తున్నారు. అయితే హిమాయత్ సాగర్ సర్వీస్ రోడ్ వద్ద అతివేగంగా ఎదురుగా వస్తున్న వాటర్ ట్యాంకర్ ఈ కారుని ఢీ కొట్టింది. దాంతో అందులో ప్రయాణిస్తున్న చిన్నారి సమీరా ఫాతిమా అక్కడికక్కడే మృతి చెందింది. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన తోటి ప్రయాణికులు.. పోలీసులకు, 108 సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తీవ్రంగా గాయపడిన నలుగురిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు వాటర్ ట్యాంకర్ డ్రైవర్ అతివేగమే కారణమని పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న వాటర్ ట్యాంకర్ డ్రైవర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

వర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

- ఉన్నత విద్యామండలి చైర్మెన్‌కు వర్సిటీ కాంట్రాక్టు టీచర్ల జేఏసీ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా 14 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1,445 మంది కాంట్రాక్టు అధ్యాపకులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్ల జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్ ఎస్‌కే మహమూద్‌ను ఆ సంఘం చైర్మెన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోథ్, వర్కింగ్ చైర్మెన్ ఎం రామేశ్వరరావు నేతృత్వంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్ల జేఏసీ కో చైర్మెన్ జి వెంకటేశ్వర్లు, నాయకులు రవీందర్‌రెడ్డి, పెంచాల శ్రీనివాస్, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టులో సర్కారుకు షాక్

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టింది. కోర్టులో నడుస్తున్న కేసును పక్కన పెట్టి ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. గవర్నర్ సైతం సర్కార్ సిఫారసుకు ఆమోదం తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం వీరి ఎన్నికను అధికారికంగా ప్రకటించడంతో గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. తమ నియామకానికి సంబంధించిన కేసు కోర్టులో పెండింగ్‌లో ఉండగా ప్రభుత్వం కొత్త వారిని ఎలా సిఫారసు చేస్తుంది? గవర్నర్ దాన్ని ఎలా ఆమోదిస్తారు? అంటూ మరోసారి దాసోజు, కుర్రా కోర్టు తలుపు తట్టారు. తమ పిటిషన్‌పై తీర్పు వెలువడే వరకు నియామకాలు ఆపాలని అభ్యర్థించడంతో ప్రమాణ స్వీకారం ఆగింది. ఈ మధ్య కాలంలో ఈ కేసుకు సంబంధించి పలు దఫాలుగా విచారణ జరిగింది. పిటిషనర్లు, రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ తరపున సుదీర్ఘ వాదనల అనంతరం సర్కార్ జారీ చేసిన గెజిట్‌ను కొట్టి వేస్తూ గురువారం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. క్యాబినెట్ నిర్ణయాన్ని నేరుగా తిరస్కరించకుండా వెనక్కి తిరిగి పంపించాల్సిందని అభిప్రాయ పడింది. రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్సీల నియామకంపై పున:సమీక్షించాలని ఆదేశించింది.

చారిత్రాత్మక తీర్పు : దాసోజు, కుర్రా

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకంపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్రా సత్య నారాయణ పేర్కొన్నారు. ఎమ్మెల్సీలుగా ఎన్నికయేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5)లో పేర్కొన్న అర్హత ప్రమాణాలకు తమకు సరిపోతాయని తెలిపారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో తమ అభ్యర్థిత్వాలను మరోసారి పరిశీలించాలని వారు గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

అరాచక శక్తులకు కేంద్రంగా సందేశ్ ఖలీ ప్రాంతం

వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్

ఆ ప్రాంత బాధితులకు వ్యకాస పరామర్శ

- మమతా, బీజేపీ సష్టించిన అరాచక గ్యాంగ్ లీడరే షాజహాన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర 24 పర్గణ జిల్లాలో సందేశ్ ఖలీ ప్రాంతం అరాచక శక్తులకు కేంద్రంగా మారిందని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ అన్నారు. సందేశ్ ఖలీ ప్రాంతంలో అరాచకాలకు గురైన గిరిజన ప్రజలకు వ్యకాస అండగా ఉంటుందని తెలిపారు. సందేశ్ ఖలీ బాధితులను విచారించి వారి బాధలను పరిశీలించి వారికి మనోధైర్యం కల్పించేందుకు వెళ్లిన వ్యవసాయ కార్మిక సంఘం బృందంలో వెంకట్‌తో పాటు వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు తుషార్ ఘోష్, అమియా పాత్ర తదితరులు ఉన్నారు. ఈ బృందం ముందు బాధితులు తమ గోడు వెల్ల బోసుకున్నారు. 2011 నుండి సందేశ్ ఖలీ ప్రాంతంలో నిరుపేద గిరిజనులు ఎదుర్కొంటున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని తెలిపారు. ఆ ప్రాంతంలోని ఐదు పంచాయతీలను 2011 నాటికి లెఫ్ట్ ఫ్రంట్ గెలిచిందని, తృణమూల్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం నామినేషన్ వేసే అవకాశం కూడా లేకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. ఈ అరాచక గుంపులకు వ్యతిరేకంగా పోరాడుతున్న మాజీ శాసనసభ్యులు, గిరిజన ప్రజల నేత నిరాపత్ సర్దార్‌కు, వారి బృందానికి అభినందనలు తెలియజేసే కార్యక్రమాన్ని వ్యకాస బుధవారం కలకత్తాలో నిర్వహించింది. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మమతా బెనర్జీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలు సృష్టించిన అరాచక గ్యాంగులు బెంగాల్ రాష్ట్రమంతటా అకత్యాలకు తెగబడుతున్నారని అన్నారు. గత వామపక్ష ప్రభుత్వం పేదలకు భూములు పంచి వారి జీవితాలకు, భవిష్యత్తుకు భద్రతను కల్పించగా, మమత అధికారంలోకి రాగానే అరాచక శక్తుల చేతుల్లోకి అధికారం చేరిందని, కేంద్రంలోని బీజేపీ అండదండలతో విచ్చలవిడి భూ ఆక్రమణలు, కబ్జాలకు టీఎంసీ పార్టీ నేతలు తెగబడ్డారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ కబ్జాలను అడ్డుకున్న వారిపై దాడులు, దౌర్జన్యాలు, హత్యాకాండ సాగించారని, వారి అరాచకాలను ప్రశ్నించిన మహిళలపై అమానుషమైన మానభంగాలు చేశారని ఆయన తెలిపారు. ఇటువంటి అరాచక గుంపును ఆసరా చేసుకుని ఎన్నికల్లో లబ్ది పొందే దానికోసం ఇటు తృణమూల్ కాంగ్రెస్, అటు బీజేపీ ప్రభుత్వాలు చట్టాపట్టాలేసుకుని సాగాయని అన్నారు.

ప్రస్తుతం ఎన్నికలు దగ్గర పడుతున్న స్థితిలో తమ స్వార్థ ప్రయోజనాల కోసం బీజేపీ, టీఎంసీ ఒకదానిపై ఒకటి దుమ్మెత్తి పోసుకుంటు న్నాయని అన్నారు. రాష్ట్రంలోని తృణమూల్ కాంగ్రెస్ ఈ అరాచకాలకు పాల్పడుతున్న షేక్ షాజహాన్‌ను నిలువరించేందుకు కానీ, అరెస్టు చేసే దానికి కానీ ఎటువంటి ప్రయత్నం చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టులు తీవ్రంగా మందలించి, హెచ్చరించిన తర్వాత మాత్రమే ఆ నిందితున్ని అరెస్ట్ చేయటం, కేసును సీబీఐకి అప్పగించడం జరిగిందని తెలిపారు. దోషులను అరెస్టు చేయడం చేతగాని ప్రభుత్వం వారి దౌర్జన్యాలను అడ్డుకుంటున్న గిరిజన నేత, మాజీ శాసనసభ్యులు నిరాఫర్ సర్దారుపై భౌతిక దాడులు చేసి అక్రమంగా అరెస్టు చేసి బెయిల్ కూడా రాకుండా అమానుషంగా 20 రోజులు పాటు జైల్లో నిర్బంధించిందని అన్నారు. ఈ చర్యలను తీవ్రంగా పరిగణిస్తూ సుప్రీంకోర్టు టీఎంసీ ప్రభుత్వానికి చివాట్లు పెట్టిన తర్వాతే నీరా సర్దార్ని విడుదల చేయడం, అరాచక గ్యాంగ్ లీడర్ షాజహాన్‌ను అరెస్టు చేసినట్టు తెలిపారు.

సందేశ్ ఖలీలో జరుగుతున్న ఈ అరాచకాలను ఎదుర్కొం టున్న పేదలను ఆసరా చేసుకుని, అల్లర్లను మరింత పెంచి బెంగా ల్లో హిందూమత ఉన్మాదాన్ని రగిలిం చేందుకు బీజేపీ కుట్రలు, కుయుక్తులకు పాల్పడుతున్నదని అన్నారు. బీజేపీ ఉన్మాద చర్యలను బెంగాల్ ప్రజలు హర్షించరని, కచ్చితంగా తిప్పి కొడతారని ఆయన అన్నారు. బెంగాల్ ప్రజలు ప్రజాస్వామిక వాదులని, బీజేపీ తృణ మూల్ అరాచకాలు ఎదురొడ్డి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య వాతావరణం కోసం పోరాడుతున్న బాధితులకు అండగా వ్యవసాయ కార్మిక సంఘం విస్తృతంగా రాష్ట్రవ్యాప్త ప్రచారం చేయబోతున్నదని అన్నా రు. 25 లక్షల మంది ప్రజలను కలవాలని, గ్రామ గ్రామాన జనరల్ బాడీ సమావేశాలు జరపాలని, బాధితులకు అండగా ప్రజాతంత్ర వాదులందరిని సమీకరించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

కాంటినెంటల్ ఆస్పత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



హైదరాబాద్ : మార్చి 8 మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంటినెంటల్ ఆస్పత్రిలో ప్రతీ సంవత్సరంలాగే గురువారం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఎంటర్ ప్రెన్యూర్స్ తో, ఆస్పత్రిలోనే ఒక ఉమెన్ బజార్‌ను ఏర్పాటు చేశారు. ఈ బజార్‌లో మహిళలు సొంతంగా చేపట్టిన బిజినెస్, అందులో వారి ప్రతిభను స్టాల్స్ రూపంలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో 27 మంది మహిళలు పాల్గొనగా ఒక్కో బిజినెస్ ఉమెన్‌ది ఒక్కో విజయగాధ.కాంటినెంటల్ ఆస్పత్రి చైర్మెన్ డాక్టర్ గురు ఎన్‌రెడ్డి మాట్లా డుతూ మహిళలు వారనుకున్న గమ్యాన్ని చేరడానికి పోరాడుతున్న తీరు అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఇలాంటి వారందరికీ తమ ఆస్పత్రి ఎల్ల ప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ వేడుకల్లో ఒక ఫైర్ సైడ్ చాట్‌సెషన్ నూ నిర్వహించారు. ఇందులో వి హబ్ సీఈవో దీప్తి రావుల, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ సుతాప పొద్దార్ రాయ్, బీజేపీ నేషనల్ పాలసీ ఇన్‌చార్జి కరుణ గోపాల్ పాల్గొని ఆస్పత్రి సిబ్బందికి విలువైన సూచనలి చ్చారు. ఈ ఆస్పత్రిలో మార్చి 1 నుంచి రియల్ డైమండ్స్ ఆఫ్ హైదరాబాద్ పేరుతో ఓ కార్యక్రమమూ చేపట్టారు. అనంతరం అత్యుత్త మసేవలందించిన మహిళా ఉద్యోగులు, డాక్టర్లను అవార్డులతోసత్కరించారు.

తాడిచర్ల సింగరేణికే

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- తాడిచర్ల కోల్ బ్లాక్-2 ప్రేయర్ అప్రూవల్‌కు కేంద్రం సానుకూలం
- నైని బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తికి అడ్డంకులు తొలగించాలని కేంద్ర మంత్రికి వినతి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తాడిచర్ల కోల్ బ్లాక్ -2లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ బొగ్గు ఉత్పత్తి చేయడానికి త్వరలోనే కేంద్ర ప్రభుత్వం ప్రేయర్ అప్రూవల్‌కు సానుకూలంగా స్పందించడం తెలంగాణ రాష్ట్రానికి, సింగరేణి కాలరీస్ సంస్థకు శుభవార్తని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణికి కావాల్సిన కోల్ బ్లాక్స్, సింగరేణి సమస్యలు, సింగరేణి అవసరాల గురించి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి, వర్చువల్ మీటరింగ్ విధానంతో పేదల ఇండ్లకు సౌర విద్యుత్తునందించే విషయమై కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్.కె సింగ్‌ను వేర్వేరుగా కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అవసరాలు, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రంలో సింగరేణి సమస్యలు, కేటాయించాల్సిన బొగ్గు గనులు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రధాన మంత్రి సూర్యగర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం అమలుపై చర్చించినట్టు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తాడిచర్ల కోల్ బ్లాక్ -2 బొగ్గు బ్లాక్‌ను 2013లో సింగరేణి కాలరీస్ సంస్థకు కేటాయించారన్నారు. తాడిచర్ల కోల్ బ్లాక్ -2లో దాదాపు 5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశం ఉందన్నారు. 30 సంవత్సరాల పాటు 182 మిలియన్ టన్నులు బొగ్గు నిక్షేపాలను వెలికితీసే అవకాశం ఉందని చెప్పారు. ఈ మైనింగ్‌ను గత ప్రభుత్వం ప్రొడక్షన్‌లోకి తీసుకొచ్చుంటే సింగరేణి సంస్థకు లాభాలు సమకూరేవన్నారు. తాడిచర్ల కోల్ బ్లాక్ -2లో బొగ్గు ఉత్పత్తికి గత ప్రభుత్వం పదేండ్లుగా ప్రేయర్ అప్రూవల్ తీసుకురాకపోవడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి, సింగరేణి సంస్థకు ఆర్థికంగా తీవ్ర నష్టం చేసిందన్నారు. తెలంగాణలో పెరుగుతున్న ప్రజల విద్యుత్తు డిమాండ్ అవసరాలను తీర్చడానికి బొగ్గు ఉత్పత్తులను పెంచాలని, ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి విన్నవించడం వల్ల తాడిచర్ల కోల్ బ్లాక్-2లో సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తికి ప్రేయర్ అప్రూవల్ త్వరలోనే ఇస్తామని సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర బొగ్గు గనుల మంత్రిని కలవడం వల్ల రాష్ట్రానికి మంచి మేలు జరిగిందన్నారు. తాడిచర్ల కోల్ బ్లాక్-2 మైనింగ్‌ను ప్రొడక్షన్‌లోకి తీసుకురావడం వల్ల సింగరేణి కాలరీస్‌కు లాభాలు, తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం రానుందన్నారు.

కేంద్ర విద్యుత్తు మంత్రికి వినతి

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రధానమంత్రి సూర్యగర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్తు సబ్ స్టేషన్స్‌లో ఉన్న పరిసర ప్రాంతాల్లో వర్చువల్ మీటరింగ్ విధానంతో సోలార్ ప్యానల్‌లను ఏర్పాటు చేసి అక్కడి నుంచే పేదల ఇండ్లకు కరెంటు సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రతిపాదనలను కేంద్ర విద్యుత్తు మంత్రి ఆర్.కె సింగ్‌కు అందజేసినట్టు తెలిపారు. ప్రధానమంత్రి సూర్యగర్ ముఫ్త్ బిజిలి యోజన పథకంలో రూఫ్‌టాప్ సోలార్ విదుత్తు ఉత్పత్తికి కేంద్ర ఇస్తున్న సబ్సిడీ పొందడానికి చాలా మంది పేదలు తమ ఇండ్లపై రూఫ్‌టాప్ వేయించుకోవడానికి అవకాశం లేకపోవడంతో పాటు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోలేని పరిస్థితుల్లో ఈ పథకానికి దూరమయ్యే అవకాశం ఉందన్నారు. వారికి ప్రయోజనం కల్గించడానికి వర్చువల్ మీటరింగ్ విధానాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని కోరినట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ కాకుండా ఇతర అమౌంట్ మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఈ పథకాన్ని ముందుకు తీసుకుపోవాలనే ఆలోచనతో కార్యాచరణను సిద్ధం చేశామన్నారు. కేంద్రానికి సమర్పించిన మా ప్రతిపాదన సోలరైజేషన్‌ను త్వరగా ప్రజలకందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. పేదలకు మేలు చేసేందుకు చేసిన మా ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని సమగ్ర పరిశీలన చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్టు భట్టి వెల్లడించారు. డిప్యూటీ సీఎం వెంట ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, సింగరేణి సంస్థల కాలరీస్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, డిప్యూటీ సీఎం సెక్రెటరీ కృష్ణభాస్కర్ తదితరులున్నారు.



కమ్యూనిజం వర్ధిల్లితేనే మహిళకు సమానత్వం

'మహిళా దినోత్సవం' అన్నా, 'శ్రామిక మహిళా దినోత్సవం' అన్నా ఈ రోజు అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం. శ్రామిక మహిళా ఉద్యమం తన బలాన్ని, నిర్మాణాన్ని సమీక్షించుకోవాల్సిన రోజు. అయితే ఇది మహిళలకు మాత్రమే ప్రత్యేకించిన రోజు కాదు. మార్చి 8 అనేది శ్రామికులకు, రైతాంగానికి, కార్మిక వర్గానికి యావత్ ప్రపంచ కార్మిక వర్గానికి చారిత్రాత్మకమైన, మరుపురాని రోజు. మహిళా దినోత్సవం నాడు ప్రత్యేకించి శ్రామిక, రైతాంగ మహిళా సమావేశాలు నిర్వహించడం మీదే ఎందుకు దృష్టి పెడుతున్నాం? ఏ లక్ష్యం కోసం మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామో ఈ రోజు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

1910 నుండి మహిళా సమానత్వం గురించి, మగవాళ్ళతో పాటు మహిళలకు కూడా రాజకీయ పాలనాధికారం గురించి తీవ్రమైన చర్చ మొదలయింది. అభివృద్ధి చెందిన దేశాలన్నింటా కార్మిక వర్గం శ్రామిక మహిళల హక్కుల గురించి పోరాటాలు నిర్వహిస్తూ ఉన్నది. కానీ పెట్టుబడిదారులు శ్రామిక మహిళలకు హక్కులు ఇవ్వనిరాకరించారు. దాంతో అమెరికాలో సోషలిస్టులు మహిళలకు ఓటు హక్కు కోసం పట్టుబట్టి పోరాటాలు నిర్వహించారు. 1909 ఫిబ్రవరి 28న శ్రామిక మహిళలకు రాజకీయ హక్కులు కల్పించాలనే డిమాండ్‌తో అమెరికా అంతటా ప్రదర్శనలు, మీటింగ్‌లు జరిగాయి. ఒకరకంగా చెప్పుకోవాలంటే ఇదీ 'మహిళా దినోత్సవమే'. మహిళా దినోత్సవ నిర్వహణకు సంబంధించి చొరవ చేసింది అమెరికన్ మహిళా కార్మిక వర్గమే అని చెప్పుకోవచ్చు.

మహిళా ఐక్యతను పెంపొందించి

1910లో జరిగిన శ్రామిక మహిళల రెండవ అంతర్జాతీయ సదస్సులో క్లారాజెట్కిన్ అంతర్జాతీయ శ్రామిక దినోత్సవాన్ని జరుపుకోవాల్సిన అవసరం గురించి లేవనెత్తారు. మహిళలకు ఓటింగ్ హక్కు సాధించుకోవడం ద్వారా మహిళా ఐక్యతను పెంపొందించుకుని సోషలిజం సాధనను బలోపేతం చెయ్యాలనే నినాదంతో ప్రతి దేశంలో ప్రతి ఏడాది ఒకే రోజున 'మహిళా దినోత్సవం' నిర్వహించుకోవాలని సదస్సు పిలుపునిచ్చింది. ఈ కాలంలో మహిళలకు వయోజన ఓటు హక్కు కల్పించడం ద్వారా పార్లమెంటును మరింత ప్రజాస్వామికరించాలనే అంశం కీలక ప్రాధాన్యతను సంతరించుకుంది. మొదటి ప్రపంచ యుద్ధానికంటే ముందు ఒక్క రష్యాలో మినహా అన్ని దేశాల్లోనూ కార్మికులకు ఓటు హక్కు ఉంది. కేవలం మహిళలు, మతిస్థిమితం లేని వాళ్లను మాత్రమే ఈ హక్కు నుండి మినహాయించారు. అదే సందర్భంలో పెట్టుబడిదారి సమాజం అభివృద్ధి చెందుతున్న కొద్ది దేశ ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్య అవసరాలు అంతకంతకూ పెరుగుతూ వచ్చాయి. ఫ్యాక్టరీలలో, వర్క్‌షాపులలో, ఆఫీసులలో పని చేయడానికి మహిళల అవసరం ఏటికేటికీ పెరుగుతూ వచ్చింది. పురుషులతో సమానంగా మహిళలూ పని చేసి దేశ సంపద పోగు చేయడంలో తమవంతు కృషి చేశారు. అయినా మహిళలకు ఓటు హక్కు లేదు.



సమరశీలతకు అద్దం పట్టిన

1911 మార్చి 19న తొలి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిపారు. అంచనాలకు మించి జయప్రదమైంది. జర్మనీ, ఆస్ట్రియాలలో శ్రామిక మహిళా ప్రదర్శనలు సముద్రంలా పొటెత్తిపోయాయి. చిన్న చిన్న పట్టణాలు, పల్లెల్లో కూడా మహిళా సమావేశాలు జయప్రదంగా జరిగాయి. శ్రామిక మహిళల సమరశీలతకు అద్దం పట్టిన తొలి ప్రదర్శన ఇది. మగవాళ్లు ఇంటి పట్టున ఉండి పిల్లల్ని చూసుకునేవారు. వంటింటికే పరిమితమైన గృహిణులు తొలిసారిగా వీధికెక్కారు. 1913లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 8వ తేదీకి మార్చారు. అప్పటి నుండి మార్చి 8 మహిళా దినోత్సవంగా, శ్రామిక మహిళల సమరశీలతకు గుర్తుగా మారింది.

అగ్గిలా రాజుకున్నాయి

మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు ఆహార ఉత్పత్తుల ధరలు విపరీతంగా పెరిగిపోయి ఇంటిపట్టున ఉండే గృహిణులు కూడా ఇందుకు గల రాజకీయ కారణాలను అర్థం చేసుకుని దోపిడీని ప్రశ్నించే స్థాయికి ఎదిగారు. తిరుగుబాట్లు, రోడ్లమీదకొచ్చి ప్రదర్శనలు చెయ్యడం, నిరసన తెలపడం నానాటికీ పెరిగిపోయింది. ఈ నిరసనలు ఒక్కో దేశం నుండి ఇంకో దేశానికి అగ్గిలా రాజుకున్నాయి. ఆస్ట్రియా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలన్నింటా ఇలాంటి ఉద్యమాలు నడిచాయి. మార్కెట్లలో షాపుల మీద పడి ధ్వంసం చేయడం, వ్యాపారస్తులను చితకబాదడం సాధారణమయింది. అయితే ఇలాంటి కార్యక్రమాల వల్ల ప్రయోజనం లేకుండా పోతుందని, పెరిగిన ధరలకు మూలకారణం ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ విధానాల్లో ఉందని శ్రామిక మహిళలు అర్థం చేసుకున్నారు. పరిస్థితుల్లో మార్పు రావాలంటే రాజకీయాల్లో మార్పు తీసుకురావాలనీ, అందుకోసం మహిళలకు ఓటు హక్కు కల్పించాలనే డిమాండ్ ముందుకొచ్చింది. దీని సాధనకై ప్రతి దేశంలో విధిగా మహిళా దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలందరికీ ఈ హక్కుల సాధన సాధ్యం కావాలంటే ఉమ్మడి లక్ష్యంతో అంతర్జాతీయ సంఘీభావంతో ఉద్యమాలు నడపాలనీ, ఏటా శ్రామిక మహిళల నిర్మాణ బలాన్ని అంచనా



వేసుకుంటూ సోషలిజం సాధన దిశగా ఎలాంటి కార్యక్రమాలు రూపొందించుకోవాలో మహిళా దినోత్సవం రోజున సమీక్షించుకోవాలని నిర్ణయం జరిగింది.

మనం తృప్తి పడకూడదు

మహిళా దినోత్సవ స్ఫూర్తితో చేసిన ఎన్నో పోరాటాల ఫలితంగా మహిళలకు ఓటు హక్కుతో పాటు పౌర హక్కులు కూడా లభించాయి. పురుషులతో సమానంగా స్త్రీలకు అన్ని హక్కులూ దక్కాయి. తమ జీవితాలను మరింత మెరుగ్గా తీర్చిదిద్దుకునే అవకాశాలు మహిళలకు లభించాయి. అయితే హక్కులు సాధించుకోవడటంతోనే మనం తృప్తి పడకూడదు. ఆ హక్కులను ఎలా ఉపయోగ పెట్టుకోవాలనే మెళకువ సంపాదించుకోవాలి. ఓటు హక్కును స్వీయ ప్రయోజనాలకు, కార్మికవర్గ శ్రేయస్సుకు ఎలా ఉపయోగించుకోవాలో అర్థం చేసుకుంటేనే ఆ హక్కు మన చేతిలో వజ్రాయుధంగా మారుతుంది.

హింసలేని సమాజం రావాలి

మహిళలు హక్కులు సాధించుకొని వంద ఏండ్లు దాటి పోయింది. అభివృద్ధిలో వేగంగా దూసుకుపోతున్నాం. మహిళలు కూడా అన్ని రంగాల్లో మగవారితో సమానంగా శ్రమిస్తున్నారు, రాణిస్తున్నారు. అయితే అదే స్థాయిలో హింస, వివక్ష కూడా పెరిగిపోతోంది. ఇది అంతం కావాలి. మహిళలపై హింసలేని సమాజం రావాలి.

'కమ్యూనిజం వర్ధిల్లితేనే మహిళలకు మౌలికమైన సమానత్వం లభిస్తుంది' అంటారు ప్రముఖ మహిళా ఉద్యమ నాయకురాలు కొల్లంతాయ్. కాబట్టి మహిళలంతా ఏకతాటిపై నిలబడి అలాంటి సమానత్వం కోసం ఉద్యమించాలి. అభ్యుదయ మహిళా సంఘాలన్నీ ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు అలాంటి నినాదంతో పోరాటాలు రూపొందించుకోవాలి.

మహిళా

ఈ సమాజానికి మహిళే ఒక ఆధారం
మన సృష్టికి స్త్రీ ఒక శ్రీకారం,
అన్నీ తాను అయి
మన జీవితాలకు జీవన ప్రాకారమై
తరతరాలుగా సాగుతున్న స్ఫూర్తి

ఒక మనసుకు శ్రుతి అయి
జెత కలిసే సతి అయి
ఇల్లాలై,తల్లి అయి
అచ్చమైన సిరి అయి

కష్టం అయినా, సుఖమైనా
స్వాగతించే చెలి అవుతుంది
త్యాగం అవుతూ, స్వేదం అవుతూ
ప్రేమను పంచే ప్రేమ ధాత్రి అవుతుంది

అంక్షలు ఎన్ని ఎదురయినా
అడ్డుకట్టలు ఎన్ని ఎదురయినా
అవమానాలను ఎన్నింటినో దిగమింగి
గెలిచి సంకల్పం చాటుతుంది

బానిసలా చూస్తున్నా
భారమెంత వేస్తున్నా
ఆత్మశక్తితో, ధైర్యంతో
సాధించాలి అనే తపిస్తుంది

తను చదువుల నెలవై
పదవుల కొలువై
కల చెదరని నది అయి
వెను తిరగని తెగువై

తాను సాగింది
అంత ఎత్తైన శిఖరాన
స్వప్నాలే సాధించే
స్వేచ్ఛమైన సఖిలా

- దామెర్ల హర్షి బాబు
7660057095
DYFI హైదబాద్ జిల్లా అధ్యక్షుడు

ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా విడుదల (మొదటిపేజీ తరువాయి)

రాక కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులను ఆయన కలుసుకున్నారు.

సజీవంగా బయటకు రావడం ఆశ్చర్యమే : సాయిబాబా

దారుణ పరిస్థితుల మధ్య జైలు జీవితం అనుభవించానని.. చివరకు సజీవంగా బయటకు రావడం ఆశ్చర్యంగా ఉందని ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబా పేర్కొన్నారు. మావోయిస్టులతో సంబంధమున్న కేసులో నిర్దోషిగా తేలి, జైలు నుంచి విడుదలైన అనంతరం మీడియాతో మాట్లాడారు. అత్యంత దారుణ, కఠిన పరిస్థితుల మధ్య ఎనిమిదేండ్లు జైలు జీవితం గడిపానని అన్నారు.'వీల్‌ఛైర్ నుంచి బయటకు కదలలేకపోయా. సొంతగా టాయిలెట్‌కీ వెళ్లలేకపోయా. కనీసం పైకి లేచే పరిస్థితి లేదు. అక్కడ పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. జీవితం ముందుకు సాగడం కష్టమనిపించింది. కానీ, ఈరోజు సజీవంగా బయటకు రావడం నిజంగా ఆశ్చర్యమే' అని సాయిబాబా పేర్కొన్నారు. తనపై పెట్టిన కేసు కల్పితమైందన్నారు. జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించిన ఆయన.. ఆరోగ్యం ఎంతో క్షీణించిందని, ప్రస్తుతం ఏమీ మాట్లాడలేనన్నారు. మీడియా, న్యాయవాదుల విజ్ఞప్తితో మనసు మార్చుకున్న ఆయన.. జైల్లో తాను అనుభవించిన వేదనను వివరించారు. ఇదే విషయంపై సాయిబాబా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. వాస్తవాలు లేవని రెండుసార్లు ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసినప్పటికీ ఈ కేసును ఎందుకు ఇంతకాలం సాగదీశారని ప్రశ్నించారు. పదేళ్ల జీవితం వథా అయ్యిందని, దాన్ని ఎవరు తిరిగి తెచ్చిస్తారని అన్నారు.

పీఎస్‌యూల్లో ఆగని డిజిన్వెస్ట్‌మెంట్ (మొదటిపేజీ తరువాయి)

కొనసాగిస్తోంది. ఎన్ఎల్‌సీ ఇండియా (ఇంతక్రితం నైవేలీ లిగ్నైట్ కార్ప్)లో 7 శాతం వాటాలను ప్రయివేటు శక్తులకు కట్టబెట్టే ప్రక్రియ ప్రారంభమైంది. ఇందుకోసం గురువారం ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)ను తెరిచింది. ఇందులో రూ.2,100 కోట్ల విలువ చేసే 6.9 కోట్ల షేర్లను విక్రయించనుంది. సోమవారం రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి బిడ్లకు అవకాశం ఇవ్వగా.. అదే రోజు ఇష్యూను ముగించనుంది. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా మార్కెట్లకు సెలవు. ఎన్ఎల్‌సీ ఇండియాలో ప్రస్తుతం కేంద్రానికి 79.2 శాతం వాటా ఉంది. ఈ ఓఎఫ్ఎస్‌కు ఐసీఐసీఐ సెక్యూరిటీస్, డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్ లిమిటెడ్ బ్రోకర్స్‌గా వ్యవహరిస్తున్నాయి. తాజా వాటాల విక్రయం తర్వాత ఎన్ఎల్‌సీలో ప్రభుత్వ వాటా 75 శాతం దిగువకు పడిపోనుంది. ఇటీవల ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌లో రూ.50వేల కోట్ల విలువ చేసే పీఎస్‌యూల వాటాలను విక్రయించాలని మోడీ సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత 2023-24లో రూ.30,000 కోట్ల డిజిన్వెస్ట్‌మెంట్ చేయాలని నిర్దేశించుకుంది.

దురుద్దేశపూరితం

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల బాండ్ల అమ్మకపు వివరాలను వెల్లడించడంలో విఫలమైన ఎస్‌బీఐపై గురువారం కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) సంస్థ తరఫున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీనిని సత్వరమే విచారణకు చేపట్టాలని కోరారు. 2019 ఏప్రిల్ నుండి విక్రయించిన ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6వ తేదీ లోగా ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలంటూ సుప్రీంకోర్టు ఎస్‌బీఐని ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే గడువు ముగిసినప్పటికీ ఎస్‌బీఐ ఆ వివరాలు అందజేయలేదు. ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించేందుకు జూన్ 30వ తేదీ వరకూ గడువు ఇవ్వాలని ఎస్‌బీఐ ఛైర్మెన్ దినేష్ కుమార్ ఖేరా సుప్రీంకోర్టును అభ్యర్థించారు. ఎన్నికల బాండ్లకు సంబంధించిన సమాచారం, పత్రాలు దేశంలోని వివిధ ఎస్‌బీఐ శాఖలలో ఉన్నాయని, వీటన్నింటినీ డీకోడింగ్ చేయడం కష్టమైన పని అని, కొంత సమయం అవసరమవుతుందని తెలిపారు. తొమ్మిది పేజీలతో కూడిన ఈ దరఖాస్తు వచ్చే సోమవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎస్‌బీఐ దరఖాస్తుతో పాటే కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను కూడా విచారించాలని ప్రశాంత్ భూషణ్ ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌ను కోరారు. దీనిపై జస్టిస్ చంద్రచూడ్ స్పందిస్తూ దరఖాస్తు నెంబరుతో వివరాలను ఈ-మెయిల్ ద్వారా పంపాలని సూచించారు. 'మీ పిటిషన్‌ను రిజిస్ట్రీ వెరిఫై చేయగానే మీ జూనియర్లు ఈ-మెయిల్ పంపవచ్చు. నేను ఆదేశాలు జారీ చేస్తాను' అని ఆయన తెలిపారు. ఏడీఆర్‌తో పాటు కామన్‌కాజ్ అనే సంస్థ కూడా ఈ పిటిషన్‌లో భాగస్వామి అయింది.

ఎన్నికల బాండ్ల పథకాన్ని వ్యతిరేకిస్తూ పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ఏడీఆర్ కూడా ఉంది. ఈ పిటిషన్లపై గత నెల 15న సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు వెలువరిస్తూ ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. బాండ్లు కొనుగోలు చేసిన వారి వివరాలను మార్చి 6 లోగా ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని ఎస్‌బీఐని ఆదేశించింది. ఆ వివరాలను మార్చి 13వ తేదీ లోగా అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచాలని ఎన్నికల కమిషన్‌ను కూడా ఆదేశించింది. ఈ ప్రక్రియ యావత్తూ సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు ముందే పూర్తయితే ఓటర్లు ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంటుంది.

ఏడీఆర్ పిటిషన్‌లో ఏముంది?

కోర్టు ఆదేశాలను ఎస్‌బీఐ ఉద్దేశపూర్వకంగానే ధిక్కరించిందని, ఆ బ్యాంకుపై చర్యలు చేపట్టాలని ఏడీఆర్, కామన్‌కాజ్ సంస్థలు తమ పిటిషన్‌లో కోరాయి. పిటిషనర్ల తరఫున ప్రశాంత్ భూషణ్‌తో పాటు న్యాయవాదులు చెరస్ డి సౌజా, నేహా రథి కోర్టుకు హాజరయ్యారు. గడువు పొడిగించాలంటూ ఎస్‌బీఐ సమర్పించిన దరఖాస్తు దురుద్దేశపూరితంగా ఉన్నదని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను విఘాతం కలిగించేందుకు ఆ బ్యాంక్ ప్రయత్నిస్తోందని ఏడీఆర్ ఆరోపించింది. ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించేందుకు ఎస్‌బీఐకి మరింత సమయం అవసరం లేదని, ఆ సమాచారాన్ని బహిర్గతం చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఆ బ్యాంకుకు ఉన్నాయని తెలిపింది. ఎన్నికల బాండ్ల నిర్వహణ కోసం ఎస్‌బీఐకి ఇప్పటికే ఐటీ వ్యవస్థ ఉన్నదని గుర్తు చేసింది. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత అవసరమని ఏడీఆర్ పునరుద్ఘాటించింది. రాజకీయ పార్టీలకు ఎవరు విరాళాలు అందజేశారు, ఎంత మొత్తంలో ఇచ్చారు అనే సమాచారాన్ని తెలుసుకునే ప్రాథమిక హక్కు రాజ్యాంగంలోని 19 (1) (ఏ) ద్వారా ప్రజలకు సంక్రమించిందని వాదించింది. 'వివిధ రాజకీయ పార్టీలకు విరాళాలు అందించిన వారి వివరాలు ఎన్నికల లోగా ప్రజలకు తెలియకుండా ఉంచేందుకు ఎస్‌బీఐ ఉద్దేశపూర్వకంగా ప్రయత్నిస్తోంది. పైగా బాండ్లకు సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా, త్వరగా తెలుసుకోవచ్చునంటూ 2019 మార్చి 15న కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌కు ఎస్‌బీఐ వైఖరి భిన్నంగా ఉంది' అని తెలిపింది.

విరాళాలను ఫ్రీజ్ చేయాలి

2017-18 నుండి 2022-23 వరకూ రూ.12,008 కోట్ల విలువ కలిగిన ఎన్నికల బాండ్లను విక్రయించారని ఏడీఆర్ తెలిపింది. వీటిలో బీజేపీకి రూ.6,564 కోట్లు (సుమారు 55%) అందాయి. ఈ ఐదు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్‌కు అందిన విరాళాలు కేవలం రూ.1,135 కోట్లు (9.5%) మాత్రమే. అదే కాలంలో తృణమూల్ కాంగ్రెస్‌కు రూ.1,096 కోట్ల విరాళం లభించింది. కాగా రాజ్యాంగ విరుద్ధమైన ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలు పొందిన సొమ్మును స్తంభింపజేయాలంటూ మాజీ అధికారి ఈఏఎస్ శర్మ ఎన్నికల కమిషన్‌ను కోరారు. వివరాలు అందజేయడానికి లోక్‌సభ ఎన్నికలు ముగిసే వరకూ ఎస్‌బీఐ గడువు కోరిన నేపథ్యంలో ఎన్నికల బాండ్ల ద్వారా పార్టీలు పొందిన విరాళాలను ఎన్నికల కమిషన్ కానీ లేదా సుప్రీంకోర్టు కానీ స్తంభింపజేయాలని పలువురు నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు శాతం డీఏ పెంపు

(మొదటిపేజీ తరువాయి)

చేరుకుంటుంది. పెంపు 2024 జనవరి 1 నుంచే అమల్లోకి వస్తుందని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. తాజా నిర్ణయంతోదాదాపు కోటి మంది ఉద్యోగులు, పెన్షనర్లు ప్రయోజనం పొందనున్నారని అన్నారు. గురువారం ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి పియూష్ గోయల్ మాట్లాడారు.

ఉజ్వల లబ్దిదారులకు వంట గ్యాస్ సిలిండర్‌పై ఇస్తున్న రాయితీ గడువును పొడిగించింది. ఒక్కో సిలిండర్‌పై ప్రస్తుతం ఇస్తున్న రూ.300 సబ్సిడీని ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికీ ఈ రాయితీని వర్తింపజేసింది. ఏడాదికి 12 సిలిండర్ల వరకు ఈ రాయితీ లభిస్తుంది. మార్చి 31తో ఈ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో క్యాబినెట్ సమావేశంలో ఈ పొడిగింపు నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల పది కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ప్రభుత్వ ఖజానాపై రూ.12 వేల కోట్ల భారం పడనుందని చెప్పారు.


పెట్టుబడిదారుల ప్రోత్సాహకాల పథకానికి ఆమోదం

ఉత్తర పూర్వ పరివర్తన పారిశ్రామికీకరణ పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. పదేండ్ల పాటు ఉత్తర్ పూర్వ రూపాంతర పారిశ్రామికీకరణ పథకం-2024 కోసం వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్యం ప్రతిపాదనను ఆమోదించింది. మొత్తం రూ.10,037 కోట్లతో నిర్వహించనుంది. కొత్త యూనిట్లను స్థాపించడానికి, ఇప్పటికే ఉన్న యూనిట్ల విస్తరణను చేపట్టడానికి పెట్టుబడిదారులకు ఈ పథకం కింద ప్రోత్సాహకాలు అందుబాటులో ఉంటాయి.

ముడి జూట్‌కు కనీస మద్దతు ధర

2024-25 సీజన్ కోసం ముడి జూట్‌కు కనీస మద్దతు ధరలకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. 2024-25 సీజన్‌లో రా జూట్ ఎంఎస్‌పి (టిడిఎన్-3 మునుపటి టిడి-5 గ్రేడ్‌కి సమానం) క్వింటాల్‌కు రూ.5,335గా నిర్ణయించింది. ఇది మొత్తం దేశ సగటు ఉత్పత్తి వ్యయం కంటే 64.8 శాతం రాబడిని నిర్ధారిస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు. కమీషన్ ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్ (సీఏసీపీ) సిఫారసుల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. 2024-25 సీజన్‌కు ఎంఎస్‌పీ గత సీజన్‌తో పోలిస్తే ముడి జూట్‌కి క్వింటాల్‌కు రూ.285 పెరిగింది. ప్రస్తుత సీజన్ 2023-24లో, ప్రభుత్వం రూ.524.32 కోట్లతో 6.24 లక్షల కంటే ఎక్కువ ముడి జూట్‌లను రికార్డు స్థాయిలో సేకరించింది. దీనివల్ల దాదాపు 1.65 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని అన్నారు. జ్యూట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (జేసీఐ) ప్రైస్ సపోర్టు కార్యకలాపాలను చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వ నోడల్ ఏజెన్సీగా కొనసాగుతుంది. అటువంటి కార్యకలాపాలలో ఏవైనా నష్టాలు ఉంటే, కేంద్ర ప్రభుత్వం పూర్తిగా రీయింబర్స్ చేస్తుందని అని అన్నారు.

కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతం..



మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కారిడార్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ముఖద్వారంగా నిలుస్తుందని చెప్పారు. భూముల కేటాయింపు, చాంద్రాయణ గుట్ట రక్షణ శాఖ భూముల లీజ్ రెన్యూవల్ చేయకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాప్యం చేసిందనీ, తాము అధికారంలోకి రాగానే తక్షణమే అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించామనీ చెప్పారు. కేంద్రానికి రాష్ట్రం, రాష్ట్రానికి కేంద్రం పరస్పరం సహకరించుకోవడం వల్లే ఈ సమస్య త్వరగా పరిష్కారమైందన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో రాజీవ్ ఎలివేటెడ్ కారిడార్ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్టు గుర్తు చేశారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో గంజాయి, డ్రగ్స్, పబ్బులు పెరిగాయి తప్పితే నగరాన్ని ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు.

రెండో దశలో 75 కిలో మీటర్ల మెట్రో విస్తరణ చేపట్టబోతున్నామని వెల్లడించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కేంద్రంతో భేషజాలకు వెళ్లం.. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలని, ఎన్నికలు ముగిశాక అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. అభివృద్ధి కోసం భవిష్యత్‌లోనూ కేంద్రాన్ని అడుగుతూనే ఉంటామని, కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామన్నారు. తమ పోరాటం ఫలించిందని మాజీ మంత్రి కేటీఆర్ అంటున్నారని.. ఆయన ఏం పోరాటం చేశారని ప్రశ్నించారు. ట్విట్టర్‌లో వ్యంగంగా పోస్టులు పెట్టడం తప్పితే కేటీఆర్ చేసిందేమీ లేదన్నారు. తాము కేంద్రం నుంచి అనుమతులు తీసుకొస్తే కేటీఆర్ పోరాటం చేశారని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరాపార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలని సూచించారు. కేటీఆర్ చచ్చుడో.. అభివృద్ధికి నిధులు వచ్చుడో తేలే వరకు దీక్ష చేపట్టాలన్నారు. ఈ దీక్షకు తమ కార్యకర్తలే కంచె వేసి కేటీఆర్‌ను కాపాడుతారని చెప్పారు.

స్నాతకోత్సవానికి రావడం సంతోషం కలిగించింది

కాలేజీ స్నాతకోత్సవానికి హాజరు కావడం సంతోషం కలిగించిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జవహర్‌నగర్‌లోని సికింద్రాబాద్ ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ స్నాతకోత్సవ వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేజీలో ప్రతి విద్యార్థినీ అభినందిస్తున్నానని, కృషి, అంకితభావం మిమ్మల్ని ఇక్కడికి తీసుకొచ్చాయని చెప్పారు. సక్సెస్‌ను ఆస్వాదించాలి కానీ, ఎప్పుడూ బాధ్యతలను మరిచిపోవద్దన్నారు. మీరు చేసే పనులు మీ కుటుంబానికే కాదు.. కాలేజీకీ గుర్తింపును తీసుకొస్తాయన్నారు. ఏసీడీఎస్ మన సైనికుల పిల్లలకు సేవలందించడం సైన్యానికి, దేశానికి గర్వ కారణం అన్నారు.

అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి

జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బంజారాహిల్స్‌లో బాబు జగ్జీవన్ రామ్ భవన్‌ను సీఎం ప్రారంభించారు. జగ్జీవన్ రామ్ రాజకీయాల్లో ఉన్నంత కాలం గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీతో కొనసాగారని తెలిపారు. దేశంలో ఎన్నో సంస్కరణలకు కృషి చేశారని గుర్తు చేశారు. లోక్‌సభ స్పీకర్‌గా తెలంగాణ బిల్లుకు ఆమోదం తెలిపింది జగ్జీవన్ రామ్ కూతురు మీరాకుమారి అని, రాష్ట్రమంతా ఆమెను ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటుందన్నారు. దళితులు, గిరిజనులు, బీసీ, మైనార్టీలందరికీ ఒకే చోట ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా అధికారులను ఆదేశించామని చెప్పారు. గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విడివిడిగా ఉండేవని, ప్రతి నియోజకవర్గంలో ఒకే క్యాంపస్‌లో గురుకులాలన్నీ ఉండేలా ఏర్పాటు చేసి కులాల మధ్య అంతరాలను చెరిపేయాలనుకుంటున్నామని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో శంకుస్థాపన చేశామని తెలిపారు. చదువు మీద పెట్టేది ఖర్చు కాదు పెట్టుబడి అని, చదువుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తామని చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఆకునూరి మురళి లాంటి వారికి చదువుకుంటేనే గుర్తింపు, గౌరవం వచ్చినట్టు తెలిపారు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదని, ఒకసారి దొరల చేతుల్లో ఉంటే.. మరోసారి దళితుల చేతుల్లో ఉంటుందన్నారు. దొరలకు ఇష్టం ఉన్నా, లేకున్నా నేడు అసెంబ్లీలో గడ్డం ప్రసాద్‌ను అధ్యక్షా అని పిలవాల్సిందే అన్నారు. చదువును ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని, చదువే లక్ష్యంగా పెట్టుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు.

మేడిగడ్డ పగుళ్లు పరిశీలన

నవతెలంగాణ-భూపాలపల్లి

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు బ్యారేజీలను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నిపుణుల బృందం గురువారం పరిశీలించింది. బుధవారం రాత్రి హన్మకొండలో బస చేసిన బృందం గురువారం ఉదయాన్నే జయశంకర్ జిల్లా మహదేవ్‌పూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ క్యాంప్ ఆఫీస్‌కు చేరుకుంది. చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం అక్కడి అధికారులతో భేటీ అయ్యారు. అనంతరం బ్యారేజీ వద్దకు వెళ్లి ఏడో బ్యాక్‌లో కుంగిపోయిన ప్రాంతం.. దిగువ భాగంలో ఏర్పడిన పగుళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. గేట్ల సామర్థ్యం, కుంగుబాటుకు కారణాలపై ఈ కమిటీ పూర్తిగా అధ్యయనం చేయనున్నది. అక్కడి నుంచి మధ్యాహ్నం అన్నారం, సరస్వతీ బ్యారేజీలను సందర్శించారు. ప్రాజెక్టు లోపాలు, పునరుద్ధరణ అవకాశాలపై అధ్యయనం చేయనున్నారు. కాగా, ఈ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెలల గడువు విధించిన సంగతి తెలిసిందే.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886